
కీర్తనలు

# బొడ్డెమ్మ - బతుకమ్మ పాటలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# బొడ్డెమ్మ - బతుకమ్మ పాటలు



సేకరణ :

**డా॥ ఆర్. కమల**

లెక్చరర్ తెలుగు శాఖ

బి.జె.ఆర్. డిగ్రీ కళాశాల

హైదరాబాద్

**డా. బోనాల సరళ**
ఎం.ఏ, ఎం.ఫిల్, పిహెచ్.డి
స్నాతకోత్తర తెలుగు శాఖ్యాధ్యక్షులు
ఏ.వి.కళాశాల, దోమల్‌గూడ,
హైదరాబాద్ - 29

# విరిసిన కమలం

కమలం సురుచిరం. పరిమళవంతం. నలుగడల సురుచిరత్వాన్ని, పరిమళత్వాన్ని వెదజల్లుతుంది. విరిసిన కమలం ఆనందాన్ని, పారవశ్యాన్ని కలిగిస్తుంది. కాని ఈ కమల పరిచితుల హృదయ కమలాలకు ఆహ్లాదానిస్తుంది.

కమల నాకు సుపరిచితురాలు. కొలది పరిచయంతోనే స్నేహలతలను పందిరి ఎక్కించ గలదు. ఆమె మనసు వికసితం. అందులోకి అందరినీ ఆహ్వానించ గలదు. అద్దం లాంటి ఆమె మనసు నిర్మలం. కల్మషాన్ని దరిదాపులకు రానివ్వదు. స్నేహహస్తాన్ని అందించడమే కాదు నేనున్నానంటూ బాసటగా నిలచే కమ్మని మనస్సు కమలది.

ఆమెలో ఒక తాత్వికత ఉంది. ఒక జిజ్ఞాస ఉంది. అంతరాలను తరచి చూచే పరిశీలన ఉంది. కవిత్వ వనానికి ఎదో ఒక పరిమళ పుష్పాన్ని అందించాలనే తపన ఉంది. మిక్కిలిగా స్త్రీల పాటలపై దృష్టి సారించింది. చిన్నారులు ఆపోశన పట్టడానికి శతకాల్లోని రత్నాలను ఏరింది. ఆంధ్ర కావ్యాలలోని ఆణిముత్యాల నన్నింటిని ఏర్చి కూర్చింది. చిన్న చిన్న కథలను అందంగా మలచి అందించింది. ఆమెలోని భక్తి తత్వం సాయి మయమై నిలిచింది.

కమల అనగానే 'కరీంనగర్' మదిలో మెదులుతుంది. అచ్చమైన తెలంగాణా ప్రాంతం ఈ ప్రాంతంలోని పర్వదినాల్లో ఒక ప్రత్యేకత ఉంది. అందులోనిదే ఈ 'బతుకమ్మ' అసలు ఈ పేరే విచిత్రం. దానికి గాథలెన్నో చెబుతారు.

'బతుకమ్మ' అనగానే ఒక తియ్యని భావన రెపరెప లాడుతుంది. శరదృతువులో దేవీ నవరాత్రులు జరుపుకునే సమయం. చక్కని గ్రామీణ ప్రాంతాల్లో పచ్చని పంట చేలల్లో విరబూసే పూలను దొంతర్లగా కనువిందుగా పేర్చి, స్త్రీలు వేడుకగా ఆడుకునే ఆట 'బతుకమ్మ'.

ఈ బతుకమ్మలో రకరకాలు పూలు. గుమ్మడిపూలు, గునుగుపూలు, తంగెడుపూలు, బీరపూలు, కట్లపూలు, బంతిపూలు, గోరంటలు, గన్నేర్లు, కలువలు, రుద్రాక్షలు,

పొన్నలు, పారిజాతాలు ఒకటేమిటి, ఆ ఋతువులో విచ్చిన ప్రతి పూవు అందులో చోటు చేసుకోవాల్సినదే. వాటిని అమర్చడంలో ఉంది వారి కళాత్మకత. పోటీపడి అలంకరిస్తారు. వాటన్నింటిని సాయంసంధ్యా సమయంలో, అందంగా, అలంకరించుకొన్న అతివలందరూ, చెరువు గట్టుపై ఒక చోట చేర్చి రక రకాల బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లతో తిరుగుతూ ఆడడం చూచి ఆనందించ వలసినదే.

ఈ 'బతుకమ్మ'కు ముందు భాద్రపద బహుళ పంచమినాడు పుట్టమన్ను లేదా రేగటి మట్టితో పీటపై గద్దెగా వేసి 'బొడ్డెమ్మ'ను పేరుస్తారు. దీనిని కొందరు చతురస్రాకారంగా మరికొందరు గుండ్రంగా చేసుకొని, పిండితో ముగ్గుపెట్టి పసుపు కుంకుమలతో బొట్లుపెట్టి అలంకరిస్తారు. వివిధములైన పూలతో గౌరమ్మను అలంకరిస్తారు. సాయం సంధ్యా సమయంలో బొడ్డెమ్మల చుట్టూ తిరుగుతూ, పాటలను పాడుతారు. ఏడవ రోజు మేళతాళాలతో ఊరేగించి నీటిలో వదలుతారు.

బొడ్డెమ్మను అనపగానే బతుకమ్మ పండగ ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుండి మహర్నవమి వరకు తొమ్మిది రోజులీ పండుగ. కొన్ని ప్రాంతాల్లో ఏడు రోజులు మాత్రమే. ఈ తొమ్మిదిరోజులు ప్రతి గ్రామం బతుకమ్మ పాటలతో ఊగిస లాడుతుంది. ఇవన్నీ ఎక్కువగా మౌఖిక ప్రచారాన్ని పొందినవే. పౌరాణికాలధికం. యథార్థముగా జరిగిన సంఘటన లాధారముగా అల్లుకొన్న పాటలు కూడ తారసపడతాయి. ఇవి విజ్ఞాన దాయకములు. ఆటపాటలు శారీరకముగానే కాదు మానసికోల్లాసాన్ని కూడ కలిగిస్తాయి.

ఈ వేడుకలో పిల్లలదే పెద్దరికం. వయోభేదం లేదు. అందరూ పాల్గొంటారు. బంతిపూలు విరబూసినట్లుగా అలంకరించుకొన్న పిల్లలు పట్టు లంగాలతో, మొగిలి పూజడలతో అమ్మవారి అపరావతారంగా కనిపిస్తారు. వారి కేరింతలతో, ఆటలతో, పాటలతో, పరచుకొన్న పువ్వులతో ప్రతి యిల్లు ఒక దేవాలయమై భాసిస్తుంది.

ఈ కార్యంలోని బతుకమ్మ పాటలు అతుకు పువ్వులు కాదు బతుకు పువ్వులు. కేవలం మౌఖిక ప్రచారములో మాత్రమే జీవించిన ఈ బతుకమ్మ పాటలను ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి, సేకరించి, ఏర్చి, కూర్చి, ఒక చోట చేర్చి ఆంధ్ర స్త్రీలకు అందించడానికి కమల చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ

డా. బి. సరళ

14.9.2002

ఎం.ఏ, ఎం.ఫిల్, పిహెచ్.డి

# సంతోషం

బతుకమ్మ పండుగ అనగానే మనస్సు 45-50 ఏళ్ళ వెనక్కి వెళుతుంది. చిన్ననాటి రోజులు గుర్తుకువస్తాయి. దసరా ముందటి అమావాస్య వచ్చిందంటే చాలు. ఆనందం హడావుడి బతుకమ్మ బావి తోడటం, తిన్నెలు, తీర్చటం బావిలో వెంపలి చెట్టు నాటడం ఎర్రమట్టితో అలికి ముగ్గులు పెట్టడం. పొద్దుటి నుండే గుమ్మడి, కట్ల, గునుగు, గోరింట, తంగేడు మొదలైన పూల సేకరణ. ఎప్పుడెప్పుడు సాయంత్రమవుతుందా అని ఎదురుచూడటం, వెదురు సిబ్బిలో బీరా లేదా పొట్ల ఆకులను పరిచి పూలను అందంగా పేర్చటం అలంకరించుకొని నైవేద్యం తీసుకొని బతుకమ్మ బావి వద్ద ఆడవాళ్ళందరూ సమావేశమై బతుకమ్మ ఆడటం, ఈ ఆటలో అందరూ గాయకులే, ఎన్ని కొత్తపాటలు సేకరించి పాడితే అంతగొప్ప. చివరగా బతుకమ్మను నిద్రపుచ్చి, తరువాత బావిలో నీరు పోసి నెమ్మదిగా విడిచి అంపటం, నైవేద్యం పంపకం ఆ తరువాత కూడా, పిల్లల కోలాటాలు కొనసాగేవి. కాలం తెలియ కుండానే జారిపోయేది. నవరాత్రుల తరువాత బతుకమ్మను అంపే రోజున అందరికంటే పెద్ద బతుకమ్మను పేర్చాలనే ఉత్సాహంతో పాటు, చెరువులో బతుకమ్మను అంపేటప్పుడు ఇంటి ఆడపడుచును పంపేటప్పటి బాధ కలిగేది.

బతుకమ్మ పాటలలో బతుకమ్మ పుట్టుక గురించిన పాటలే కాక, స్త్రీలకు హితవుచెప్పేవి, పౌరాణిక గాథలు మొదలైన పాట లుంటాయి. నేను వాటిలో నాకు తెలిసినవి కొన్నింటిని శ్రీమతి డా॥ కమలగారికి చెప్పడం వాటిని వారు ఈ పుస్తకంలో చేర్చటం జరిగింది.

కాలక్రమేణా ఇతర సంప్రదాయాలతోపాటు, తెలంగాణాకు ప్రత్యేకమైన నవరాత్రి ఉత్సవాల వంటి ఈ పండుగ ప్రాధాన్యం తగ్గుతూ వస్తున్నది. ఆధునీకరణం నగరీకరణ వల్ల జానపద కళారూపాలు క్రమేణా మరుగు పడుతున్నాయి. మౌఖిక సంప్రదాయంలోని ఈ గేయాలను గ్రంథస్తం చేసి ముందు తరాలకు అందించవలసిన అవసరం ఎంతో

ఉంది వచ్చే కాలంలోనైనా మన సంస్కృతి పట్ల అభిమానం మరలా పెరిగి, ఈ పండగ పూర్వవైభవం సంతరించుకుంటుందేమో! అప్పుడు ఇటువంటి పుస్తకాల అవసరం ఎంతగానో ఉంటుంది. ఎంతో శ్రమించి బతుకమ్మ పాటలను సేకరించి, ప్రచురించాలనే డా॥ కమలగారి ఆశయం చాలా గొప్పది. ఈ ప్రయత్నం ఇంకా కొనసాగాలనీ తెలంగాణా సంస్కృతీ వైభవం అందరికీ పరిచయం కావాలనీ ఆకాంక్షిస్తూ డా॥ కమలగారినీ మనసారా అభినందిస్తున్నాను.

14.9.02

హిమాయత్‌నగర్

శ్రీమతి చెన్నమనేని అనంతలక్ష్మి

గృహిణి

# నా మాట


2001 ఆశ్వయుజ మాసంలో దుర్గాష్టమి రోజు ఆంధ్రప్రభలో నేను రాసిన "బొడ్డెమ్మ - బతుకమ్మ పండుగ ప్రత్యేకత' ప్రచురింపబడింది. దాన్ని చదివిన బంధుమిత్రులెందరో అభినందించడమే కాక మౌఖికంగా నున్న ఆ పాటలన్నీ ఒక పుస్తకంగా వస్తే బావుండుననే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అంతే కాక, శిల్పారామం వెళ్తే మీపేరు చెప్పారండి. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే వ్రతాలు - మంగళహారతులు - లాలిపాటలు - జోలపాటలు మీరు ప్రచురించారని తెలిసిందని ఓ 30 ఏళ్ళ యువకుడు వచ్చాడు. మేము ప్రతిరాష్ట్రంలోని ప్రాంతీయ సంస్కృతిని సేకరించి ముందు తరాలకు, విదేశీయులకు మన సంస్కృతి తెలుసుకోవడానికి భద్రపరుస్తున్నామన్నాడు. తన బ్యాగులో నుండి కేరళ-ఓనం పండుగవి, మిగతా రాష్ట్రాల రకరకాల పండుగల ఫోటోలను నాకు చూపించాడు. ఆయా ప్రాంతాల్లోని మ్యాగజైన్లను చూపాడు. వీటిని సేకరించడానికి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక ఉద్యోగులను నియమించామని తెలిపాడు. తర్వాత "మీరెందుకు సేకరించాలను కున్నారు. ఈ ఆలోచన మీకెలా ఒచ్చిందని" ఇంటర్వ్యూ విధానంలో ప్రశ్నించాడు.

పూర్వీకులిచ్చిన వస్తువులను, ధనాన్ని ప్రతివాడు దాచిపెట్టి, ముందు తరాలకందిస్తాడు. సంపద కంటె సంస్కృతి గొప్పది. అదీకాక మనభారతీయ సంస్కృతి-సంప్రదాయాలను తెలుసుకోవడానికి విదేశీయులెందరో నాటి నుండి నేటి దాక ప్రయత్నిస్తున్నారు. మన పాటల్లో ముఖ్యంగా జానపద గేయాల్లో ఒకవిధమైన (రిధం) ఊపు, మాధుర్యమున్నాయి. భాష అర్థంకాని వారుకూడా భావాన్ని తెలుసుకునేట్టు తెలుగుపాటల్లో మనం గ్రహించవచ్చున్నాను. అందుకే మౌఖికంగా ఉన్న ఆపాటలన్నీ సేకరించి పుస్తకాలు వేస్తున్నాను. చాలామంది ఆశైలిలో క్యాసెట్లు కూడా చేయించమంటున్నారు. అదీ చూడాలి. ప్రాజెక్టు వర్కులాగా ఏ సంస్థన్నా ముందుకు రావాలే తప్ప ఆర్థిక భారంతో కూడుకున్నదాపని. పుస్తకాలు అచ్చువేయించిన ఆరునెల్లకే అయిపోతున్నాయి. కనుక ప్రజలకు ప్రాచీన సంస్కృతిమీద అభిరుచి ఉన్నట్లు గ్రహించానన్నాను. తరువాత ఏం రాయాలనుకుంటున్నారంటే నా పథకాన్ని వివరించా; చాలా సంతోషిస్తూ నన్నభినందించి వెళ్ళాడా అబ్బాయి. ఇది పదినెలల క్రిందటిమాట.

ఇక బొడ్డెమ్మ బతుకమ్మ పండుగలు రెండూ తెలంగాణ ప్రాంతపు స్త్రీల వేడుకలు. ఈ వేడుకలాధారంగా మౌఖిక వాఙ్మయం చాలా వచ్చింది. మహాలక్ష్మి, మహాసరస్వతి, మహాదేవి (దుర్గ) ముగ్గురమ్మల రూపమే శక్తి స్వరూపిణి అంబ. అయితే బొడ్డెమ్మకు బతుకమ్మకు తేడా ఉంది. ఉపాసకులు శ్రీ చక్రాన్ని రెండు విధాలుగా పూజిస్తారు. 1. మేరు రూపం, 2. పృధ్విరూపం. బొడ్డెమ్మ మేరు, బతుకమ్మ పృధ్వికి ప్రతీకలు.

**బొడ్డెమ్మ :**

బోణి అంటే స్త్రీ. పూబోణి రూపం మనం సాహిత్యంలో చూస్తాము. వేణి+అమ్మ=వేణమ్మ అన్నట్లే బోణి+అమ్మ=బోణెమ్మ, జనవ్యవహారంలో బొడ్డెమ్మ అయి ఉంటుంది. భాద్రపద బహుళ పంచమినాడు పుట్టమన్ను లేదా రేగటి మట్టితో ఒక చౌరంగీ పీట మీద ఐదంతరులు బొడ్డెమ్మను శ్రీచక్రానికి ప్రతీకగా (మేరు) వేస్తారు. వీధి కొకరి యింట్లో వేసే ఈ బొడ్డెమ్మను ఒక పెద్ద ముత్తైదువను పిల్చి పసుపు, కుంకుమ, తాంబూలమిచ్చి బొడ్డెమ్మను ఆమెతో వేయించడం ఆచారం. ఇది కన్నెపిల్లలపండుగ. వీధిలోని ఆడపిల్లలంతా మట్టితో చిన్న గద్దెలు చేసుకుంటారు. కొందరు చతురస్రాకారంగా, కొందరు గుండ్రంగా చేసుకొని పిండితో ముగ్గుపెట్టుకొని పసుపు కుంకుమతో బొట్లు పెట్టి అలంకరిస్తారు. వరిపిండితో ముగ్గుపెడ్తారు. ప్రొద్దుగూకేవేళకు అప్పుడే పూసిన బీరపూలు, అనేక రంగుల రుద్రాక్షపూదండలతో పొద్దున్నే తెచ్చుకొన్న పొన్నలు, గోరెంటలు, పారిజాతాలు, సదామల్లెలు, కలువలు, గన్నేర్లతో గౌరమ్మనలంకరిస్తారు. అందరు తెచ్చిన పూలు బొడ్డెమ్మకు పెట్టి, రుద్రాక్షపూల దండలు రంగురంగులవి చుట్టూ అలంకరిస్తారు. పూలబుట్టలతో, చెమ్మెవత్తులతో మూలగద్దెదొరకాలని ముందేవస్తారు.




శ్రీచక్రంలో ప్రతిమూలకు ప్రాధాన్య ముంది. పీట పూజచేస్తూ 1. ఓం "ధర్మాయనమః 2. ఓం జ్ఞానాయనమః 3. ఓం వైరాగ్యాయనమః 4. ఓం ఐశ్వర్యాయనమః" అంటారు.

ఈ వేడుకలో పిల్లలదే పెద్దరికం. పెద్దలు ప్రేక్షకులు లేదా ప్రక్కనే కూర్చొనిపాట చెప్తారు. ఒక విధంగా ఈ బొడ్డెమ్మ ఆంధ్రులు సంక్రాంతికి చేసే గొబ్బెమ్మ లాంటిదే.

చదువుల్లో పోటీ పెరగడంతో మూణ్ణెల్ల పరీక్షలకు ముందే బొడ్డెమ్మ, బతుకమ్మ

పండగలు వస్తాయి కనుక పిల్లలీ వేడుకలకు కొంతదూరమౌతున్నారనే చెప్పాలి. చదువులు దెబ్బతింటాయని తల్లిదండ్రులు వారినీ వేడుకలకు దూరం చేస్తున్నారు. కాని ఆరోగ్యరీత్యా ఆటపాటలు మానసికానందాన్నిస్తాయని గుర్తించడం లేదు. గొంతెత్తి పదిమందిలో పాడ్డం వల్ల బిడియపడకుండా, తడుముకోకుండా మాట్లాడే ధైర్యం వస్తుంది. నవ్వులతో, పరాచికాలతో చిందులు వేస్తూ, చప్పట్లు చరుస్తూ బొడ్డమ్మ చుట్టూ తిరుగుతూంటే అవయవాలన్నింటి కదలికతో ఆరోగ్యం, ఆనందం కలుగుతుందనేది పరమసత్యం

బంతి పువు బంతి పువు వెన్నీలలో

బంగారు రెక్కలు వెన్నీలలో ......

ఈ పాటలో పాడిపంటలు, పశుసంపదను తెలియజేస్తూ ఆడపిల్లల పనిపాటలు, నగలు, నడక, కళ్ళకు కట్టినట్లు వర్ణించబడింది. అవయవాలన్నింటి కదలిక వనితకో వ్యాయామం.

ఎన్నివిత్తులేకాకేరా ....

చెట్టుపరిణామదశను పసితనం లోనే తెలుసుకుంటారు బాలలు.

ఒక్కేసి గంధపు చెక్క.....

సంఖ్యా క్రమాన్ని చిన్నప్పుడే తెలుసుకుంటారు పిల్లలు

ఇలాంటి మౌఖిక వాఙ్మయం మగువలనోళ్ళల్లో కోకొల్లలు

**బతుకమ్మ :**

శరదృతువులో వచ్చే పండుగ కనుక శరన్నవరాత్రులంటారు. గ్రామీణప్రాంతాల్లో గౌరీదేవమ్మను గునుగుపూలు, గుమ్మడిపూలు, బీరపూలు, కట్లపూలు, గోరింటలు, కలువలు, గన్నేర్లు నిత్యమల్లెలతో కొలుస్తారు. పల్లె ప్రాంతాల్లో, చుట్టుపట్ల చెరువు కట్లమీద పుట్లమీద దొరికిన పూలను దొంతర్లగా, కనువిందుగా పేరుస్తారు.

పాశ్చాత్యులతోనే ఫ్లవర్‌వాజులు వచ్చాయను కుంటారు చాలామంది కాని పురజనుల పుష్పాలంకరణ చూస్తే అతి తక్కువ ఖర్చుతో అద్భుతమైన పనితనం మనక్కనబడ్తది.

బొడ్డెమ్మను అనపగానే బతుకమ్మ పండగ. ఆశ్వయుజ శుద్ధపాడ్యమి నుండి మహర్నవమి వరకు 9 రోజులీ పండుగ. కొన్ని ప్రాంతాల్లో ఏడు రోజులు మాత్రమే బతుకమ్మనాడి దుర్గాష్టమిరోజు కన్నె పేరంటాలుకు భోజనం తాంబూలాలు, దక్షిణ, నూతన వస్త్రాలిచ్చి దుర్గామాతగా పూజిస్తారు. ఆరవనాడు అర్రెమి, ఆనాడు

బతుకమ్మనాడరు. ప్రతిరోజు వాయనం చేసి పంచిపెడ్తారు. మొదట అమావాస్యరోజు నానపెట్టిన పెసరపప్పు, దోసముక్కలు పంచిపెడ్తారు. తరువాత రోజునుండి పచ్చిపిండి, నూలడువాలు, సేవలడువాలు, ఇలా రోజుకొక వాయనం పంచిపెడ్తారు.

ఏడవరోజు ఏడురకాల సద్దులతో పాటు, పెసరుపిండి ముద్దలు(ముంగా-దాల్)(మూదాల్‌పిండి) చేసి బంధుమిత్రులకు పంచిపెడ్తారు. ఆఖరు రోజు వెంపలి చెట్టును ధూపదీప నైవేద్యాలతోచెరువు కట్ట మీద కాని, వాగు, కాలువ దగ్గరకాని పూజించి దాని మొదట్లో బతుకమ్మల నుంచి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతారు. దక్షయజ్ఞంలో ప్రాణత్యాగం చేసుకున్న సతీదేవి వెంపలి చెట్టైందని జానపదుల నమ్మకం.

ఈ పాటల్లో పౌరాణిక ఘట్టాలు, చారిత్రక విషయాలు సాంఘిక విషయాలనేకం చోటు చేసుకొంటాయి. రామాయణ, భారత, భాగవత సంబంధాలేకాక ఆడపిల్లలకు, ఆదర్శగుణాలు, అణకువ, ఆత్మీయత, ధార్మిక బుద్ధి, అన్నాచెల్లెళ్ళ అనుబంధం, బంధుమిత్రుల అనురాగం ఇలా ఎన్నో పాటలల్లబడ్డాయి.

చారిత్రకంగా పేరు పొంది ఆరాధించబడ్తున్న సమ్మక్క-సారక్క; కొమురవెల్లి మల్లన్న వీరగాథలు చిన్న నాడే ఉత్తేజితులను చేసి ఉపకార గుణాన్ని కల్గిస్తాయి. పండితజవహరులాల్ జీవిత చరిత్ర గేయరూపంలో గానం చేసుకోవడం దేశభక్తికి సంకేతం.

నేను చిన్ననాడు విన్న రఘునాథపల్లి రైలు ప్రమాదం కళ్ళకు నీళ్ళు తెప్పించేది. నిన్నటి రాజధాని ఎక్స్‌ప్రెస్ ప్రమాదమైనా, నాటి రఘునాథపల్లి ప్రమాదమైనా ప్రజలను కదిలించేదే కాని కల్పితం కాదు.

నాయీ సేకరణలో నాకనేక పాటలనందించిన శ్రీమతి రేపాల కరుణకు, పాడివిన్పించిన శ్రీమతి కొమరవెల్లి అన్నపూర్ణకు; శ్రీమతి ఒల్లాల రాజ్యలక్ష్మికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. బతుకమ్మ పండుగకే తీసి భద్రంగా దాచిపెట్టుకున్న పేపర్లను, నోటుబుక్కులను నాకందించారు. అందులోని తప్పొప్పులను సవరించడాని సహృదయంతో అంగీకరించినందుకు కృతజ్ఞురాలిని.

శ్రీలక్ష్మి నీమహిమలూ గౌరమ్మ .....
శ్రీలక్ష్మిదేవి చందమామ....
కట్టకింద రెండు ఉయ్యాలో కరివేపాకు చెట్లు ఉయ్యాలో
సఖియలార మీరు ఉయ్యాలో సాధారణంబుగా ఉయ్యాలో

పాటలను పాడి విన్పించడమేకాక, ప్రతి యేట హైదరాబాదులో వారింట్లో వైభవంగా పిల్లల చేత ఆడిస్తూ, మన సంస్కృతిని కూతురులో, మనుమరాలిలో చూసి ఆనందిస్తున్న ఉత్తమ యిల్లాలు ఆ॥సౌ॥ చెన్నమనేని అనంతలక్ష్మిగారికి 'సంతోషం' పేర తమ సంతోషాన్ని వ్యక్తం చేసి నందుకు వారికి, వారి కుటుంబ సభ్యులందరికి నా ధన్యవాదాలు.

అస్వస్థతగానున్నా, నామీద ఉన్న అభిమానంతో అడిగిన వెంటనే "బతుకమ్మ, బొడ్డెమ్మల వైభవాన్ని" "విరసిన కమలం"తో అందించిన సరళ స్వభావురాలు, నాకాత్మీయురాలు డా॥ పి.సరళగారికి ప్రత్యేక నమస్కారాలు.

హైదరాబాదులోని రాజధాని థియేటర్ యజమాని, దాత నా ఈ పాటలుపుస్తకాన్ని అంకితం తీసుకుంటున్నందుకు శ్రీ & శ్రీమతి కాచం రాజమౌళిగారు వీరలక్ష్మి దంపతులకు నా ప్రత్యేక ధన్యావాదాలు

జానపద పాటల సేకరణలోని సాధక బాధకాలను గుర్తించి, ప్రోత్సహించి అభినందించిన కె.ఆర్.ఆర్. విజ్ఞాన కళాశాల హిమాయత్‌నగర్ ప్రిన్సిపాల్ గారు డా॥ కె.సుమతి గారికి నా నమస్కారాలు.

నాపాటల సేకరణలో చేదోడు వాదోడుగా సహాయ సహకారాలందించిన కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు .

అల్లిబిల్లిగా సేకరించిన పాటలను విసుగు, విరామం లేకుండా అందంగా కూర్చి అచ్చొత్తిచ్చిన శ్రీమతి పి. సునీత, శ్రీమతి ఎస్. పద్మావతి గార్లకు, ఫాంట్‌లైన్ గ్రాఫిక్స్ అధినేత శ్రీమతి నిర్మల గారికి ఆత్మీయ అభివందనాలు.

అతి త్వరలో ప్రింటు చేసిచ్చిన 'తిరుమల ప్రింటర్స్' మలక్‌పేట్ వారికి ముఖ్యంగా చి॥ వినోద్‌కు కృతజ్ఞతలు.

15.9.02.

**డా॥ ఆర్. కమల.**


# పాటల క్రమానుకరణ


రుద్రాక్షపూలు అందలమైన అనసూలైన పొనసూలైన బాలంవారి 1
బంతిపువు బంతిపువు వెన్నీలలో బంగారురేకులు వెన్నీలలో 1
రూపాయిపలవెల వేతమా ఎవ్వరిచేతులో వేతమా! 1
ఆవాలు మిరియాలు కావట్లోపోసి, నేనుపోదు నెల్లూరు సోమనను చూడా 1
ఎన్నివిత్తులే కాకేరా! ఏడే విత్తులు కాకేరా! 2
ఒక్కేసి గంధపు చెక్కలో రాచగుమ్మడి 2
గొల్కొండ పట్నం పోదుమా గొలుసుల గొళ్ళెం తెత్తామా! 2
వేములుపూసె వేముల కాసె ఓ రెబ్బలమామిడి 2
నిమ్మలకింద దిగుదామా! నిమ్మకాయ లౌటాలాడుదామా 3
అవతలా గడపా ఇవతలా గడపా 3
గుండంలో నిమ్మచెట్టుకోల్ కూడి ఉండగా కోల్ 3
తీగెవచ్చి మా వెలుగున వాలె తీగనాగయ్య ఉయ్యాలలో 4
రావితునికి పండు కోల్ రాజ్యమ్ములోన కోల్ 4
బొడ్డెమ్మ బొడ్డెమ్మా వలలో బిడ్డాలెందరే వలలో 5
మానేరు మానేరు కోల్ మంచికస్తూరికోల్ 5
బొడ్డెమ్మ బొడ్డెమ్మ కోల్ బిడ్డాలెందరే కోల్ 6
శ్రీలక్ష్మిదేవి చందమామ సృష్టిబతుకమ్మయ్యో చందమామ 8
శ్రీలక్ష్మినీమహిమలూ గౌరమ్మ చిత్రమై తోచునమ్మా 9
తొమ్మిది రోజులు ఉయ్యాలో నమ్మికతోడుతో ఉయ్యాలో 10
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో భగ్గుమన్నది ఉయ్యాలో 10
శ్రీగౌరిపూజ ఉయ్యాలో చేయబూనితిమమ్మ ఉయ్యాలో 11
వరమునపుట్టింది ఉయ్యాలో వరలక్ష్మిదేవి ఉయ్యాలో 13
గంగమ్మ గౌరమ్మ ఉయ్యాలో గవ్వలాడంగ ఉయ్యాలో 14
తూర్పునవానొచ్చె ఉయ్యాలో తులసివర్షం కురిసె ఉయ్యాలో 15
తూరుపున వానలు ఉయ్యాలో తురిమి తురిమి కొట్టె ఉయ్యాలో 16
ఇద్దరక్కచెల్లెళ్ళను ఉయ్యాలో ఒక్కూరికిస్తే ఉయ్యాలో 18
వదినె సీతమ్మ ఉయ్యాలో చీర ఇయ్యవమ్మ ఉయ్యాలో 20

ఇద్దరక్కచెల్లెళ్ళను ఉయ్యాలో ఒక్కూరికిస్తే ఉయ్యాలో 21
నల్గురు చెల్లెళ్ళనుయ్యాలో ఒక్కూరికిస్తె ఉయ్యాలో 22
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ఏడుగురక్కచెల్లెళ్ళు ఉయ్యాలో 24
గంగలక్ష్మి వచ్చె ఉయ్యాలో చంద్రబింబం వచ్చె ఉయ్యాలో 25
సందెలక్ష్మి వచ్చె ఉయ్యాలో చంద్రబింబం వచ్చె ఉయ్యాలో 26
వెంటికల దేవికి ఉయ్యాలో ఎందరమ్మా కొడుకులుయ్యాలో 26
వెంటికల దేవికి ఉయ్యాలో ఎందరమ్మ కొడుకులు ఉయ్యాలో 27
చీకట్ల శ్రీదేవి ఉయ్యాలో వెన్నీకలదేవి ఉయ్యాలో 28
ఆకాశానపోయేటి ఉయ్యాలో అడవిపక్షుల్లారా ఉయ్యాలో 29
నాగుల చవితి నాడు ఉయ్యాలో నాకొక్క పొద్దు ఉయ్యాలో 30
భారతదేశాన ఉయ్యాలో పట్నంబులోన ఉయ్యాలో 30
శ్రీరామునితల్లి ఉయ్యాలో శ్రీమతి కౌసల్య ఉయ్యాలో 31
జనకు జనకు నింట్లో ఉయ్యాలో సత్య జనకునింట్లో ఉయ్యాలో 32
అల్లనేరేడు కింద ఉయ్యాలో చల్లని చెలిమ ఉయ్యాలో 33
రాములు సీతమ్మ చందమామ దారినడువంగ చందమామ 34
శ్రీరామ చింతలు ఉయ్యాలో గుంపుమామిళ్ళు ఉయ్యాలో 34
శ్రీరామచంద్రుడూ ఉయ్యాలో సీతతోకూడి ఉయ్యాలో 35
ఉత్తముని పేరేమి ఉయ్యాలో ఊరు పేరేమి ఉయ్యాలో 36
కస్తూరి కాలువలో చందమామ కృష్ణుడే ఎదురాయె చందమామ 36
మామిడివనమందు భామలు మల్లెలవనమందు భామలు 38
పారిజాతమ్మును పసిడివలె పట్టుక నారదుడు తాదెచ్చెనుకోల్ 39
తంగేడు చెట్టుకింద ఉయ్యాలో లింగపుట్టినాది ఉయ్యాలో 40
చెట్టులకెల్ల ఉయ్యాలో ఏ చెట్టుమంచిది ఉయ్యాలో 42
కట్టకింద రెండు ఉయ్యాలో కరివేపాకు చెట్లు ఉయ్యాలో 42
కట్టమీద రెండు ఉయ్యాలో కలివేపచెట్టు లుయ్యాలో 43
నీరాటి సందున ఉయ్యాలో నిమ్మసెట్టుమొలిసింది ఉయ్యాలో 44
చిక్కుడు ఆకుల్ల ఉయ్యాలో సద్దులు కట్టుకొని ఉయ్యాలో 45
పచ్చిమిరపచెట్టు ఉయ్యాలో వృక్షమైపుట్టి ఉయ్యాలో 45
తమ్మళ్ళ వంతలో కోల్ తలవంచుకోని కోల్ 46

| | |
|---|---|
| అడ్డకొప్పుల వాళ్ళు ఉయ్యాలో ఇద్దరేరాళ్ళు ఉయ్యాలో | 48 |
| తల్లిగారింటి దనుకు ఉయ్యాలో పోయిరావె చిలుక ఉయ్యాలో | 48 |
| బంతియపూసింది బంతియకాసింది బంతియకొసలన్నీ దళ్ళకొరిగినాయి | 49 |
| తెల్లగాతెల్లారె వలలో తెల్లకోడికూసెవలలో | 49 |
| హిమవంతునింట పుట్టి ఉయ్యాలో హిమవంతునింట పెరిగి ఉయ్యాలో | 50 |
| నిగనిగవనములో జగతిపున్నమినాడు జగతిపున్నమినాడు | 51 |
| ఆకాశపట్నాన ఉయ్యాలో ఆకాశరాజుకు ఉయ్యాలో | 52 |
| దిగువతిరుపతి కింద ఉయ్యాలో దివిటీల వెలుగు ఉయ్యాలో | 58 |
| కుంబవర్షముపడె ఉయ్యాలో సాంబవరిపండె ఉయ్యాలో | 59 |
| పందిట్లో ఉన్నాయి ఉయ్యాలో పగడాల రాసులు ఉయ్యాలో | 60 |
| శ్రీకరంబైనట్టి ఉయ్యాలో స్త్రీ ధర్మములు కొన్ని ఉయ్యాలో | 60 |
| సఖియలారా మీరు ఉయ్యాలో సాధారణంబుగా ఉయ్యాలో | 63 |
| ఆకాశమునందు వలలో అల్లెమేఘములు వలలో | 64 |
| శ్రీగురుని చరణములు ఉయ్యాలో చిత్తంబులోనిల్పి ఉయ్యాలో | 66 |
| కూరాడు సందున కూర్చుండవమ్మ - నీరాడు సందున నిల్చుండవమ్మ | 67 |
| శుక్రవారములక్ష్మి మా యింటికొస్తె -కుంకుమ భరిణతో నేనెదురుకొందు | 67 |
| శుక్రవారమునాడు ఉయ్యాలో లేచెనే గౌరమ్మ ఉయ్యాలో | 68 |
| ఒక్కేసి పువ్వేసి చందమామ రాశిపడబోసి చందమామ | 68 |
| బీరాయిపూవుల కాటుక తెచ్చిన ఏడికిపోయినవు గౌరమ్మ | 69 |
| అర్ధరాత్రి ఝాము ఉయ్యాలో ఒకనిద్ర పోయినాక ఉయ్యాలో | 69 |
| శ్రీగురుదేవుడా ఉయ్యాలో స్థిరముగా పూజింతు ఉయ్యాలో | 72 |
| శ్రీదేవి భూదేవి ఉయ్యాలో ధరణిలో సమ్మక్క ఉయ్యాలో | 79 |
| ముప్పయేళ్ళు దాటి ఉయ్యాలో మునిగొడ్డురాలమ్మ ఉయ్యాలో | 81 |
| కాశిలో కలదమ్మ ఉయ్యాలో కలవారియిల్లు ఉయ్యాలో | 82 |
| శ్రీసదా కులుకుచు ఉయ్యాలో చెలువారు నగరంబు ఉయ్యాలో | 84 |
| శ్రీకరంబైనట్టి ఉయ్యాలో భారతదేశాన ఉయ్యాలో | 90 |
| పసుపులోపుట్టె గౌరమ్మ పసుపులోపెరిగే గౌరమ్మ | 91 |
| నిద్రపోబతుకమ్మ నిదురపోవమ్మ నిద్రకు నూరేళ్ళు నీకు వేయేళ్ళు | 91 |
| పోతేపోతివిగాని గౌరమ్మ మళ్ళీ ఎప్పుడొస్తవు గౌరమ్మ | 91 |

# అంకితం





ధర్మ పరిమళమున్నట్టి ధన్యమూర్తి
మల్లెవంటి మనస్సున్న మాన్యమూర్తి
వీరలక్ష్మీ సమేతుడౌ ధీరమూర్తి
ప్రకట సౌజన్య కులమౌళి రాజమౌళి

# బొడ్డెమ్మ పాటలు

రుద్రాక్షపూలు అందలమైన అనసూలైన పొనసూలైన బాలంవారి
పందిళ్ళల్లో బాలాలంత కూడాడంగ నీలవర్ణుడు చందప్పు వచ్చె
నివ్వాళందియ్యో గౌరమ్మ నివ్వాళందియ్యో!

బంతిపువు బంతిపువు వెన్నీలలో  బంగారురేకులు వెన్నీలలో
ఎవ్వరివాకిట వెన్నీలలో  కృష్ణమూర్తి వాకిట వెన్నీయలో
పాలుపిండు కృష్ణమూర్తి అందుకోవే శ్రీలక్ష్మి నీ అందెలమువ్వలు మ్రోయంగ
కాగపెట్టో శ్రీలక్ష్మి నీకాళ్ళ గజ్జెలు మ్రోయంగ
తోడుపెట్టు శ్రీలక్ష్మి నీ తొమ్మిది చింగులు కదలంగ
చల్లచేయొ శ్రీలక్ష్మి నీ సందుటి దండలు కదలంగ
వెన్నతీయొ శ్రీలక్ష్మి నీ వేళ్ళ ఉంగరాలు కదలంగ
ఆటాని కుతాని కోల్ కృష్ణమూర్తి శ్రీలక్ష్మి ముచ్చల పోరాని

రూపాయివెలవెల వేతమా ఎవ్వరిచేతులో వేతమా!
కృష్ణమూర్తి చేతులో చేతమా ఎవ్వరిని చూద్దామా శ్రీలక్ష్మిని చూద్దామా!

ఆవాలు మిరియాలు కావట్లోపోసి, నేనుపోదు నెల్లూరు సోమనను చూడా
సోమనా రేకులే సోమనారాయణ, అందులో రేకుతీసి గద్దె పడవేసె
గద్దెకు కూచున్న గణితెవ్వరయ్యా రాజ్యాలు ఏలేటి రాజుకృష్ణమూర్తి
పాయెనే కృష్ణమూర్తి గోనెత్తుకోని, వచ్చెనే శ్రీలక్ష్మి పసుపాడుకొనుచు.

ఎన్నివిత్నులే కాకేరా! ఏడే విత్తులు కాకేరా!
ఎన్ని మొలకలే కాకేరా! ఏడే మొలకలు కాకేరా!
ఎన్ని తీగలే కాకేరా! ఏడే తీగెలు కాకేరా!
ఎన్ని మొగ్గలే కాకేరా! ఏడే మొగ్గలు కాకేరా!
ఎన్ని పువ్వులే కాకేరా! ఏడే పువ్వులు కాకేరా!
ఎన్ని కాయలే కాకేరా! ఏడే కాయలు కాకేరా!
ఎవ్వరు కోతురే కాకేరా! కృష్ణమూర్తి కోయునే కాకేరా!
ఎవ్వరు వండుదురె కాకేరా! శ్రీలక్ష్మి వండునే కాకేరా!
ఎవ్వరు తిందురే కాకేరా! కృష్ణమూర్తి తినునే కాకేరా!

ఒక్కేసి గంధపు చెక్కలో రాచగుమ్మడి
ఏరాజు పంపినాడే ఓ రాచగుమ్మడి
మారాజు కృష్ణమూర్తి ఓ రాచగుమ్మడి
ఎవరికనుచు పంపినాడె ఓ రాచగుమ్మడి
శ్రీలక్ష్మి కనుచు పంపినాడు ఓ రాచగుమ్మడి

గొల్కొండ పట్నం పోదుమా గొలుసుల గొళ్ళెం తెత్తామా!
ఎవ్వరి మెళ్ళో వేతామా! కృష్ణమూర్తి మెళ్ళో వేతామా!

వేములుపూసె వేముల కాసె ఓ రెబ్బలమామిడి
వేములపళ్ళు పక్షులు మేసే ఓ రెబ్బలమామిడి
పక్షులన్ని గంగ చేరె ఓ రెబ్బలమామిడి
గంగాచేరి ఉదకం (నీరు) తాగె ఓ రెబ్బలమామిడి
ఉదకం తాగి ఒడ్డుకెక్కె ఓ రెబ్బలమామిడి
ఒడ్డునున్న బొడ్డుమల్లె ఓ రెబ్బలమామిడి

కోసిపెట్ట ఎవ్వరు లేరు ఓ రెబ్బలమామిడి
కోసిపెట్టు కృష్ణమూర్తి ఓ రెబ్బలమామిడి
పంచిపెట్ట ఎవరు లేరు ఓ రెబ్బలమామిడి
పంచిపెట్టు శ్రీలక్ష్మి ఓ రెబ్బలమామిడి

నిమ్మలకింద దిగుదామా! నిమ్మకాయ లౌటాలాడుదామా
అలివిలి విలివిలి జాబిలి అవతలి బసవన్న పూజ
తూలితూలి కృష్ణమూర్తికి చుక్కబొట్టు కృష్ణమూర్తికి
పచ్చబొట్టు కృష్ణమూర్తికి పచ్చలుతాపిన పల్లక్కిలోన
శ్రీలక్ష్మి కృష్ణమూర్తి ఎక్కిరాంగ

అవతలా గడపా ఇవతలా గడపా
నట్టనడిమి కడపా ముత్యాలకడపా
ముత్యాల కడప మీద రత్నాల ముగ్గు
రత్నాల ముగ్గుమీద పట్టె మంచం
పట్టెమంచంమీద రంగోళిపరుపు
రంగోళి పరుపు మీద చంగోళిటక్కె
చంగోళి టక్కె మీద కృష్ణమూర్తి
కృష్ణమూర్తి కాళ్ళ కాటకుశ్రీలక్ష్మి

గుండంలో నిమ్మచెట్టుకోల్ కూడి ఉండగా కోల్
అద్దంలో శ్రీలక్ష్మి కోల్ అలిగి ఉండగా కోల్
శ్రీలక్ష్మి నీ మొగుడు కోల్ ఎందుపోయినాడు కోల్
సిరిపురం పోయినాడు కోల్ రాజు అయినాడు కోల్
రాజైనీ మొగుడూ కోల్ జాబులు రాసాడు కోల్

జాబుచూసుకొని శ్రీలక్ష్మి కోల్ ఝల్లునే లెమ్మా కోల్
నిద్రవస్తున్నది స్వామీ కోల్ నీతొడలమీద కోల్
పండుకోవే శ్రీలక్ష్మికోల్ నీపర్ణశాలకోల్

తీగెవచ్చి మా వెలుగున వాలె తీగనాగయ్య ఉయ్యాలలో
తీగెమీద కూచున్న దెవరో కాని తీగనాగయ్య ఉయ్యాలలో
తీగెమీదకూచున్నది కృష్ణమూర్తికాని తీగనాగయ్య ఉయ్యాలలో
కృష్ణమూర్తి ముందరి కెవర్ని తెత్తం తీగనాగయ్య ఉయ్యాలలో
గజ్జెల మువ్వల శ్రీలక్ష్మిని తెత్తం తీగనాగయ్య ఉయ్యాలలో
శ్రీలక్ష్మి ముందరి కెవర్ని తెత్తం తీగనాగయ్య ఉయ్యాలలో
కాటుక కళ్ళ పాపణ్ణి తెత్తాం తీగనాగయ్య ఉయ్యాలలో
పాపణి ముందరి కెవర్ని తెత్తం తీగనాగయ్య ఉయ్యాలలో
గిరగిర తిరిగేటి గిలకను తెత్తం తీగెనాగయ్య ఉయ్యాలలో

రావితునికి పండు కోల్ రాజ్యమ్ములోన కోల్
రాజైన కృష్ణమూర్తికి కోల్ ఎందరు పెళ్ళాలు కోల్
పెద్దది శ్రీలక్ష్మి కోల్ పేరు ఘనమాలకోల్
ఎక్కడినుండో వచ్చిందికోల్ యాసభోగందికోల్
మట్టెవాడభోగముది కోల్ మాటకు చక్కనిది కోల్
ఇందూరు భోగంది కోల్ ఇంతకు చక్కనిది కోల్
లష్కర్ భోగముది కోల్ చూడచక్కనిది కోల్
నల్లగొండ భోగముది కోల్ నడకకు చక్కనిది కోల్
నడివీధి భోగముది కోల్ నవ్వుకు చక్కనిది కోల్
గోల్కొండ భోగముది కోల్ కొప్పుకు చక్కనిదికోల్
లాతూరు భోగముది కోల్ లావు చక్కనిదికోల్

బొడ్డెమ్మ బొడ్డెమ్మా వలలో
నీబిడ్డనీలగౌరి వలలో
నిత్యమల్లె చెట్టుకూ వలలో
నీళ్ళకంచూపోనూ వలలో
ఆచీర కట్టుకావలలో
కొంగలన్నీ కలసీ వలలో
ఈచీరకట్టుకోని వలలో
హంసలన్నీ కలసి వలలో
ఆచీరకట్టుకా వలలో
బాతులన్నీ కలసి వలలో
ఆచీర కట్టుకా వలలో
చిలుకలన్నీ కలసి వలలో

బిడ్డాలెందరే వలలో
నిత్యమల్లె చెట్టెక్కే వలలో
నీళ్ళు పోయ్యాపోయేవలలో
కొత్తచీర కట్టేవలలో
కొంగలబావికెళ్ళేవలలో
కొంగంతా చూసే వలలో
హంసలబావికెళ్తే వలలో
అంచంతా చూసే వలలో
బాతుల బావికెళ్తే వలలో
బట్టంతా చూసే వలలో
చిలుకలబావికెళ్తే వలలో
చీరంతా చూసే వలలో

మానేరు మానేరు కోల్
మావూరి రచ్చలకు కోల్
మావూరి గద్దెలకు కోల్
మావూరి రచ్చలకు కోల్
మావూరి గద్దెలకు కోల్
కోటిబేరంచేయ కోల్
కోటిబేరంచేయ కోల్
మడిగె బేరం చేయ కోల్
మడిగె బేరం చేయ కోల్
అద్దపుగాజులకు కోల్
అద్దపుగాజులకు కోల్
సెనిగపువ్వుజాకెట్ల కోల్
సెనిగపువ్వుజాకెట్ల కోల్

మంచికస్తూరికోల్
రాజులెవ్వరూ కోల్
దేవులెవ్వరూ కోల్
రాజు కృష్ణమూర్తి కోల్
దేవిశ్రీలక్ష్మి కోల్
కొడుకులెవ్వరూ కోల్
కొడుకు ......................
మరుదులెవ్వరూ కోల్
మరిది ......................
అక్కలెవ్వరూ కోల్
అక్క ......................
చెల్లెలెవ్వరూ కోల్
చెల్లెలు......................

బంతిపూదుప్పట్లు కోల్
బంతిపూదుప్పట్లు కోల్
బీరపువ్వురవికల్ల కోల్
బీరపువ్వురవికల్ల కోల్
మల్లెపూదండల్ల కోల్
మల్లెపూదండల్ల కోల్
గోరెంటపువ్వల కోల్
గోరెంటపువ్వల్ల కోల్
కోటిసంపదలున్నా కోల్
కోటిసంపదలున్నా కోల్
అనుపతోటకు కోల్
అనుపతోటలకు కోల్
సరుగుతోటలున్నా కోల్
సరుగుతోటలున్నా కోల్
వంటశాలలోకోల్
వంటశాలలో కోల్
పగడాలతోట్లెల్లో కోల్
పగడాలతోట్లెల్లో కోల్
పచ్చీసాడేటి కోల్
పచ్చీసాడేటి కోల్
అష్టచెమ్మలాడే కోల్
అష్టచెమ్మాడేటి

బావలెవ్వరూ కోల్
బావ ......................
బిడ్డలెవ్వరూ కోల్
బిడ్డ .........................
మరదళ్ళెవ్వరూ కోల్
మరదలు ....................
కోడలెవ్వరూ కోల్
కోడలు .......................
కొడుకులెవ్వరూ కోల్
కొడుకు ........................
అన్నాలెవరూ కోల్
అన్నా ........................
తమ్ములెవ్వరూ కోల్
తమ్ముడు ........................
వదినెలెవ్వరూ కోల్
వదిన ........................
బాలలెవ్వరూ కోల్
బాలుడు ............................
పడచులెవ్వరూ కోల్
పడుచు గౌరమ్మ
అతివలెవ్వరు కోల్
అతివ గౌరమ్మ

## బొడ్డెమ్మనని పే పాట

బొడ్డెమ్మ బొడ్డెమ్మ కోల్
నాబిడ్డలేడుగురుకోల్

బిడ్డాలెందరే కోల్
నీళ్ళల్లో పడ్డారు కోల్

చెరువులో పడ్డారు కోల్ చేరిద్దారమ్మ కోల్
వాగులో పడ్డారు కోల్ వారిద్దారమ్మ కోల్
నూతిలో పడ్డారు కోల్ నూరిద్దరమ్మ కోల్
నాతోటి గౌరమ్మ కోల్ నిలుకడగ ఉండమ్మ కోల్
పసుపు కుంకుమతోను కోల్ నిన్నెత్తుదునమ్మ కోల్
పట్టుచీరతోను కోల్ నిన్ను అనుపుదునమ్మ కోల్
పోయిరాబొడ్డెమ్మ కోల్ పోయిరావమ్మ కోల్
ఏటేటా మాయింటికి కోల్ వచ్చిపోవమ్మ కోల్

# బతుకమ్మ పాటలు

శ్రీలక్ష్మిదేవి చందమామ
సృష్టిబతుకమ్మయ్యె చందమామ
పుట్టినారీతి చెప్పె చందమామ
భట్టునరసింహకవి చందమామ
ధరచోళదేశమున చందమామ
ధర్మాంగుడనురాజు చందమామ
ఆరాజు భార్యయు చందమామ
అతివ సత్యవతియంద్రు చందమామ
నూరునోములు నోమి చందమామ
నూరుమందిని కనె చందమామ
వారుశూరులయ్యు చందమామ
వైరిచేహతమైరి చందమామ
తల్లిదండ్రులపుడు చందమామ
తరగనిశోకమున చందమామ
తనరాజ్యములుబాసి చందమామ
దాయాదులను బాసి చందమామ
వనితతో ఆరాజు చందమామ
వనమందు నివసించె చందమామ
కలికి లక్ష్మిని గూర్చి చందమామ
ఘనతపంబొనరించె చందమామ
ప్రత్యక్షమై లక్ష్మి చందమామ
పలికె వర మడుగుమనె చందమామ
వినుతించి వేడుచు చందమామ
వెలదితనగర్భమున చందమామ
పుట్టుమని వేడగా చందమామ
పూబోణిమది మెచ్చి చందమామ
సత్యవతి గర్భమున చందమామ
జన్మించె శ్రీలక్ష్మిచందమామ
అంతలోమునులునూ చందమామ
అక్కడికి వచ్చిరీ చందమామ
కపిలగాలవులునూ చందమామ
కశ్యపాంగీరసలు చందమామ
అత్రివశిష్ఠులూ చందమామ
ఆకన్నియను జూచి చందమామ
బ్రతుకగనె ఈతల్లి చందమామ
బ్రతుకమ్మయనిరంత చందమామ
తానుధన్యుండంచు చందమామ
తనబిడ్డతోరాజు చందమామ
నిజపట్టణము కేగి చందమామ
నేలపాలించగ చందమామ
శ్రీమహావిష్ణుండు చందమామ
చాక్రాంకుడను పేర చందమామ
రాజువేషంబున చందమామ
రాజుఇంటికి వచ్చి చందమామ
ఇల్లరికమని వుండి చందమామ
అతివబ్రతుకమ్మను చందమామ
పెండ్లాడికొడుకులా చందమామ
పెక్కుమందినిగాంచె చందమామ
ఆరువేలమంది చందమామ
అతిసుందరాంగులు చందమామ

ధర్మాంగుడనురాజు చందమామ తనభార్య సత్యవతి చందమామ
సరిలేని సిరులతో చందమామ సంతోషమొందిరి చందమామ
జగతిపూబతుకమ్మచందమామ శాశ్వతంబుగవెలగె చందమామ

శ్రీలక్ష్మినీమహిమలూ గౌరమ్మ చిత్రమై తోచునమ్మా
భారతీ సతివయ్యు బ్రహ్మకిల్లాలివై పార్వతీదేవివై పరమేశురాణివై
పరగ శ్రీలక్ష్మివయ్యూ గౌరమ్మ భార్యవైతివి హరికినీ ॥శ్రీ॥
ముక్కోటి దేవతలు చక్కనీకాంతలూ మక్కువగ నినుగూర్చి
పెక్కునోములునోచి ఎక్కువా వారైరిగా గౌరమ్మ ఇహలోకముల యందునా గౌరమ్మ
గొప్పయగు నీముద్దుకొప్పింద్రనీలములు గప్పు చీకటి జగతి గప్పు కొప్పునబిళ్ళ
చెప్పతరము గానిదీ గౌరమ్మ చంద్రరేఖాసాటిదీ ॥శ్రీ॥
నిగనిగాయనెడు నీ నగుమోము చూచితే జగతిపున్నమినాటి చంద్రుణ్ణి ఓడించు
సొగసైన నీతిలకము గౌరమ్మ చూచితే ఆనందమూ ॥శ్రీ॥
తెల్లవరిబియ్యమో, మల్లెమొగ్గలో లేక తెల్లవజ్రంబుల్ ముల్లోకములు యేలు
తల్లి నీ దంతమ్ములూ గౌరమ్మ దానిమ్మ బీజంబులూ
బాలలూ, వృద్ధులూ, ప్రౌంఢాంగనలు కన్నెప్రాయంపు కాంతలూ
పరగ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమీ మొదలుకోనీ గౌరమ్మ భక్తి నీయందు నిల్పి ॥శ్రీ॥
తొమ్మిది దినములు నెమ్మనంబున బొంగి, అమ్మలక్కలు గూడి ఆస్తితో తమకున్న
సొమ్ములూ ధరియించకా గౌరమ్మ శుభకరంబని పాడుచూ ॥శ్రీ॥
బంగారు పువ్వులా బతుకమ్మయనిపేర్చి మంగళంబుగ నిన్ను మధ్యనా నిల్పియూ
రంగు రంగుల పువ్వులూ గౌరమ్మ రాశిగా నర్చింతురూ ॥శ్రీ॥
గుమ్మడి పువ్వులూనుగౌరమ్మ గునుగు పువ్వులు తెచ్చియూ గౌరమ్మ
గుల్లల్లో పోతురమ్మా గౌరమ్మ గుణవతి వందురమ్మా!
కట్లాయిపువ్వులూనూ గన్నేరు పువ్వులూ కలువపూవులు దెత్తురూ గౌరమ్మ
కాంతలందరు పేర్తురూ గౌరమ్మ కాత్యాయని వందరూ
పారిజాతంబులూనూ పైడితంగెడిపూలు బొడ్డుమల్లెపూలు పొన్నలూ గౌరమ్మ

పొలతులందరు జేరిపూజింతురూ నిన్ను
పసుపు కుంకుమ లీయుము గౌరమ్మ కారుణ్యమున నేలుమా
సద్దులు తెచ్చేటి సతులందరికి సౌభాగ్యములిచ్చి బ్రోవుమా
గౌరమ్మ చారు సంపదలీయుమా గౌరమ్మ కరుణించి మము కావుమా గౌరమ్మ ॥శ్రీ॥

తొమ్మిది రోజులు ఉయ్యాలో
అలరిగుమ్మడి పూలుయ్యాలో
గోరింట పూలతో ఉయ్యాలో
తామర పూలతో ఉయ్యాలో
మొగిలి పూలతోనుయ్యాలో
వాయిలి పూలతో ఉయ్యాలో
పొన్న పూలతోనుయ్యాలో
దోసపూలతోనుయ్యాలో
పసుపు ముద్దను చేసి ఉయ్యాలో
చేమంతి పూలతోనుయ్యాలో
సుందరాంగులెల్ల ఉయ్యాలో
ఆటలు ఆడిరి ఉయ్యాలో
ఆటపాటలు చూసి ఉయ్యాలో
గౌరమ్మ వరమిచ్చె ఉయ్యాలో
ఆడిన వారికి ఉయ్యాలో
పాడిన వారికి ఉయ్యాలో
విన్నట్టి వారికి ఉయ్యాలో

నమ్మికతోడుతో ఉయ్యాలో
అరుగులు వేయించి ఉయ్యాలో
గోడలు పెట్టించి ఉయ్యాలో
ద్వారాలు పెట్టించి ఉయ్యాలో
మొగరాలు ఎక్కించిరుయ్యాలో
వాసాలు చేయించి ఉయ్యాలో
యిల్లును కప్పించి ఉయ్యాలో
తోరణాలు కట్టించి ఉయ్యాలో
గౌరమ్మను నిలిపిరుయ్యాలో
చెలియను పూజించిరుయ్యాలో
చుట్టూతా తిరిగిరుయ్యాలో
పాటలు పాడిరి ఉయ్యాలో
ఆనందమొందిరుయ్యాలో
కాంతలందరికి ఉయ్యాలో
ఆరోగ్యము కల్గు ఉయ్యాలో
పాడిపంటలు కల్గు ఉయ్యాలో
విష్ణుపథము కల్గ ఉయ్యాలో

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
భగ్గుమన్నది ఉయ్యాలో
భగ్గుమన్న (భాగ్యమిచ్చిన)చోట ఉయ్యాలో
నెల్లి పూచింది ఉయ్యాలో

నెల్లికిమాతాత ఉయ్యాలో
తోటకు 96 ఉయ్యాలో
తలుపులకు తాళాలు ఉయ్యాలో
వెండిసీలలుకొట్టించి ఉయ్యాలో
పైడిసీలలు కొట్టించి ఉయ్యాలో
బావిలో ఉన్నాది ఉయ్యాలో
సిబ్బిసింగారము ఉయ్యాలో
ధర్మపురి నరసింహులు ఉయ్యాలో
పూలన్నీ పేర్చి ఉయ్యాలో
ఆటలు ఆడిరి ఉయ్యాలో
అడినవారికి ఉయ్యాలో
పాడినవారికి ఉయ్యాలో

తోట కట్టించె ఉయ్యాలో
తలుపులు వేయించె ఉయ్యాలో
వెండిసీలలు ఉయ్యాలో
ఎనుగునాటించె (కంచె)ఉయ్యాలో
బావితోడించె ఉయ్యాలో
బతుకమ్మసిబ్బి ఉయ్యాలో
రామన్నదండు ఉయ్యాలో
పూలోయిపూలు ఉయ్యాలో
పిడికిట నింపె ఉయ్యాలో
పాటలు పాడిరి ఉయ్యాలో
ఐశ్వర్యముకల్గు ఉయ్యాలో
పాడిపంటలుకల్గు ఉయ్యాలో

శ్రీగౌరిపూజ ఉయ్యాలో
కాపాడిమమ్మేలు ఉయ్యాలో
శాంకరీ పార్వతీ ఉయ్యాలో
తల్లినిన్నెప్పుడు ఉయ్యాలో
కలహంస నడకల ఉయ్యాలో
సింహపీఠంబున ఉయ్యాలో
బంగారుచెంబుతో ఉయ్యాలో
కాంతనీపాదాల ఉయ్యాలో
అంబికనీకివే ఉయ్యాలో
ఆకాశగంగతో ఉయ్యాలో
పంచామృతముచే ఉయ్యాలో
జలజాక్షి పన్నీరు ఉయ్యాలో
జల్తారు చీరను ఉయ్యాలో

చేయబూనితిమమ్మ ఉయ్యాలో
కైలాసరాణి ఉయ్యాలో
శంభునిరాణి ఉయ్యాలో
ధ్యానింతునమ్మ ఉయ్యాలో
కలికిరావమ్మ ఉయ్యాలో
చెలియా కూర్చుండు ఉయ్యాలో
గంగ ఉదకముతెచ్చి ఉయ్యాలో
కడిగి తడి ఒత్తేదా ఉయ్యాలో
ఆర్ఘ్యంబులిత్తు ఉయ్యాలో
అభిషేకించెదా ఉయ్యాలో
పణతిరోసీకిత్తు ఉయ్యాలో
జలకమాడుము తల్లి ఉయ్యాలో
శాంభవీ గైకొనుము ఉయ్యాలో

రాగిసొమ్ముదాల్చి ఉయ్యాలో
అందమైనమెడకు ఉయ్యాలో
అక్షింతలుంచితి ఉయ్యాలో
పునుగు జవ్వాజితో ఉయ్యాలో
పసుపు కుంకుమబెట్టి ఉయ్యాలో
పూలు  పత్రి చెట్టు ఉయ్యాలో
పారిజాతంబులు ఉయ్యాలో
మారేడు దళముల ఉయ్యాలో
తుమ్మిపూలతోటి ఉయ్యాలో
గన్నేరుపువ్వులా ఉయ్యాలో
గోరంటపువ్వుల ఉయ్యాలో
చేమంతి పువ్వుల ఉయ్యాలో
కలువపూవులతో ఉయ్యాలో
సంపెంగ పూలతో ఉయ్యాలో
బంతిపూలను తెచ్చి ఉయ్యాలో
మంకెన పూవులు ఉయ్యాలో
తంగేడు పువ్వుల ఉయ్యాలో
పొన్నపువ్వులతోటి ఉయ్యాలో
మందారపూలతో ఉయ్యాలో
మల్లెపూలు తెచ్చిఉయ్యాలో
నీలకంఠునిరాణి ఉయ్యాలో
సాంబ్రాణి ధూపంబు ఉయ్యాలో
దేవి నీ సన్నిధిని ఉయ్యాలో
చారపలుకులపప్పు ఉయ్యాలో
నాతిరోనికిదే ఉయ్యాలో
శంభునీరాణి ఉయ్యాలో
దాక్షాయినినీకు ఉయ్యాలో

రంజిల్లుగౌరమ్మ ఉయ్యాలో
చందనంబు బూసి ఉయ్యాలో
అంబనీపాదాల ఉయ్యాలో
పూజింతునిన్ను ఉయ్యాలో
పడతినిన్ను పూజింతు ఉయ్యాలో
పూజింతుగౌరమ్మ ఉయ్యాలో
పార్వతినిను కొలుతు ఉయ్యాలో
మాతనిను పూజింతు ఉయ్యాలో
అమ్మనిను పూజింతు ఉయ్యాలో
గౌరినిను పూజింతు ఉయ్యాలో
కోరినిను పూజింతు ఉయ్యాలో
చేరినిను పూజింతు ఉయ్యాలో
కలికిరో పూజింతు ఉయ్యాలో
యింపుగా పూజింతు ఉయ్యాలో
యింతినీకర్పింతు ఉయ్యాలో
శాంకరీనీకిత్తు ఉయ్యాలో
తల్లినిన్ను పూజింతు ఉయ్యాలో
పార్వతిని పూజింతు ఉయ్యాలో
మగువనిను పూజింతు ఉయ్యాలో
మాతల్లి పూజింతు ఉయ్యాలో
నిన్ను పూజించెదా ఉయ్యాలో
శాంభవీ నీకిత్తు ఉయ్యాలో
దీపంబు వెలిగింతు ఉయ్యాలో
నారికేళంబులు ఉయ్యాలో
నైవేద్యమిచ్చెద ఉయ్యాలో
తాంబూలమిచ్చెద ఉయ్యాలో
దక్షిణగైకొమ్ము ఉయ్యాలో

మానినీ చేకొమ్ముఉయ్యాలో
మంత్రపుష్పం బిదే ఉయ్యాలో
దేవి ప్రదక్షిణము ఉయ్యాలో
దరికి వచ్చి చేతు ఉయ్యాలో
మొక్కితినీకిదే ఉయ్యాలో
సావిత్రీదేవి ఉయ్యాలో
అంగనామణినీకు ఉయ్యాలో
మంగళహారతి ఉయ్యాలో
భువనేశ్వరి నిన్ను ఉయ్యాలో
పూజింతునమ్మ ఉయ్యాలో
తప్పులన్ని కాచి ఉయ్యాలో
తల్లి మము కాచు ఉయ్యాలో

వరమునపుట్టింది ఉయ్యాలో
వరలక్ష్మిదేవి ఉయ్యాలో
వరలక్ష్మిదేవికి ఉయ్యాలో
తల్లాట తండ్రాట ఉయ్యాలో
అతల్లిదండ్రులకు ఉయ్యాలో
ఏడుగురు దాసీలు ఉయ్యాలో
ఏడుగురు దాసీలను ఉయ్యాలో
వెంటబెట్టుకోని ఉయ్యాలో
పాయనేవరలక్ష్మి ఉయ్యాలో
పూలజాడలకు ఉయ్యాలో
గుండ్రంగ పూసినవి ఉయ్యాలో
గుమ్మడిపూలు ఉయ్యాలో
కనువిందుగ పూసినవి ఉయ్యాలో
కట్లాయిపూలు ఉయ్యాలో
పొందుగాపూసినవి ఉయ్యాలో
పొట్లాయిపూలు ఉయ్యాలో
కొమ్మల్లో పూసినవి ఉయ్యాలో
గోరెంటపూలు ఉయ్యాలో
ఆకుల్లో పూసినవి ఉయ్యాలో
రుద్రాక్షపూలు ఉయ్యాలో
పూలన్నీకోసి ఉయ్యాలో
బుట్టల్లోనింపి ఉయ్యాలో
వచ్చేనేవరలక్ష్మి ఉయ్యాలో
ఆడుతూ పాడుతూ ఉయ్యాలో
బంగారు తపుకు (పళ్ళెం) లో ఉయ్యాలో
పేర్చేనే బతుకమ్మనుయ్యాలో
పాలబొమ్మల నడుమ ఉయ్యాలో
బంగారు బొట్టుపెట్టె ఉయ్యాలో
కురుచ బొమ్మల నడుమ ఉయ్యాలో
కుంకుమబొట్టు ఉయ్యాలో
వెండి దువ్వెన తోను ఉయ్యాలో
వెలది చిక్కుదీసి ఉయ్యాలో
పైడి దువ్వెనతోను ఉయ్యాలో
పాపిటెతీసి ఉయ్యాలో
పాపెట్లో పొందుగా ఉయ్యాలో
బంతులమరించెనూ ఉయ్యాలో
వెండి దువ్వెనతోను ఉయ్యాలో
వెలదిచిక్కుతీసి ఉయ్యాలో

రాగి వెంట్రుకల్లోన ఉయ్యాలో
కొంగున బంగారు ఉయ్యాలో
పాయెనే వరలక్ష్మి ఉయ్యాలో
భీమరాయని కొడుకు ఉయ్యాలో
పోతనని పంతుల్ను ఉయ్యాలో
పొమ్మని పంతులు ఉయ్యాలో
మేదరిగట్టయ్య ఉయ్యాలో
పిచికారి గొట్టాలు ఉయ్యాలో
ఇచ్చేను మేదరి ఉయ్యాలో
పొపడికాయిలు ఉయ్యాలో
ఒక్కొక్కభామకు ఉయ్యాలో
వరలక్ష్మి దేవికి ఉయ్యాలో
పోతనని వరలక్ష్మి ఉయ్యాలో
అనుకున్నవారు ఉయ్యాలో
తిట్టుకున్నవారు ఉయ్యాలో
కొట్టుకున్నవారు ఉయ్యాలో
వద్దని వరలక్ష్మి నుయ్యాలో

రతనాలు నింపు ఉయ్యాలో
చీరకట్టింది ఉయ్యాలో
బతుకమ్మలాట కుయ్యాలో
చదువులో ఉన్నాడు ఉయ్యాలో
సెలవడిగినాడు ఉయ్యాలో
సెలవిచ్చినాడు ఉయ్యాలో
మేలైందిసుమ్మి ఉయ్యాలో
నాకియ్యవయ్య ఉయ్యాలో
మూడుగొట్టాలు ఉయ్యాలో
ఒడిన పోసికోని ఉయ్యాలో
సూటిపెట్టినాడు ఉయ్యాలో
వాటంగతాకింది ఉయ్యాలో
బతుకమ్మను పట్టె ఉయ్యాలో
వాడనలేరా ఉయ్యాలో
తీర్థానలేరా ఉయ్యాలో
కూడుండలేదాఉయ్యాలో
ఆపబట్టిరి వారు ఉయ్యాలో

## గంగ - గౌరి

గంగమ్మ గౌరమ్మ ఉయ్యాలో
గవ్వలు ఆడితే ఉయ్యాలో
వీరన్న బావిల ఉయ్యాలో
మల్లన్న బావిల ఉయ్యాలో
సోమన్న బావిల ఉయ్యాలో
సల్లకావళ్ళొచ్చె ఉయ్యాలో
నేతి కావళ్ళొచ్చె ఉయ్యాలో

గవ్వలాడంగ ఉయ్యాలో
గౌరమ్మ గెలిచింది ఉయ్యాలో
యిన్నైనలేవు ఉయ్యాలో
మానెడైన లేవు ఉయ్యాలో
సోలెడైన లేవు ఉయ్యాలో
స్నానం చెయ్యి గౌరి ఉయ్యాలో
స్నానం చెయ్యి గౌరి ఉయ్యాలో

పెరుగు కావళ్ళొచ్చె ఉయ్యాలో
గంగవద్దకు ఉయ్యాలో
కొడుకు యీరన్నను ఉయ్యాలో
నీకొడుకు అయితె ఉయ్యాలో
కోడలు భద్రకాళినుయ్యాలో
నీకుకోడలైతే ఉయ్యాలో
నేను పెట్టె సొమ్ములు ఉయ్యాలో
నీకు సొమ్ములుంటె ఉయ్యాలో
నేనుతొడిగిన రవికె ఉయ్యాలో
నీకు రవికె లుంటె ఉయ్యాలో
నా ప్రాణనాథుని ఉయ్యాలో
అప్పుడా గంగమ్మ ఉయ్యాలో
బుగబుగ గంగమ్మ ఉయ్యాలో
గడగడ గంగమ్మ ఉయ్యాలో
అప్పుడు గంగమ్మ ఉయ్యాలో

స్నానం చెయ్యి గౌరి ఉయ్యాలో
గౌరిపోయింది ఉయ్యాలో
నీకిస్తగంగ ఉయ్యాలో
నాకు కాడాయేమి ఉయ్యాలో
నీకిస్తినే గంగ ఉయ్యాలో
నాకు కాదయేమి ఉయ్యాలో
నీకిస్త గంగ ఉయ్యాలో
నాకులేవా!ఏమి ఉయ్యాలో
నీకు యిస్త గంగ ఉయ్యాలో
నాకు లేవా! ఏమి ఉయ్యాలో
నీకిస్త గంగ ఉయ్యాలో
చెంగున ఎగిరెను ఉయ్యాలో
బుడగలైపారె ఉయ్యాలో
కాల్వలైపారింది ఉయ్యాలో
స్నానాలాడెను ఉయ్యాలో

తూర్పునవానొచ్చె ఉయ్యాలో
పడమటి వానొచ్చె ఉయ్యాలో
ఉత్తరపు వానలు ఉయ్యాలో
దక్షిణం వానొచ్చె ఉయ్యాలో
ఆవాన ఈవాన ఉయ్యాలో
తన్నెనే గౌరమ్మ ఉయ్యాలో
తన్నెనే అక్క ఉయ్యాలో
అక్కనీపాదాల ఉయ్యాలో
సందు కట్టిస్తునుయ్యాలో
కొడుకు వీరన్నకు ఉయ్యాలో

తులసివర్షం కురిసె ఉయ్యాలో
పాల వర్షం కురిసె ఉయ్యాలో
ఉరుములు మెరుపులు ఉయ్యాలో
దండిగా కొట్టింది ఉయ్యాలో
చెరువునిండా వచ్చె ఉయ్యాలో
తన్నెనే గంగమ్మనుయ్యాలో
తన్నెనే గంగమ్మనుయ్యాలో
రాలిన మన్ను ఉయ్యాలో
ముంగిలి కట్టిస్తునుయ్యాలో
కోట కట్టిస్తును ఉయ్యాలో

కోడలు భద్రాంగికి ఉయ్యాలో
శివుని శివపూజకు ఉయ్యాలో
బసవన్నపడుకోను ఉయ్యాలో
నీకు నాకనగ ఉయ్యాలో
గౌ: సరిగద్దె కట్టుటకు ఉయ్యాలో
గం: సరిదాన్ని కాకుంటే ఉయ్యాలో
తన్నేను గౌరమ్మ ఉయ్యాలో
గం : అక్కమీ పాదాల ఉయ్యాలో
కూచుండి ఏరిస్తు ఉయ్యాలో
పడుకుండి ఏరిస్తూ ఉయ్యాలో
నిలుచుండి ఏరిస్తూ ఉయ్యాలో
అక్కడినుండి గౌరమ్మ ఉయ్యాలో
ఇంటికి వచ్చిన గౌరమ్మ ఉయ్యాలో
ఒకటోరోజాయె ఉయ్యాలో
రెండోరోజాయె ఉయ్యాలో
మూడోరోజాయె ఉయ్లాయో
నాల్గోవరోజాయె ఉయ్యాలో
ఇంట్లోన ఉదకాలు ఉయ్యాలో
చిలుక సముద్రములోన ఉయ్యాలో
పాలసముద్రములోన ఉయ్యాలో
కొడుకు వీరన్నను ఉయ్యాలో
ఉదకాలజాడలు ఉయ్యాలో
కొడుకువీరన్నను ఉయ్యాలో
తాతయ్య దక్షుణ్ణి ఉయ్యాలో
మేడ కట్టిస్తును ఉయ్యాలో
గద్దె కట్టిస్తును ఉయ్యాలో
పంచ (అరుగు) కట్టిస్తును ఉయ్యాలో
సరిగద్దె కట్టిస్తు ఉయ్యాలో
సరిదాని వటనే ఉయ్యాలో
మరిఎవ్వరి దాన్ని ఉయ్యాలో
పళ్ళన్నీరాల ఉయ్యాలో
రాలినపళ్ళు ఉయ్యాలో
గుండుగంపలనిండ ఉయ్యాలో
పాలగంపలనిండ ఉయ్యాలో
నిలువు గంపలనిండ ఉయ్యాలో
ఇంటికి వచ్చింది ఉయ్యాలో
కడుపు తొలగినాది ఉయ్యాలో
రెండోరాజాయె ఉయ్యాలో
మూడోరోజాయె ఉయ్యాలో
నాల్గోరోజాయె ఉయ్యాలో
ఇంట్లకచ్చెరోజాయె ఉయ్యలో
ఇన్నైనలేవు ఉయ్యాలో
చిన్నమెత్తులేవు ఉయ్యాలో
పావులెత్తులేవు ఉయ్యాలో
దగ్గరకు పిల్చింది ఉయ్యాలో
తెలుసుకోమనెను ఉయ్యాలో
దక్షునింటికి పంపె ఉయ్యాలో
నీరడిగివచ్చె ఉయ్యాలో

తూరుపున వానలు ఉయ్యాలో
దక్షిణపు వానలు ఉయ్యాలో
తురిమి తురిమి కొట్టె ఉయ్యాలో
దంచి కొట్టినాయి ఉయ్యాలో

పడమటి వానలు ఉయ్యాలో
ఉత్తరపు వానలు ఉయ్యాలో
ఆవాన ఈవాన ఉయ్యాలో
కట్టమీద మైసమ్మ ఉయ్యాలో
గొర్లమందనిస్త ఉయ్యాలో
మీకున్న గొర్లమందలు ఉయ్యాలో
బర్లమందాలిస్త ఉయ్యాలో
నీకున్న బర్లమందలుయ్యాలో
పెద్దకొడుకునైన ఉయ్యాలో
పెద్దకొడుకునిస్తె ఉయ్యాలో
నడిపికొడుకునైన ఉయ్యాలో
నడిపికొడుకునిస్తె ఉయ్యాలో
చిన్నకొడుకునైన ఉయ్యాలో
చిన్నకొడుకునిస్తే ఉయ్యాలో
ఒక్కకోడలునైన ఉయ్యాలో
పెద్దకోడలునిస్తే ఉయ్యాలో
నడిపికోడలునైన ఉయ్యాలో
నడిపికోడలునిస్తె ఉయ్యాలో
చిన్నకోడలులైన ఉయ్యాలో
చిన్న కోడలునైతే ఉయ్యాలో
అక్కడనుండి ఆరాజు ఉయ్యాలో
తలకుపోసుకోవె ఉయ్యాలో
అప్పుడేపోసుకున్న ఉయ్యాలో
చీరకట్టుకోవే ఉయ్యాలో
అప్పుడే కట్టుకొన్న ఉయ్యాలో
బొట్టుపెట్టుకోవె ఉయ్యాలో
అప్పుడే పెట్టుకున్న ఉయ్యాలో

పారికొట్టినాయి ఉయ్యాలో
ఉరిమికొట్టినాయి ఉయ్యాలో
కట్టమునుగవచ్చె ఉయ్యాలో
కట్టనిలుపావమ్మ ఉయ్యాలో
కట్టనిలుపావమ్మ ఉయ్యాలో
మాకు లేవారాజ ఉయ్యాలో
కట్టనిలుపె మైసమ్మ ఉయ్యాలో
నాకు లేవారాజ ఉయ్యాలో
ఇస్తవా ఓరాజ ఉయ్యాలో
పేరుకెవ్వరు లేరు ఉయ్యాలో
ఇస్తవా ఓరాజ ఉయ్యాలో
నడుకకెవ్వరు లేరు ఉయ్యాలో
ఇస్తవా ఓరాజ ఉయ్యాలో
సృష్టికెవ్వరు లేరు ఉయ్యాలో
ఇస్తవా ఓరాజ ఉయ్యాలో
పేరు కెవ్వరూ లేరు ఉయ్యాలో
ఇస్తవా ఓరాజ ఉయ్యాలో
నడక కెవ్వరు లేరు ఉయ్యాలో
ఇస్తవా ఓరాజు ఉయ్యాలో
ఇస్తనానిచెప్పె ఉయ్యాలో
ఇంటికే వచ్చెను ఉయ్యాలో
నాచిన్న నాగేంద్ర ఉయ్యాలో
ఇప్పుడెందుకుమామ ఉయ్యాలో
నాచిన్ని నాగేంద్ర ఉయ్యాలో
ఇప్పుడెందుకు మామ ఉయ్యాలో
నాచిన్న నాగేంద్ర ఉయ్యాలో
ఇప్పుడెందుకుమామ ఉయ్యాలో

అక్కడనుండి అక్కెమ్మ ఉయ్యాలో
బ్రహ్మాణక్కల్లారా ఉయ్యాలో
ఇప్పుడే పోయివస్తి ముయ్యాలో
అక్కడినుండి అక్కెమ్మ ఉయ్యాలో
కోమటక్కల్లారా ఉయ్యాలో
ఇప్పుడే తెచ్చుకున్నం ఉయ్యాలో
అక్కడనుండి అక్కెమ్మ ఉయ్యాలో
హంసల అక్కల్లారా ఉయ్యాలో
ఇప్పుడే తెచ్చుకున్నాం ఉయ్యాలో
అప్పుడు అక్కెమ్మ ఉయ్యాలో
పాదాల వెంటొచ్చె ఉయ్యాలో
ఆటేటుపోరాదె ఉయ్యాలో
మోకాళ్ళ వెంటొచ్చె ఉయ్యాలో
అటేటుపోరాదె ఉయ్యాలో
నాతలమునగొచ్చె ఉయ్యాలో
నీతల తేలింది ఉయ్యాలో
ఆకాశనపోయ్యేటి ఉయ్యాలో
మా అమ్మనాన్నలకు ఉయ్యాలో
తొట్టెలో బాలలకు ఉయ్యాలో
పడుకున్న పాపలకు ఉయ్యాలో
మా అన్నవదినెలకు ఉయ్యాలో
కట్టమీదమైసమ్మ ఉయ్యాలో

చెరువుకు పోయెనూ ఉయ్యాలో
చెరువుకు వస్తారా ఉయ్యాలో
ఇగజూడుచుట్టలు ఉయ్యాలో
కోమటి వాడకుబోయె ఉయ్యాలో
మంచినీళ్ళకొస్తరా ఉయ్యాలో
ఇగజూడుచుట్టలు ఉయ్యాలో
హంసల వాడకుబోయె ఉయ్యాలో
మంచినీళ్ళ కొస్తరా ఉయ్యాలో
ఇగజూడు చుట్టలు ఉయ్యాలో
బిందెముంచాపోయె ఉయ్యాలో
బిందెమునగదు మామ ఉయ్యాలో
అంగనాలున్నయి ఉయ్యాలో
బిందెమునగదు మామ ఉయ్యాలో
అంగనాలున్నాయి ఉయ్యాలో
నీతలతేలొచ్చె ఉయ్యాలో
నాతల మునిగింది ఉయ్యాలో
అడవిపక్షులారా ఉయ్యాలో
బిడ్డలేదని చెప్పు ఉయ్యాలో
తోడులేదని చెప్పు ఉయ్యాలో
పాలివ్వలేనమ్మ ఉయ్యాలో
వందనం చెప్పుడీ ఉయ్యాలో
కనికరించుముతల్లి ఉయ్యాలో

---

ఇద్దరక్కచెల్లెళ్ళను ఉయ్యాలో
ఒక్కడే మాయన్న ఉయ్యాలో
ఎట్లొత్తుచెల్లెలా ఉయ్యాలో

ఒక్కొరికిస్తే ఉయ్యాలో
ఒచ్చెనా పోడు ఉయ్యాలో
ఏరడ్డామాయె ఉయ్యాలో

ఏరుకు ఎంపల్లె ఉయ్యాలో
తలుపులకు తాళాలు ఉయ్యాలో
వెండిచీల కింది ఉయ్యాలో
వెలపత్తి చెట్టుకీ ఉయ్యాలో
ఏడువిళ్ళ పత్తి ఉయ్యాలో
ఏడుగింజలపత్తి ఉయ్యాలో
ఆపత్తి తీసుకుని ఉయ్యాలో
పాలపాలపత్తి ఉయ్యాలో
పాలపాలపత్తి ఉయ్యాలో
ముసల్దివడికింది ఉయ్యాలో
వయసుదివడికింది ఉయ్యాలో
చిన్నాదివడికింది ఉయ్యాలో
అపత్తి ఈ పత్తి ఉయ్యాలో
సాలెచింతల కింద ఉయ్యాలో
సంగడి సారెన్న ఉయ్యాలో
సాగదీయిబట్టెనా ఉయ్యాలో
ఆపత్తి వడికెనా ఉయ్యాలో
సాలోడు వడికెనా ఉయ్యాలో
దిగెనే ఆచీర ఉయ్యాలో
ఆచీర కట్టుకొని ఉయ్యాలో
నీళ్ళకంటు పోతే ఉయ్యాలో
కొంగలన్నీ చేరి ఉయ్యాలో
ఆ చీరకట్టుకొని ఉయ్యాలో
నీళ్ళకంటూ పోతే ఉయ్యాలో
హంసలన్ని చేరి ఉయ్యాలో
ఆచీరకట్టుకొని ఉయ్యాలో
పట్నంబు పారినే ఉయ్యాలో

తలుపులడ్డామాయె ఉయ్యాలో
వెండివే చీలలు ఉయ్యాలో
వెలపత్తి చెట్టు ఉయ్యాలో
ఏడువిళ్ళపత్తి ఉయ్యాలో
తక్కెడేపత్తి ఉయ్యాలో
ఎళ్ళనే ఆపత్తి ఉయ్యాలో
ఏడికి పోయరి ఉయ్యాలో
పావురాయిపత్తి ఉయ్యాలో
బంగారుపత్తి ఉయ్యాలో
ముద్దుల పత్తి ఉయ్యాలో
వన్నెల పత్తి ఉయ్యాలో
చిన్నెల పత్తి ఉయ్యాలో
సాలెచింతల కాడ ఉయ్యాలో
సంగడిసారెన్న ఉయ్యాలో
సాగదీయబట్టె ఉయ్యాలో
ఆపత్తి వడికి ఉయ్యాలో
నెలకొక్కపోగు ఉయ్యాలో
నేలకొక్క పోగు ఉయ్యాలో
దివిటీల మీద ఉయ్యాలో
కొంగల బావికి ఉయ్యాలో
కొంగలబావికి ఉయ్యాలో
కొంగునంతా చూసె ఉయ్యాలో
హంసలబావికి ఉయ్యాలో
హంసలబావికి ఉయ్యాలో
అంచంతా చూసే ఉయ్యాలో
పట్నంబు బోతినో ఉయ్యాలో
కొంగుబంగారమే ఉయ్యాలో

కొంగుబంగారమే ఉయ్యాలో
ఏసాలోళ్ళు ఉయ్యాలో
దిగెనే ఆచీర ఉయ్యాలో
అన్నరో ఓయన్న ఉయ్యాలో
ఏడాదికొకసారి ఉయ్యాలో
ఆడపిల్లానన్న ఉయ్యాలో
కల్గెనే పెద్దమ్మ ఉయ్యాలో
ఏడంతరాలదే ఉయ్యాలో
తీరైన బతుకమ్మ ఉయ్యాలో
వారిద్దరత్తురా ఉయ్యాలో
సంవత్సరానికే ఉయ్యాలో
తంగేడు పూలనే ఉయ్యాలో
మళ్ళిరాబతుకమ్మ ఉయ్యాలో

ఈ చీరలున్నాయా ఉయ్యాలో
నేసినారే ఈ చీర ఉయ్యాలో
దివిటీల మీద ఉయ్యాలో
అన్నరోపెద్దన్నర ఉయ్యాలో
బతుకమ్మపండుగ ఉయ్యాలో
నేను ఉన్న చూడు ఉయ్యాలో
కన్నతల్లున్నదా ఉయ్యాలో
తీరైన బతుకమ్మ ఉయ్యాలో
పువ్వులేతెచ్చిరి ఉయ్యాలో
వీరిద్దరత్తురా ఉయ్యాలో
ఒక్కసారేతల్లి ఉయ్యాలో
రాసిగా తెచ్చిరి ఉయ్యాలో
మళ్ళిరావమ్మ ఉయ్యాలో

వదినె సీతమ్మ ఉయ్యాలో
నీచీరకట్టుకో ఉయ్యాలో
బతుకమ్మ పట్టుక ఉయ్యాలో
రాజ్యానలేనిది ఉయ్యాలో
దేశానలేనిది ఉయ్యాలో
కలుకువన్నెలరవికె ఉయ్యాలో
వదినే సీతమ్మ ఉయ్యాలో
నాచీరమీదనే ఉయ్యాలో
తీరైన గౌరమ్మ ఉయ్యాలో
శ్రీరాములేమీఅన్న ఉయ్యాలో
బతుకమ్మ నైతేను ఉయ్యాలో
సిల్కుచీరమీద ఉయ్యాలో

చీర ఇయ్యవమ్మ ఉయ్యాలో
బతుకమ్మ పట్టుకో ఉయ్యాలో
నేను పోతా వదిన ఉయ్యాలో
రవికతొడగబట్టె ఉయ్యాలో
చీరకట్టబట్టె ఉయ్యాలో
గుత్తెంగతొడిగెనా ఉయ్యాలో
వచ్చినాదే తల్లి ఉయ్యాలో
మంచుపడ్డది తల్లి ఉయ్యాలో
నాచీరలైతేను ఉయ్యాలో
చిందులేస్తాడమ్మ ఉయ్యాలో
పట్టుకున్నారమ్మ ఉయ్యాలో
చినుకుపడ్డైతల్లి ఉయ్యాలో

శ్రీరాములే మీ అన్న ఉయ్యాలో
రఘురాముడు మీయన్న ఉయ్యాలో
ఆప్కారి సీతమ్మ ఉయ్యాలో
ఆడేటి పిల్లలు ఉయ్యాలో
మేదరింటికైతే ఉయ్యాలో
చిక్కుడు కొయ్యలు ఉయ్యాలో
గోగుపువ్వైతేను ఉయ్యాలో
పలురంగులైతేను ఉయ్యాలో
చిక్కుడుకొయ్యలో ఉయ్యాలో
పన్నెండు రంగులు ఉయ్యాలో
వదిలెనే సీతమ్మ ఉయ్యాలో
సీతమ్మఐతేనే ఉయ్యాలో
ఆడబిడ్డ అక్కమ్మ ఉయ్యాలో
చింగుచింగుకైన ఉయ్యాలో
ఓతల్లి బతుకమ్మ ఉయ్యాలో
ఓతల్లి అక్కెమ్మ ఉయ్యాలో
వదినెవి బట్టలూ ఉయ్యాలో
సిల్కుచీరమీద ఉయ్యాలో
శ్రీరాముడు మీయన్న ఉయ్యాలో
రఘురాముడిమీ అన్న ఉయ్యాలో
చూస్తివా ఓనాథ ఉయ్యాలో
మీఅక్కచెల్లెళ్ళు ఉయ్యాలో
పట్కారిరంగుతోటి ఉయ్యాలో
సిల్కుచీరమీద ఉయ్యాలో

చిందులేస్తాడమ్మ ఉయ్యాలో
రట్టు చేస్తాడమ్మ ఉయ్యాలో
ఏమీ చేయబట్టే ఉయ్యాలో
పిలువపంపినాది ఉయ్యాలో
తల్లివెల్లిపాయే ఉయ్యాలో
తల్లితెచ్చినాది ఉయ్యాలో
తల్లితెచ్చినాది ఉయ్యాలో
తెచ్చినాది అమ్మ ఉయ్యాలో
పాపిడికాయలు ఉయ్యాలో
చిక్కుడు కొయ్యలు ఉయ్యాలో
వదిలెనే బాగానే ఉయ్యాలో
ఆడబిడ్డాకైతే ఉయ్యాలో
చింగుచింగుకైన ఉయ్యాలో
రంగుగుప్ప పట్టె ఉయ్యాలో
ఏమిచెప్పాలమ్మ ఉయ్యాలో
ఏమిచేసావమ్మ ఉయ్యాలో
వదినెవే రవికెలు ఉయ్యాలో
చినుకుపడ్తె అక్కెమ్మ ఉయ్యాలో
తిట్టిపోస్తాడమ్మ ఉయ్యాలో
కొట్టి పోతాడమ్మ ఉయ్యాలో
నాచిన్ననాథ ఉయ్యాలో
బతుకమ్మ ఆటల్లో ఉయ్యాలో
పరాచికమాడిరుయ్యాలో
చినుకుపడ్డదయ్య ఉయ్యాలో

ఇద్దరక్కచెల్లెళ్ళను ఉయ్యాలో
ఒక్కడేమాయన్న ఉయ్యాలో

ఒక్కూరికిస్తే ఉయ్యాలో
వచ్చైనాపోడు ఉయ్యాలో

ఎట్లెత్తు చెల్లెలా ఉయ్యాలో
ఏరుకు ఎంపల్లె ఉయ్యాలో
కోటకు ఉన్నవి ఉయ్యాలో
వెండిచీలలునడమ ఉయ్యాలో
వెలపత్తి చెట్టుకు ఉయ్యాలో
ఏడుమొగ్గలపత్తి ఉయ్యాలో
నేసెనేసాలోడు ఉయ్యాలో
కట్టెనే గౌరమ్మ ఉయ్యాలో
తొడిగెనే గౌరమ్మ ఉయ్యాలో
ఆచీరకట్టుకొని ఉయ్యాలో
ఏరడ్డమాయె ఉయ్యాలో
కోటడ్డమాయె ఉయ్యాలో
గొట్టాల తాళాలు ఉయ్యాలో
వెలపత్తి చెట్టు ఉయ్యాలో
ఏడేమొగ్గలు ఉయ్యాలో
తక్కెడే పత్తి ఉయ్యాలో
నెలకొక్కపోగు ఉయ్యాలో
కనకంపు చీర ఉయ్యాలో
తోపంచురవికె ఉయ్యాలో
నీళ్ళబావికెళ్ళె ఉయ్యాలో

నల్గురు చెల్లెళ్ళనుయ్యాలో
ఒక్కడేమాయన్న ఉయ్యాలో
ఏరెనేగుల్లలు ఉయ్యాలో
అక్కచెల్లెళ్ళైతె ఉయ్యాలో
ఏరెనే గుల్లల్లో ఉయ్యాలో
నలుగురక్క చెల్లెళ్ళు ఉయ్యాలో
ఆత్రాన పూసిన ఉయ్యాలో
బాపనోళ్ళతల్లి ఉయ్యాలో
కాపోళ్ళ తల్లిఉయ్యాలో
ఒక్కతల్లిపిల్లలే ఉయ్యాలో
బంతిపూలతోటకుయ్యాలో
బంతిపూవులన్నీ ఉయ్యాలో
అక్కచెల్లెళ్ళు ఉయ్యాలో
మల్లెతోట్లకెళ్తే ఉయ్యాలో
మల్లెపూవులన్ని ఉయ్యాలో
నలుగురక్కచెల్లెళ్ళు ఉయ్యాలో
ఒక్కొరికిస్తె ఉయ్యాలో
ఏడుగురుచెల్లెళ్ళు ఉయ్యాలో
నల్గురక్క చెల్లెళ్ళు ఉయ్యాలో
ఏరెనేగుల్లలు ఉయ్యాలో
చేతుల్లాపట్టిరే ఉయ్యాలో
ఆడవికి పోయిరి ఉయ్యాలో
తంగెడుపువ్వంట ఉయ్యాలో
బలిజేవోళ్ళతల్లి ఉయ్యాలో
బావనోళ్ళ తల్లి ఉయ్యాలో
నలుగురక్క చెల్లెళ్ళు ఉయ్యాలో
బావలేవచ్చిరి ఉయ్యాలో
అక్కచెల్లెళ్ళురా ఉయ్యాలో
కోసుకొన్నారమ్మ ఉయ్యాలో
వారువచ్చినారు ఉయ్యాలో
నలుగురక్కచెల్లెళ్ళు ఉయ్యాలో
కోసుకున్నారమ్మ ఉయ్యాలో

కోసిరాశిపోసి ఉయ్యాలో
రుద్రాక్షపూలన్ని ఉయ్యాలో
తీరైన బతుకమ్మ ఉయ్యాలో
పట్నము దాపున ఉయ్యాలో
కోటక్కపూవునే ఉయ్యాలో
తీరొక్కపూలదే ఉయ్యాలో
రంగులది బతుకమ్మ ఉయ్యాలో
మూలమూలపువ్వు ఉయ్యాలో
రాలిన పూలతో ఉయ్యాలో
పన్నెండురంగుల ఉయ్యాలో
పట్నంబులోన ఉయ్యాలో
నలుగురక్కచెల్లెళ్ళు ఉయ్యాలో
బతుకమ్మను పట్టుక ఉయ్యాలో
తీరొక్క నగలే ఉయ్యాలో
రాజ్యానలేనివి ఉయ్యాలో
దేశాన లేనివి ఉయ్యాలో
బంగారు ఒడ్డాణం ఉయ్యాలో
వాడవాడనందు ఉయ్యాలో
పాటలుపాడదురు ఉయ్యాలో
బాలలచూసిరి ఉయ్యాలో
దొంగలూదోచిరి ఉయ్యాలో
నలుగురు అన్నలు ఉయ్యాలో
నలుగురు అన్నలు ఉయ్యాలో
దండివారున్నారు ఉయ్యాలో
కొలువుపోయిన అన్నలు ఉయ్యాలో
దండుపోయిన అన్నలూ ఉయ్యాలో
మీరందరొస్తిరీ ఉయ్యాలో

ఏమిచేస్తారమ్మ ఉయ్యాలో
కోసుకున్నారమ్మ ఉయ్యాలో
పేర్చుతున్నారమ్మ ఉయ్యాలో
బతుకమ్మ లేశారు ఉయ్యాలో
యాదవ గొల్లనే వుయ్యాలో
తీరైన బతుకమ్మఉయ్యాలో
రత్నాల బతుకమ్మ ఉయ్యాలో
ముత్యాల బతుకమ్మ ఉయ్యాలో
రత్నాల బతుకమ్మ ఉయ్యాలో
పూజింతురు బతుకమ్మ నుయ్యాలో
పద్దెనిమిది వాడలూ ఉయ్యాలో
బతుకమ్మపట్టుక ఉయ్యాలో
బయలుదేరిరితల్లి ఉయ్యాలో
నగలెల్ల పెట్టె ఉయ్యాలో
రయికలుతొడిగిరి ఉయ్యాలో
చీరకట్టినారు ఉయ్యాలో
బిర్రుగాపెట్టిరి ఉయ్యాలో
వస్తరే చెళ్ళెళ్ళు ఉయ్యాలో
బయిలెల్లినారమ్మ ఉయ్యాలో
దొంగలెంటపడిరి ఉయ్యాలో
వారినగలన్ని ఉయ్యాలో
దొంగలా కొట్టరా ఉయ్యాలో
సల్లగ పోయిరీ ఉయ్యాలో
దర్వాజమీద ఉయ్యాలో
సల్లంగ వచ్చె ఉయ్యాలో
మీరందరస్తిరి ఉయ్యాలో
మీబావలేరయ్య ఉయ్యాలో

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
ఏడుగురక్కచెల్లెళ్ళు ఉయ్యాలో
ఏడుగుర్రైతినే ఉయ్యాలో
కరీంనగరము కుయ్యాలో
నిజాంబాద్ కుయ్యాలో
వరంగల్లు జిల్లా కుయ్యాలో
అదిలాబాదుకుయ్యాలో
పట్నంబునైతినే ఉయ్యాలో
లష్కరు రాజుకే ఉయ్యాలో
ఏడగురు అక్కలే ఉయ్యాలో
అష్కరు లోపల ఉయ్యాలో
ఏడగురక్కచెల్లెళ్ళు ఉయ్యాలో
ఏడుతీర్లపూలు ఉయ్యాలో
నాతల్లి కన్నదే ఉయ్యాలో
కల్కిచిలుకలమ్మ ఉయ్యాలో
ఏడాదికొకసారి ఉయ్యాలో
ఆత్రానాపూసిన ఉయ్యాలో
తంగెడ పూలమ్మ ఉయ్యాలో
ఏడుగురక్కచెల్లెళ్ళు ఉయ్యాలో
ఏడుతీర్లపూలు ఉయ్యాలో
ఆత్రాన పూసిన ఉయ్యాలో
ఆత్రాన పూసిన రుద్రాక్షపూవు ఉయ్యాలో
ఏడుగురు ఏడుతీర్ల ఉయ్యాలో
పట్నములో ఉన్నవి ఉయ్యాలో
లష్కరులో ఉన్నవి ఉయ్యాలో
వాడవాడ తిరిగిరుయ్యాలో

ఏడుగురక్కచెల్లెళ్ళు ఉయ్యాలో
ఏడురంగులుండిరి ఉయ్యాలో
ఏడు ఊర్లకిచ్చి రుయ్యాలో
ఒక్క చెల్లెనిచ్చె ఉయ్యాలో
ఒక్కచెల్లెనిచ్చె ఉయ్యాలో
ఒక్కచెల్లెనిచ్చె ఉయ్యాలో
ఐదవదాన్నిచ్చిరి ఉయ్యాలో
ఓచెల్లె నిచ్చెనారు ఉయ్యాలో
ఓచెల్లె నిచ్చినారు ఉయ్యాలో
వాళ్ళు ఉన్నారయ్య ఉయ్యాలో
బస్సునే దిగిరి ఉయ్యాలో
ఒక్క ఊరికొచ్చిరుయ్యాలో
వారు తెచ్చినారు ఉయ్యాలో
ఏడుగుర్నిమిమ్ముల ఉయ్యాలో
ఏడుగురుచెల్లెళ్ళు ఉయ్యాలో
ఏడుతీర్లపూలు ఉయ్యాలో
తంగెడిపూలమ్మ ఉయ్యాలో
చామంతిపూలమ్మ ఉయ్యాలో
వెదురుగుల్లలు పట్టి ఉయ్యాలో
కోస్తున్నారమ్మ ఉయ్యాలో
ఆదిబంతిపూవు ఉయ్యాలో
బతుకమ్మ ను తీసుకోని ఉయ్యాలో
బతుకమ్మలు పెట్టిరి ఉయ్యాలో
పదునెనిమిది వాడలు ఉయ్యాలో
పదునెనిమిది బజార్లు ఉయ్యాలో
వాగులో కలిపిరి ఉయ్యాలో

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో

గంగలక్ష్మి వచ్చె ఉయ్యాలో
ఆమాను కిందనే ఉయ్యాలో
ఆమాను కిందనే ఉయ్యాలో
కుంకుమరోటికి ఉయ్యాలో
కుప్పాయికుందేళ్ళ ఉయ్యాలో
చేకోణి రోకళ్ళకుయ్యాలో
ఆడుచుపాడుచూ ఉయ్యాలో
ఆటలాచప్పుడుకు ఉయ్యాలో
పాటలా చప్పుడుకు ఉయ్యాలో
పాడవోయి పాపన్న ఉయ్యాలో
ఆవాడకప్పుడు ఉయ్యాలో
ముంగిట ఉన్నాయిరా ఉయ్యాలో
కొంటపోరాపాపన్న ఉయ్యాలో
ముత్యాలు మాయింట ఉయ్యాలో
అమ్మరో ఓయమ్మ ఉయ్యాలో
పందిట్లో ఉన్నాయి ఉయ్యాలో
కొంటపోపాపన్న ఉయ్యాలో
పగడాలుమాయింట ఉయ్యాలో
అమ్మరోవోయమ్మ ఉయ్యాలో
వాకిటున్నాయి ఉయ్యాలో
కొంటపోరపాపన్న ఉయ్యాలో
పటవెపళ్ళదాన ఉయ్యాలో
వజ్రాలు మాయింట్లో ఉయ్యాలో
అండ్ల ఉన్నవజ్రం ఉయ్యాలో
దాని పండ్ల గంప ఉయ్యాలో
అది కట్టినా చీర ఉయ్యాలో
అదితొడిగిన రవికె ఉయ్యాలో

చంద్రబింబం వచ్చె ఉయ్యాలో
ఆమ్రఫలములువచ్చె ఉయ్యాలో
కుంకమ్మరోలు ఉయ్యాలో
కుప్పాయి కుందేళ్ళు ఉయ్యాలో
చేకోణిరోకళ్ళు ఉయ్యాలో
చేడెలుఇద్దరూ ఉయ్యాలో
వడ్లుదంచుతూ ఉయ్యాలో
పాటలా చప్పుడుకు ఉయ్యాలో
పాపడూ లేచిండు ఉయ్యాలో
వాడవాడల పాన్నా ఉయ్యాలో
పండ్లమ్మ వచ్చింది ఉయ్యాలో
ముత్యాలరాసులు ఉయ్యాలో
ముంచి మూడు దోసిళ్ళు ఉయ్యాలో
మొక్కజొన్నలుబోలు ఉయ్యాలో
అల్లనేరేడు పండ్లు ఉయ్యాలో
పగడాలరాసులు ఉయ్యాలో
పట్టిపదిదోసిళ్ళు ఉయ్యాలో
పత్తిగింజలుపోలు ఉయ్యాలో
గంగిరేగు పండ్లు ఉయ్యాలో
వజ్రాలరాసులు ఉయ్యాలో
వెంచివెయి దోసిళ్ళు ఉయ్యాలో
వజ్రాలునేను తెస్తి ఉయ్యాలో
వడ్లగింజలబోలు ఉయ్యాలో
దానిగంపలోబడె ఉయ్యాలో
బంగారు గంపాయె ఉయ్యాలో
పట్టుచీరాయె ఉయ్యాలో
అద్దాల రవికాయె ఉయ్యాలో

దానినెత్తిన చుట్ట ఉయ్యాలో
మాణిక్యమై మెరిసె ఉయ్యాలో
ఏతల్లికన్నది రా ఉయ్యాలో
నిన్ను పాపన్న ఉయ్యాలో
గాంధారి కత పట్టి ఉయ్యాలో
కన్నాదిమాతల్లి ఉయ్యాలో

సందెలక్ష్మి వచ్చె ఉయ్యాలో
చంద్రబింబం వచ్చె ఉయ్యాలో
కుంకుమ రోలుకు ఉయ్యాలో
బంగారు పొన్ను ఉయ్యాలో
దంచుతు పాడుతు ఉయ్యాలో
తరుణీలిద్దరు ఉయ్యాలో
పాటలచప్పుడుకు ఉయ్యాలో
పాపడులేచిండు ఉయ్యాలో
ఆడుకోరపాపాయి ఉయ్యాలో
బబ్బాలుపోతు ఉయ్యాలో
పడుకోని పాపనికి ఉయ్యాలో
పాపటే తీసింది ఉయ్యాలో
కూచోని పాపానికి ఉయ్యాలో
కురులు దిద్దింది ఉయ్యాలో
ఆడుకోపాపాయి ఉయ్యాలో
వాడ వాడలకు ఉయ్యాలో
అమ్మరోఓయమ్మ ఉయ్యాలో
వడ్లు దంచెదాము ఉయ్యాలో

వెంటికల దేవికి ఉయ్యాలో
ఎందరమ్మా కొడుకులుయ్యాలో
ఎందరెక్కడిదమ్మ ఉయ్యాలో
ముగ్గురే కొడుకులు ఉయ్యాలో
ముగ్గురివెనుకను ఉయ్యాలో
అక్కెమ్మ పుట్టింది ఉయ్యాలో
అక్కెమ్మ మారాజు ఉయ్యాలో
పట్నమిచ్చినారు ఉయ్యాలో
చిన్నోడ శ్రీరామ ఉయ్యాలో
చెల్లెను తోలుక రార ఉయ్యాలో
నడిపోడు ఉండంగ ఉయ్యాలో
నాకేమక్కెర ఉయ్యాలో
నడిపోడ నారాయణ ఉయ్యాలో
చెల్లెను తోలుకరార ఉయ్యాలో
పెద్దన్న ఉండంగ ఉయ్యాలో
నేనెంతవాణి ఉయ్యాలో
పెద్దోడ పెరుమాండ్లు ఉయ్యాలో
చెల్లెనుతోలుకరార ఉయ్యాలో
నడిపోడు పోడురా ఉయ్యాలో
అక్కెమ్మ దగ్గరకు ఉయ్యాలో
నాయన్న ఉండంగ ఉయ్యాలో
నాకేమక్కెర ఉయ్యాలో
గుర్రమెక్కినాడు ఉయ్యాలో
కళ్ళెమేసినాడు ఉయ్యాలో

పోయెనే నాయన్న ఉయ్యాలో
నాయన్నపోయెటేల్ళకుయ్యాలో
పచ్చని పందిట్లో ఉయ్యాలో
అచ్చన్నాలటుపోసి ఉయ్యాలో
కాళ్ళకునీళ్ళిచ్చి ఉయ్యాలో
ఎందుకేడ్తువుబిడ్డ ఉయ్యాలో

చిన్నదాన్ని తేను ఉయ్యాలో
పచ్చని పందిట్లో ఉయ్యాలో
అచ్చన్న లాడగ ఉయ్యాలో
ఇటుచూసినాది ఉయ్యాలో
కళ్ళనీళ్ళు నింపె ఉయ్యాలో
తీస్కపోనొచ్చినా ఉయ్యాలో

వెంటికల దేవికి ఉయ్యాలో
ఎందరెక్కడయ్య ఉయ్యాలో
ముగ్గురు తోడను ఉయ్యాలో
అక్కెవ్వనిచ్చిరి ఉయ్యాలో
చిన్నోడు శ్రీహరి ఉయ్యాలో
నడిపన్న ఉండగా ఉయ్యాలో
నడిపాడనారాయణ ఉయ్యాలో
పెద్దన ఉండంగ ఉయ్యాలో
పెద్దోడు పెరుమాండ్లు ఉయ్యాలో
నాయన ఉండంగ ఉయ్యాలో
నాయన పోడురా ఉయ్యాలో
నువ్వుపోరాకొడక ఉయ్యాలో
గుర్రమెక్కినాడు ఉయ్యాలో
పోయెనాపెరుమాండ్లు ఉయ్యాలో
గుండుతోపోరిన ఉయ్యాలో
బండతో పోరిన ఉయ్యాలో
పోయెనేనాయన ఉయ్యాలో
పోయేవరకు అక్కెవ్వ ఉయ్యాలో
గవ్వలు అటుపోసి ఉయ్యాలో

ఎందరమ్మ కొడుకులు ఉయ్యాలో
ముగ్గురే ముగ్గురు ఉయ్యాలో
అక్కెవ్వజన్మించె ఉయ్యాలో
చిన్నవారి పట్నము ఉయ్యాలో
చెల్లెను తోలుకరా ఉయ్యాలో
నేనెంత వాణ్ణి ఉయ్యాలో
చెల్లెనుతోలుకరా ఉయ్యాలో
నేనెంతవాణ్ణి ఉయ్యాలో
చెల్లెను తోలుకరా ఉయ్యాలో
నేనెంతవాణ్ణి ఉయ్యాలో
అక్కెమ్మ దగ్గరకు ఉయ్యాలో
నీచెల్లెవద్దకు ఉయ్యాలో
కళ్ళేమేసినాడు ఉయ్యాలో
చినదారిపట్నం ఉయ్యాలో
గురివిందదాటి ఉయ్యాలో
పట్నంబు దాటి ఉయ్యాలో
చినదానిపట్నముయ్యాలో
పచ్చీసులాడుతుంది ఉయ్యాలో
గటుచూసినాది ఉయ్యాలో

కాళ్ళకు నీళ్ళిచ్చి ఉయ్యాలో
ఎన్నడూరానోడు ఉయ్యాలో
కూర్చుండు అన్నయ్య ఉయ్యాలో
నిల్చుండు అన్నయ్య ఉయ్యాలో
ఎన్నడురానోడు ఉయ్యాలో
బిరబిర ఉడికేటి ఉయ్యాలో
పుటపుట ఉడికేటి ఉయ్యాలో
ఆల్షంగ ఉడికేటి ఉయ్యాలో
మా అన్నలొచ్చారు ఉయ్యాలో
నాకు ఎరుకలేదు ఉయ్యాలో
పట్టమంచం మీద ఉయ్యాలో
మాయన్నలచ్చారు ఉయ్యాలో
నాకు ఎరుకలేదు ఉయ్యాలో
బంతితోట్లఉన్న ఓబావలారా
నాకు ఎరుకలేదు ఉయ్యాలో
మల్లెతోటలో ఉన్నఉయ్యాలో
మీఅన్నలొచ్చారు ఉయ్యాలో
పోతే పోతివిగాని ఉయ్యాలో
తమ్ముళ్ళపెళ్ళి చేసివస్త ఉయ్యాలో

కన్నీరునింపె ఉయ్యాలో
అన్నవచ్చెనని ఉయ్యాలో
కుర్చీపీటమీద ఉయ్యాలో
నిలువుపీట మీద ఉయ్యాలో
అన్నావచ్చెనని ఉయ్యాలో
బీరకాయలు వండె ఉయ్యాలో
పొట్లకాయ వండె ఉయ్యాలో
అన్యపుకాయి వండె ఉయ్యాలో
మమ్ముసాగదోలు ఉయ్యాలో
మీమామనడుగు ఉయ్యాలో
పడుకున్నమామ ఉయ్యాలో
మమ్ముసాగదోలు ఉయ్యాలో
మీబావనడుగు ఉయ్యాలో
మాయన్నలొచ్చారు మమ్ముంపుతారా
నీభర్తనడుగు ఉయ్యాలో
మహరాజ భోగి ఉయ్యాలో
మమ్ముంపుతారా ఉయ్యాలో
మళ్ళెప్పుడొస్తవు ఉయ్యాలో
మరిదిపెళ్ళికి మరలివస్త ఉయ్యాలో

చీకట్ల శ్రీదేవి ఉయ్యాలో
వెన్నీకలదేవికి ఉయ్యాలో
ఎందరెక్కడిదమ్మ ఉయ్యాలో
ఏడుగురి తోడున ఉయ్యాలో
అక్కమ్మ పుట్టింది ఉయ్యాలో
తల్లి జరిగిపోయె ఉయ్యాలో

వెన్నీకలదేవి ఉయ్యాలో
ఎందరమ్మ కొడుకులు ఉయ్యాలో
ఏడుగురెకొడుకులు ఉయ్యాలో
ఒక్కతే లీలమ్మ ఉయ్యాలో
ఘడియమంచిదికాదు ఉయ్యాలో
తండ్రి జరిగిపోయె ఉయ్యాలో

పెద్దన్న నౌకరొచ్చి ఉయ్యాలో
అన్నరో ఓయన్న ఉయ్యాలో
పెద్దవదినె ఉండగా ఉయ్యాలో
వదినరోఓవదిన ఉయ్యాలో
నువ్వుచేసే పనులని ఉయ్యాలో
ఏమేమిపనులమ్మ ఉయ్యాలో
నాఏడువాకిళ్ళు ఉయ్యాలో
వాకిలూడ్చలేక ఉయ్యాలో
గాలిదేవుడొచ్చి ఉయ్యాలో
వదినెరో ఓవదిన ఉయ్యాలో
నువ్వు చేసే పనులన్ని ఉయ్యాలో

పెద్దన్నపోతుంటె ఉయ్యాలో
నేనెవ్వరి పాలు ఉయ్యాలో
నీకేమక్కెరా ఉయ్యాలో
ఆకలౌతున్నాది ఉయ్యాలో
తీరినాయాలీల ఉయ్యాలో
చెప్పరాదుతల్లి ఉయ్యాలో
ఊడ్చినావలీల ఉయ్యాలో
ఆవల పడిపోయె ఉయ్యాలో
వాకిలూడిచిపోయె ఉయ్యాలో
ఆకలౌతున్నది ఉయ్యాలో
తీరిన యా లీల ఉయ్యాలో

ఆకాశానపోయేటి ఉయ్యాలో
అమ్మ ఏమన్నది ఉయ్యాలో
అమ్మ ఆరునెల్లు ఉయ్యాలో
బాపు ఏమన్నాడు ఉయ్యాలో
బాపుపట్నంలోన ఉయ్యాలో
అన్న ఏమన్నాడు ఉయ్యాలో
అన్నా ఆవుల్లేగ ఉయ్యాలో
తమ్ముడేమన్నాడు ఉయ్యాలో
తమ్ముడు తాంబూల ముయ్యాలో
అక్క ఏమన్నాది ఉయ్యాలో
అక్క అద్దాల రవిక ఉయ్యాలో
చెల్లె ఏమన్నది ఉయ్యాలో
చెల్లె చెట్లా రవికె ఉయ్యాలో
వదినె ఏమన్నాది ఉయ్యాలో

అడవిపక్షుల్లారా ఉయ్యాలో
వన్నెరామచిలుక ఉయ్యాలో
ఉండిపోమ్మన్నది ఉయ్యాలో
వన్నెరామచిలుక ఉయ్యాలో
చదువుకోమ్మన్నాడు ఉయ్యాలో
వన్నెరామచిలుక ఉయ్యాలో
వెంటపొమ్మన్నాడు ఉయ్యాలో
ఒసే రామచిలుక ఉయ్యాలో
పెద్దాపొమ్మాన్నాడు ఉయ్యాలో
ఒసేరామచిలుక ఉయ్యాలో
పెద్దరమ్మన్నాది ఉయ్యాలో
ఒసేరామచిలుక ఉయ్యాలో
పెద్దరమ్మన్నాది ఉయ్యాలో
ఒసేరామచిలుక ఉయ్యాలో

వదినె వంటశాల ఉయ్యాలో
మరదలేమన్నాదిఉయ్యాలో
మరదలు మంచినీళ్ళు ఉయ్యాలో
తొక్కవద్దన్నాది ఉయ్యాలో
ఒసేరామచిలుక ఉయ్యాలో
లేవుపొమ్మన్నాది ఉయ్యాలో

---

నాగుల చవితి నాడు ఉయ్యాలో
మాయింట్లో మావదినె ఉయ్యాలో
దండెమ్మీదిపట్టుచీరె ఉయ్యాలో
పెట్టెల్లో సొమ్ములు ఉయ్యాలో
చెంబులో ఉదకంబు ఉయ్యాలో
పట్టుకొనిపోయెనే ఉయ్యాలో
పుట్టదగ్గరకుపోయి ఉయ్యాలో
గుడ్లు తీయకునాగ ఉయ్యాలో
పడగతీయకునాగ ఉయ్యాలో
కోరలుతీయకునాగ ఉయ్యాలో
చూడక ఎపుడన్న ఉయ్యాలో
తోకతొక్కిన గాని ఉయ్యాలో
పడగతొక్కిన గాని ఉయ్యాలో
నాకొక్క పొద్దు ఉయ్యాలో
దండొక్క పొద్దు ఉయ్యాలో (కఠిన ఉపవాసం)
కట్టుకోవు వదినె ఉయ్యాలో
పెట్టుకోవు వదినె ఉయ్యాలో
చేతను హారతులు ఉయ్యాలో
పుట్టదగ్గరకు ఉయ్యాలో
పుట్టను పూజించె ఉయ్యాలో
గొడ్డురాలను కాను ఉయ్యాలో
పగరాలనుకాను ఉయ్యాలో
కోపరాలనుకాను ఉయ్యాలో
కాలువేసిన గాని ఉయ్యాలో
తొలగిపోనాగన్న ఉయ్యాలో
పారిపోనాగన్న ఉయ్యాలో

---

భారతదేశాన ఉయ్యాలో
పాణమ్మ వీణకు ఉయ్యాలో
పట్టుచీర నేయమంటే ఉయ్యాలో
వెన్నెలమాదిరి ఉయ్యాలో
మొదటాన నేసిండు ఉయ్యాలో
అంచున నేసింది ఉయ్యాలో
నడమన నేసింది ఉయ్యాలో
చింగున నేసింది ఉయ్యాలో
పట్నంబులోన ఉయ్యాలో
వింతసాలీడు ఉయ్యాలో
పంతంబు దెల్పె ఉయ్యాలో
వడ్కింది చీర ఉయ్యాలో
మొగ్గలతోని ఉయ్యాలో
ఆకులుకొమ్మలు ఉయ్యాలో
నాగాభరణము ఉయ్యాలో
చామంతి వనము ఉయ్యాలో

చల్లదనమిచ్చేటి ఉయ్యాలో
చంద్రుని నేసే ఉయ్యాలో
ఆటపాటల రెండు ఉయ్యాలో
హంసలనేసే ఉయ్యాలో
భారియ్యి మేడలది ఉయ్యాలో
భరణంబు సేసె ఉయ్యాలో
తనగోష్ఠివున్నది ఉయ్యాలో
తిలకంబు సేసే ఉయ్యాలో
సాలే భోగము దాని కుయ్యాలో
సరసముతోనేసె ఉయ్యాలో
కొంగును నేసిండు ఉయ్యాలో
గోరెంటి వనము ఉయ్యాలో
దినముననేసిండు ఉయ్యాలో
దివిటీలలోన ఉయ్యాలో
మల్లెపూవుల్లోన ఉయ్యాలో
మడతబెట్టుకోని ఉయ్యాలో
జాజిపూలలో ఉయ్యాలో
సంకబెట్టుకోని ఉయ్యాలో
దొరలున్నచోట ఉయ్యాలో
దొరకక పోయెను ఉయ్యాలో
రాజులున్నచోట ఉయ్యాలో
రాకాపాయెను ఉయ్యాలో
వచ్చెనేసాలీడు ఉయ్యాలో
సంతానవాటిక కుయ్యాలో
ముందుచూసినవారు ఉయ్యాలో
మూడువేలనిరి ఉయ్యాలో
నడుమ చూసినవారు ఉయ్యాలో
నాలుగువేలనిరి ఉయ్యాలో
అంచు చూసినవారు ఉయ్యాలో
అయిదువేలనిరి ఉయ్యాలో
ఈచీరకు వెలమీరు ఉయ్యాలో
వెలతీర్చి చెప్పండి ఉయ్యాలో

శ్రీరామునితల్లి ఉయ్యాలో
శ్రీమతి కౌసల్య ఉయ్యాలో
ప్రేమతో శాంతమ్మనుయ్యాలో
పిలిచి దగ్గరతీసి ఉయ్యాలో
చల్లని మాటలు ఉయ్యాలో
సతిధర్మములు కొన్ని ఉయ్యాలో
చెప్పినాఈరీతి ఉయ్యాలో
చెవులకు యింపుగా ఉయ్యాలో
నాతల్లి శాంతమ్మ ఉయ్యాలో
నా ముద్దులపట్టి ఉయ్యాలో
అమ్మవారింటికి ఉయ్యాలో
మంచిపేరుతెమ్ము ఉయ్యాలో
అత్తమామ సేవ ఉయ్యాలో
చిత్తంబులో నిలిపి ఉయ్యాలో
భర్త దైవంబుని ఉయ్యాలో
భావించిపూజించి ఉయ్యాలో
వారినిపూజింపు ఉయ్యాలో
వైకుంఠమందున ఉయ్యాలో

వారిపైనా ప్రేమ ఉయ్యాలో
పేదరికముచూసి ఉయ్యాలో
కలిగియున్నంతలో ఉయ్యాలో
ఇరుగు పొరుగిండ్లకు ఉయ్యాలో
అందువల్లనీకు ఉయ్యాలో
అపకీర్తికంటెను ఉయ్యాలో
పడతిచక్కదనము ఉయ్యాలో
తనచక్కదనమును ఉయ్యాలో
మంచికీర్తిబతుకు ఉయ్యాలో
అత్తవారింటికి ఉయ్యాలో
మంచిపేరుతెమ్ము ఉయ్యాలో
పోయిరాశాంతమ్మ ఉయ్యాలో
నిండుముత్తైదువగ ఉయ్యాలో

వాసుదేవుని పూజ ఉయ్యాలో
ప్రీతితప్పకము తల్లి ఉయ్యాలో
కనిపెట్టి తిరుగుము ఉయ్యాలో
తిరుగబోవద్దమ్మ ఉయ్యాలో
అపకీర్తివచ్చును ఉయ్యాలో
అతివచావు మేలు ఉయ్యాలో
బైటపెట్టరాదు ఉయ్యాలో
దాచుకొని తిరుగవలె ఉయ్యాలో
కొంచెమైన చాలు ఉయ్యాలో
అమ్మవారింటికి ఉయ్యాలో
మాతల్లి శాంతమ్మ ఉయ్యాలో
పోయిరావేతల్లి ఉయ్యాలో
ఉండుమే తల్లి ఉయ్యాలో

---

జనకు జనకు నింట్లో ఉయ్యాలో
పుట్టినే సీతమ్మ ఉయ్యాలో
పెరిగెనే సీతమ్మ ఉయ్యాలో
నడిచెనే సీతమ్మ ఉయ్యాలో
చిన చిన బొమ్మరిళ్ళు ఉయ్యాలో
చిన్నవారితోటి ఉయ్యాలో
పైడి చెల్లెళ్ళతో ఉయ్యాలో
చిన్న చిన్న మొంటెలతో ఉయ్యాలో
లక్కాయికోలతో ఉయ్యాలో
అంతలో ఆమెను ఉయ్యాలో
తూరుపు రాజులు ఉయ్యాలో
వారొచ్చి ఆనగరు ఉయ్యాలో

సత్య జనకునింట్లో ఉయ్యాలో
పురిటిల్లు కోరింది ఉయ్యాలో
పెళ్ళిళ్ళు కోరింది ఉయ్యాలో
నాగవెల్లి (నాగబలి) కోరింది ఉయ్యాలో
కట్టనేర్చినాది ఉయ్యాలో
ఆడనేర్చినది ఉయ్యాలో
పాడనేర్చినది ఉయ్యాలో
చెరుగకనేర్చినది ఉయ్యాలో
దంచనేర్చినది ఉయ్యాలో
ఆడగవచ్చినారు ఉయ్యాలో
సీతనడుగ వచ్చిరి ఉయ్యాలో
వాకిట నిలచిరి ఉయ్యాలో

కూర్చోండిరాజేంద్ర ఉయ్యాలో కుర్చీ పీటల మీద ఉయ్యాలో
కూర్చుంటె పనికాదు ఉయ్యాలో వేగిరంపు పనులు ఉయ్యాలో
వేగిరంపుపనులైతె ఉయ్యాలో శీఘ్రంగా తెలుపు ఉయ్యాలో
విల్లువిరిసిన వారి కుయ్యాలో ఈ సీతనిస్తాము ఉయ్యాలో
విల్లువిరవలేక ఉయ్యాలో వారు మళ్ళిపోయిరి ఉయ్యాలో
(పడమర - ఉత్తరపు రాజులు - దక్షిణపు రాజులు)
పెళపెళ విల్లువిరిచి ఉయ్యాలో సీతను పెండ్లాడె ఉయ్యాలో
శ్రీరాముడు సీత ఉయ్యాలో బయలెల్లినారు ఉయ్యాలో

అల్లనేరేడు కింద ఉయ్యాలో చల్లని చెలిమ ఉయ్యాలో
చల్లని చెలిమికాడ ఉయ్యాలో చద్దితిన్నారు ఉయ్యాలో
చద్దితిన్నరేవు ఉయ్యాలో తలుచుకుంటూ చనిరి ఉయ్యాలో
పండుమామిడికింద ఉయ్యాలో పచ్చడంబు పరిచి ఉయ్యాలో
అన్నచెల్లెలువారు ఉయ్యాలో వరుసగా పడుకోంగ ఉయ్యాలో
తొడమలేని పండొచ్చి ఉయ్యాలో తొడమీద పడె ఉయ్యాలో
పండు ఎవర్నిబోలు ఉయ్యాలో అన్నారాఘవులు ఉయ్యాలో
ఈపండు మీవదినె ఉయ్యాలో పలువరుసనుబోలు ఉయ్యాలో
ఈమొలకమీవదినె ఉయ్యాలో మొఖాన్ని బోలు ఉయ్యాలో
తీగెఎవర్నిబోలు ఉయ్యాలో అన్నా రాఘవులు ఉయ్యాలో
ఈతీగె మీవదినె ఉయ్యాలో తీపిగుర్తులనుపోలు ఉయ్యాలో
ఆకుఎవర్నిబోలు ఉయ్యాలో అన్నా రాఘవులు ఉయ్యాలో
ఈఆకు మీ వదినె ఉయ్యాలో అరచేతులబోలు ఉయ్యాలో
పువ్వుఎవర్నిబోలు ఉయ్యాలో అన్నా రాఘవులు ఉయ్యాలో
ఈ పువ్వు మీ వదినె ఉయ్యాలో పుక్కిళ్ళనుబోలు ఉయ్యాలో
పిందె ఎవర్నిబోలు ఉయ్యాలో అన్నా రాఘవులు ఉయ్యాలో
ఈపిందె మీవదినె ఉయ్యాలో పిక్కలనుబోలు ఉయ్యాలో

కాయ ఎవర్నిబోలు ఉయ్యాలో
ఈ కాయ మీవదినె ఉయ్యాలో
పండు ఎవర్నిబోలు ఉయ్యాలో
ఈ పండుమీవదినె ఉయ్యాలో
ఆలెంత అమృతమాయె ఉయ్యాలో
చెల్లెంత చేదాయె ఉయ్యాలో
అన్నా రాఘవులు ఉయ్యాలో
కాళ్ళను బోలు ఉయ్యాలో
అన్నా రాఘవులు ఉయ్యాలో
పాలిండ్లనుబోలు ఉయ్యాలో (పళ్ళ)
అన్నా రాఘవులు ఉయ్యాలో
అన్నా రాఘవులు ఉయ్యాలో

## సీతారాముల పాట

రాములు సీతమ్మ చందమామ
దారిలో ఉన్నది చందమామ
తేవోయి రాఘవులు చందమామ
మనదికాదు సీత చందమామ
దారినడువంగ చందమామ
అడవిమల్లెచెట్టు చందమామ
ఆ మల్లెపూలు చందమామ
ఆ మల్లెపూలు చందమామ

శ్రీరామ చింతలు ఉయ్యాలో
పర్ణశాలకు అయిదు ఉయ్యాలో
సీతమ్మ శ్రీరాములు ఉయ్యాలో
సీతమ్మ శ్రీరాములు ఉయ్యాలో
లేత ప్రాయంలేడి ఉయ్యాలో
అటుచూడురామా ఉయ్యాలో
అటు ఏమి చూతునే ఉయ్యాలో
కన్నె ప్రాయం లేడి ఉయ్యాలో
బాలప్రాయం లేడి ఉయ్యాలో
కోరప్రాయం లేడి ఉయ్యాలో
నానిచంపినతోలు ఉయ్యాలో
ముత్యాలు దాసిన ఉయ్యాలో
గుంపుమామిళ్ళు ఉయ్యాలో
పది అడుగుల దూరాన ఉయ్యాలో
పులిమేకలా ఉయ్యాలో
పచ్చిసాడంగ ఉయ్యాలో
అటువైపు వచ్చె ఉయ్యాలో
అటుచూడవయ్యా ఉయ్యాలో
అడవి మృగం వచ్చే ఉయ్యాలో
కన్నులేమి సక్కన ఉయ్యాలో
పక్కలేమి సక్కన ఉయ్యాలో
కొమ్ములేమిసక్కన ఉయ్యాలో
రవికెగా కావాలి ఉయ్యాలో
రవికె లుంగడాను ఉయ్యాలో

మురికి తోలుకుసీత ఉయ్యాలో
రత్నాలు దాసిన ఉయ్యాలో
వట్టితోలుకు సీత ఉయ్యాలో
పగడాలు దాపిన ఉయ్యాలో
పచ్చితోలుకుసీత ఉయ్యాలో

ఏలభ్రమిస్తివే ఉయ్యాలో
రవికెలుండగ సీత ఉయ్యాలో
ఎలాభ్రమిస్తితివే ఉయ్యాలో
రవికేలుండగ ఉయ్యాలో
ఎలాభ్రమిస్తివే ఉయ్యాలో

## శ్రీరామపట్టాభిషేకం

శ్రీరామచంద్రుడూ ఉయ్యాలో
అయోధ్య పట్నాన ఉయ్యాలో
పట్టాభిషేకము ఉయ్యాలో
యుద్ధాన సాయము ఉయ్యాలో
కపివీరులకును ఉయ్యాలో
మనసారవిందు ఉయ్యాలో
కపివీరులెల్ల ఉయ్యాలో
కూర్చుండి భోజనము ఉయ్యాలో
ఒకకోతి పులుసుతో ఉయ్యాలో
తీసుకొని చేతిలో ఉయ్యాలో
ఆముక్క గజమెత్తు ఉయ్యాలో
అదిగని ఓకోతి ఉయ్యాలో
ఎగిరెనాతనికంటె ఉయ్యాలో
ఎగురగా అల్లరి ఉయ్యాలో
సుగ్రీవుడెగిరెను ఉయ్యాలో
అంతరాముడురాగ ఉయ్యాలో
ఎంతటి ఘనులైన ఉయ్యాలో
ఎవరి స్వభావము ఉయ్యాలో

సీతతోకూడి ఉయ్యాలో
ఆనందమొప్ప ఉయ్యాలో
వైభవముసాగించె ఉయ్యాలో
ఒనరించి నట్టి ఉయ్యాలో
రాక్షసవీరులకు ఉయ్యాలో
భోజనము పెట్టించె ఉయ్యాలో
చక్కగా ఒకబంతి ఉయ్యాలో
చేసిరపుడు అంత ఉయ్యాలో
ఒక చేమగడ్డ ఉయ్యాలో
గట్టిగానొక్కెను ఉయ్యాలో
అల్లంత ఎగిరె ఉయ్యాలో
అంతకన్న ఎత్తు ఉయ్యాలో
ఎగిరెనింకకోతి ఉయ్యాలో
ఎక్కువా ఆయెను ఉయ్యాలో
సూర్యమండలమంత ఉయ్యాలో
అల్లరి అణిగె ఉయ్యాలో
ఎంతవారైన ఉయ్యాలో
వారు మరువనులేరు ఉయ్యాలో

ఉత్తముని పేరేమి ఉయ్యాలో
సత్యపురుషుల గన్న ఉయ్యాలో
ఉత్తముడు దశరధుడు ఉయ్యాలో
ఇల్లాళ్ళు ముగ్గురు ఉయ్యాలో
పిల్లలు నల్గురు ఉయ్యాలో
సత్య పురుషునిగన్న ఉయ్యాలో
శ్రీరామజయరామ ఉయ్యాలో
జగతిపై రామయ్య ఉయ్యాలో
సత్యమ్ములోకాన ఉయ్యాలో
తల్లిదండ్రులమాట ఉయ్యాలో
సీతామహాదేవి ఉయ్యాలో
మాతల్లి వెలసింది ఉయ్యాలో
అయోధ్యరామయ్య ఉయ్యాలో
వాలుగన్నుల సీత ఉయ్యాలో
వారిద్దరూ కూడి ఉయ్యాలో
సీతమ్మ రామయ్య ఉయ్యాలో
పారిజాతపూలు ఉయ్యాలో
సీతపుట్టగనేల ఉయ్యాలో
లంకకు విభీషణుడు ఉయ్యాలో
ఏడు ఏడు ఏండ్లు ఉయ్యాలో
ఎట్లుంటివి సీత ఉయ్యాలో
లక్ష్మయ్య నామరిది ఉయ్యాలో
దండలు దండాలు ఉయ్యాలో
దయలేద మముచూడ ఉయ్యాలో

ఊరు పేరేమి ఉయ్యాలో
సాధువు పేరేమి ఉయ్యాలో
ఊరు అయోధ్య ఉయ్యాలో
ఈ దశరధునకు ఉయ్యాలో
పేరుగలవారు ఉయ్యాలో
సాధ్వి కౌసల్య ఉయ్యాలో
శృంగారరామ ఉయ్యాలో
జన్మించినాడు ఉయ్యాలో
స్థాపించినాడు ఉయ్యాలో
చెల్లించినాడు ఉయ్యాలో
సృష్టిలోపలను ఉయ్యాలో
మహనీయురాలు ఉయ్యాలో
అన్నయ్యమాకు ఉయ్యాలో
వదినెమ్మ మాకు ఉయ్యాలో
వనము కేగినారు ఉయ్యాలో
దారి కదిలితే ఉయ్యాలో
పలవరించినవి ఉయ్యాలో
లంకచెడనేల ఉయ్యాలో
రాజుగానేల ఉయ్యాలో
పదునాలుగేండ్లు ఉయ్యాలో
నట్టడవిలోన ఉయ్యాలో
రక్షిస్తువుండగా ఉయ్యాలో
దశరథరామ ఉయ్యాలో
దాక్షిణ్యధామ ఉయ్యాలో

కస్తూరి కాలువలో చందమామ
రావెగొల్లభామ చందమామ

కృష్ణుడే ఎదురాయె చందమామ
లక్షవరహాలిస్త చందమామ

నేనురాను స్వామి చందమామ మాఅత్త తిడ్తది చందమామ
మీఅత్తతిట్టకుండ చందమామ మాట రాకుండచందమామ
నా ముద్దుటుంగరము చందమామ నీకుయిస్తారావె చందమామ
ముసిముసి నవ్వుల్తో చందమామ ఊరిబయట కుపాయె చందమామ
అక్కడినుండి కృష్ణుడు చందమామ యింటికే వచ్చెను చందమామ
ఆకలై కృష్ణుడు చందమామ అమ్మజాడలకెగె చందమామ
కాళ్ళకూనీళ్ళిచ్చి చందమామ కలియబారజూసె చందమామ
చేతలకు నీళ్లిచ్చి చందమామ తేరిపారజూసె చందమామ
నీచేతి ఉంగరం చందమామ ఏదిరాకృష్ణయ్య చందమామ
పాలుపిండాబొతె చందమామ పాలల్లోపడనేమొ చందమామ
పట్టుబట్టలుతెచ్చి చందమామ పాలుపడబోసె చందమామ
యిండ్లలేదుర కృష్ణ చందమామ మాయదారి కృష్ణ చందమామ
పెరుగులమ్మబోతే చందమామ పెరుగుల్లో పడనేమొ చందమామ
పెరుగుదుత్తలు తెచ్చి చందమామ పెరుగంత పడబోసి చందమామ
యిండ్ల లేదుర కృష్ణ ఉయ్యాలో మాయదారి కృష్ణ చందమామ
చల్లచెయ్యబోతె చందమామ చల్లల్లో పడేనేమొ చందమామ
సన్న బట్టలు తెచ్చి చందమామ చల్లవడియబోసె చందమామ
ఇండ్లలేదుర కృష్ణ చందమామ మాయదారి కృష్ణ చందమామ
వెన్నదీయబోతె చందమామ వెన్నలోపడెనేమో చందమామ
వెండిగిన్నెలుతెచ్చి చందమామ వెన్నెలో వెతికిరి చందమామ
వెన్నలో లేదురా చందమామ మాయదారికృష్ణ చందమామ
సేల్లాలుతుక బోతె చందమామ చెర్లల్లబడెనేమొ చందమామ
ఇండ్ల లేదుర కృష్ణ చందమామ మాయదారి కృష్ణ చందమామ
బట్టలుతుకాబోతే చందమామ బావిలోపడెనేమొ చందమామ
బావుల్లోనీళ్ళన్నీ చందమామ బందుకేపోయించె చందమామ
ఇండ్లలేదుర కృష్ణ చందమామ మాయదారికృష్ణ చందమామ
ఏడుపిడకలు తెచ్చి చందమామ బండకాలపెట్టి చందమామ

బండమీద గొల్లదాన్ని చందమామ నిలుచుండపెట్టి చందమామ
కాళ్ళకు బొబ్బలు చందమామ నెత్తికిమంటలు చందమామ
చెప్పురాకృష్ణయ్య చందమామ నేను తాళలేను చందమామ
నవ్వుతూ కృష్ణయ్య చందమామ నాతిని కాపాడె చందమామ

మామిడివనమందు భామలు మల్లెలవనమందు భామలు
చేమంతి వనమందు భామలు చెలిమితోడి చేరి భామలు
చీరలు విడనాడి భామలు రవికేలు విడనాడి భామలు
కురులువిడనాడి భామలు కూడిదూకినారు భామలు
ఆకాశమార్గమున కృష్ణుడు అందెవచ్చినారు కృష్ణుడు
చలువ చీరలన్నీ కృష్ణుడు చంకపెట్టినాడు కృష్ణుడు
మడత చీరలన్నీ కృష్ణుడు మడతలేసినాడు కృష్ణుడు
కోటికొక్క చీర కృష్ణుడు కొమ్మకు తగిలించే కృష్ణుడు
కోటికొక్క రవికె కృష్ణుడు కొమ్మకు తగిలించే కృష్ణుడు
స్నానమాడినారు భామలు ఒడ్డుకొచ్చినారు భామలు
చీరలు ఏవక్కామనవి రవికెలు ఏవక్కా మనవి
అగ్నిదేవుడొచ్చెనేమో చెల్లె అందుకపోయేనేమొచెల్లె
అగ్నిదేవుడు రాలేదు అక్క అందుక పోలేదు అక్కా
సుడిగాలొచ్చెనేమొ చెల్లె చుట్టుక పోయె నేమొచెల్లె
సుడిగాలిరాలేదు అక్కా చుట్టుకపోలేదే అక్క
వానదేవుడొచ్చెనేమొ చెల్లె వరదకు పోయేనేమొ
వానదేవుడు రాలేదే అక్క వరదకు పోలేదే అక్క
టేకుటాకులన్నీ భామలు తెరలు కట్టినారు భామలు
మెతాకాకులన్నీ భామలు మొలను చుట్టినారు భామలు
పాలకులన్నీ భామలు పరిటెలేసినారు భామలు
అటుచూసిటుచూసిభామలు పొన్నాృమానుచూసే భామలు

| | |
|---|---|
| పొన్నచెట్టుమీద కృష్ణుడు | పొందుగకూర్చుండే |
| పాలుపెరుగుతాగి కృష్ణా | మదము వచ్చినాదా కృష్ణా! |
| చీరలు ఇవ్వవురా కృష్ణా | మారవికలు ఇవ్వవురా కృష్ణా! |
| దండము పెడ్తేనే భామా | చీరలు ఇస్తానే భామా! |
| ఒంటిచేత దండంబు కృష్ణా | పెడ్తారా కృష్ణా |
| ఒంటిచేత దండంబు భామా | ఒప్పదు నామనసు భామా! |
| రెండు చేతుల దండంబు కృష్ణా | పెడ్తారా కృష్ణా |
| ఏమివన్నెచీరా భామ | ఏమివన్నె రవికె భామా! |
| చలువచీరెనాది కృష్ణ | సన్నపోత రవికె కృష్ణ! |
| ఏమివన్నెచీర భామా | ఏమి వన్నెరవికె భామా! |
| అద్దిన పూల చీరె కృష్ణ! | అద్దాలపోతరవికె కృష్ణ! |
| అందరి చీరెలు కృష్ణుడు | అందరికి ఇచ్చె |
| నవ్వుతూ వెళ్లెను కృష్ణుడు | నగరు లోపలికి |

పారిజాతమ్మును పసిడివలె పట్టుక నారదుడు తాదెచ్చెనుకోల్
నాకలోకము నుండి నారదుడు తాదెచ్చెను కోల్
కృష్ణుడు రుక్మిణి రచ్చలో కూర్చుండగా నారదామునితెచ్చెను కోల్
కంకణాల రుక్మిణి దేవి కోల్ వంగి దండము పెట్టెను కోల్
వాడిన ఈ పువ్వు వాసనలు కోల్ పోవమ్మ విరజాక్షివినవమ్మా కోల్
ఎవరిమేడల్లో ఈపువ్వువున్న మేడంత బంగారమూ మేడల్లు బంగారమూ!
ఈ పువ్వు ఎవ్వరి ఇళ్ళల్లో ఉంటేను ఇళ్ళెల్ల బంగారము వారి ఇల్లంత బంగారము!
రుక్మిణికి పూవిచ్చి నారదాముని వెళ్ళి సత్యభామకు తెల్పెను
స్వర్గలోకం వెళ్ళి పారిజాతపు పూవు నీకంటునేను తెస్తిని వారి ఇల్లంత బంగారము
నీకని నేనిస్తె రుక్మిణికి నీలవర్ణుడు ఇచ్చెను రుక్మిణికి ఇప్పించెను
పట్టుచీరలు విడిచి వెల్లచీరలు కట్టి వెల్లసొమ్ములు పెట్టనూ కోల్
ముత్యాల దాపిన చేరుచుక్కబొట్టు సత్యభామ ఝల్లున తాసివేసే

పగడాలు దాపిన చేరుచుక్కబొట్టు ఝల్లున తీసివేసే ఎవర్ని ఇళ్ళకు
ఎవర్నిరానీయక నిండముసుగు పెట్టెను ఒరిగి ముసుగు పెట్టెను
బందునున్న తలుపు బంధించి నట్లుండె ఝుల్లు నెవ్వరు తీసిరి
మందపాలుతాగిన మాయగొల్లవాడు ఝల్లున తీసివేసె
మంచి బంగారమ్మ ఆయిళ్ళ ఉండగ మాయింటి కేలస్తివి
ఆ పూవు సంగతి ఆలకించుమెహంస అంతా నేను చెప్పెద
సర్గలోకం వెళ్ళి పారిజాతపు చెట్టె తెచ్చినీకిత్తు ననెను
పదివేల దండములు నీకు పెడుదుస్వామి నాతప్పు మన్నించు

---

తంగేడు చెట్టుకింద ఉయ్యాలో
లింగకు నీళ్ళుపోసి ఉయ్యాలో
పాపకు నీళ్ళుపోసి ఉయ్యాలో
ఎవరి కీఇత్తునే ఉయ్యాలో
కాపోళ్ళకిస్త ఉయ్యాలో
కాపోళ్ళ పనులు ఉయ్యాలో
కోమటోళ్ళకిస్త ఉయ్యాలో
పోతావాఓలింగ ఉయ్యాలో
కోమటోళ్ళ పన్లు ఉయ్యాలో
బావనోళ్ళకిస్త ఉయ్యాల
బామళ్ళ వంటిల్లు ఉయ్యాలో
ఇక ఎవరికిత్తునే ఉయ్యాలో
గౌడళ్ళకిస్త ఉయ్యాలో
గౌడ్లోళ్ళకల్లు ఉయ్యాలో
ఇక ఎవరికిత్తునే ఉయ్యాలో
గొల్లోళ్ళకిస్త ఉయ్యాలో
గొల్లోళ్ళపాలు ఉయ్యాలో

లింగపుట్టినాది ఉయ్యాలో
నీలంగితొడిగి ఉయ్యాలో నీలి+అంగి
పట్టంగి తొడిగి ఉయ్యాలో పట్టు+అంగి
ఈ చిన్ని లింగనుయ్యాలో
పోతావువా? లింగ ఉయ్యాలో
నాకు చెయ్యిరాదు ఉయ్యాలో
పోతవా ఓలింగ ఉయ్యాలో
నాచిన్ని లింగ ఉయ్యాలో
నాకు చెయ్యిరావు ఉయ్యాలో
పోతావా ఓలింగ ఉయ్యాలో
నాకు చెయ్యిరావు ఉయ్యాలో
ఈ చిన్న లింగను ఉయ్యాలో
పోతవాఓలింగ ఉయ్యాలో
నాకుతీయరాదు ఉయ్యాలో
ఈ చిన్న లింగను ఉయ్యాలో
పోతావా ఓలింగ ఉయ్యాలో
నాకు అమ్మరాదు ఉయ్యాలో

ఇగెవరికిత్తునే ఉయ్యాలో
కురువోళ్ళకిస్త ఉయ్యాలో
కురుమోళ్ళ వుండినే ఉయ్యాలో
ఇగెవరికిత్తునే ఉయ్యాలో
చాకలోళ్ళకిస్త ఉయ్యాలో
చాకలోళ్ళబట్టలు ఉయ్యాలో
మంగలోళ్ళ కిస్త ఉయ్యాలో
మంగలోళ్ళకత్తి ఉయ్యాలో
ఇగెవరికిత్తునే ఉయ్యాలో
బొందిలోళ్ళకిస్త ఉయ్యాలో
బొందిలోళ్ళబాస ఉయ్యాలో
ఇగెవరికిత్తునే ఉయ్యాలో
ఆ చిన్ని లింగకు ఉయ్యాలో
తల్లి మొఖంపిల్ల ఉయ్యాలో
ఏడేడు వాడలే ఉయ్యాలో
నా తల్లి లింగమ్మ ఉయ్యాలో
నాతల్లి లింగమ్మ ఉయ్యాలో
మాయమ్మ కన్నాది ఉయ్యాలో
సాదుకోండి తల్లి ఉయ్యాలో
తల్లికి కీడను ఉయ్యాలో
వలవల లింగమ్మ ఉయ్యాలో
వాడవాడలైన ఉయ్యాలో
కలికి చిలుకలార ఉయ్యాలో
చెట్టుకిందనేను ఉయ్యాలో
పచ్చని చెట్టుకింద ఉయ్యాలో
తల్లేడు గంగలు ఉయ్యాలో
రుద్రాక్షపూలు ఉయ్యాలో

ఈచిన్నలింగను ఉయ్యాలో
పోతవా ఓలింగ ఉయ్యాలో
నాకు చీరరాదుఉయ్యాలో
ఈ చిన్నలింగనుయ్యాలో
పోతావాఓలింగ ఉయ్యాలో
నాకుతకరాదు ఉయ్యాలో
పోతావాఓలింగ ఉయ్యాలో
నాకునూరరాదు ఉయ్యాలో
ఈ చిన్న లింగను ఉయ్యాలో
పోతవా ఓలింగ ఉయ్యాలో
నాకురాదు తల్లి ఉయ్యాలో
ఈచిన్న లింగను ఉయ్యాలో
వడిబియ్యం కట్టి ఉయ్యాలో
పిల్లమొఖం తల్లి ఉయ్యాలో
లింగతిరుగ పట్టె ఉయ్యాలో
పిల్లికూనవోలె ఉయ్యాలో
పిల్లికూనలనా ఉయ్యాలో
మీవద్దకొచ్చెనా ఉయ్యాలో
చక్కని లింగను ఉయ్యాలో
తండ్రికి కీడను ఉయ్యాలో
ఓలపోసుకుంటు ఉయ్యాలో
తల్లితిరుగుతాదమ్మ ఉయ్యాలో
మీరు ఉన్నారమ్మా ఉయ్యాలో
చెలిమిపట్టినాను ఉయ్యాలో
పాలోడిగట్టి ఉయ్యాలో
పిల్లేడు గంగలు ఉయ్యాలో
వాళ్ళు తెచ్చినారు ఉయ్యాలో

చక్కనిగౌరమ్మ ఉయ్యాలో
చక్కటి కుడికలు ఉయ్యాలో
చక్కటికుడకలు ఉయ్యాలో
గౌరమ్మ నైతేనే ఉయ్యాలో
నిండు అమాసనాడు ఉయ్యాలో
గౌరమ్మనైతినే ఉయ్యాలో
చేతనూ పట్టుక ఉయ్యాలో
గంగమ్మ గౌరమ్మ ఉయ్యాలో
తల్లేడు గంగల్లో ఉయ్యాలో
మునిగెనే ఆతల్లి ఉయ్యాలో

చందమామనుబోలు ఉయ్యాలో
చక్కటి రవికెలు ఉయ్యాలో
సన్నపు రవికెలు ఉయ్యాలో
ఆమాసనాడు ఉయ్యాలో
గౌరమ్మ పుట్టెనా ఉయ్యాలో
లింగమ్మ నైతినే ఉయ్యాలో
పోతావుంటి తల్లి ఉయ్యాలో
గంగేటి ఒడ్డున ఉయ్యాలో
పిల్లేడు గంగలో ఉయ్యాలో
లింగనెత్తుకోని ఉయ్యాలో

చెట్టులకెల్ల ఉయ్యాలో
చెట్టులకెల్ల ఉయ్యాలో
ఆకుల్లకెల్ల ఉయ్యాలో
ఆకులకెల్ల ఉయ్యాలో
పూవులకెల్ల ఉయ్యాలో
పూవులకెల్ల ఉయ్యాలో
కాయల్లోకెల్ల ఉయ్యాలో
కాయల్లోకెల్ల ఉయ్యాలో
పంటలోకెల్ల ఉయ్యాలో
పంటల్లోకెల్ల ఉయ్యాలో

ఏ చెట్టుమంచిది ఉయ్యాలో
తులసిచెట్టు మేలు ఉయ్యాలో
ఏఆకు మంచిది ఉయ్యాలో
తమలపాకుమంచిది ఉయ్యాలో
ఏపూవు మంచిది ఉయ్యాలో
మల్లెపువ్వుమంచిది ఉయ్యాలో
ఏకాయమంచిది ఉయ్యాలో
టెంకాయ మంచిది ఉయ్యాలో
ఏపంట మంచిది ఉయ్యాలో
వరిపంట మంచిది ఉయ్యాలో

కట్టకింద రెండు ఉయ్యాలో
గాలివానలొచ్చె ఉయ్యాలో
కొమ్మలకు మాయమ్మ ఉయ్యాలో
మొక్కిన చేతులే ఉయ్యాలో

కరివేపాకు చెట్లు ఉయ్యాలో
కొమ్మలూ వేలాడే ఉయ్యాలో
చెయ్యెత్తి మొక్కె ఉయ్యాలో
మొగిలిపూ రేకులు ఉయ్యాలో

వంగిననడుములే ఉయ్యాలో
బావమరుదులు కూడి ఉయ్యాలో
బావిలో ఉన్నది ఉయ్యాలో
బిందెలో ఉన్నది ఉయ్యాలో
శావలో ఉన్నది ఉయ్యాలో
పూవులో ఉన్నది ఉయ్యాలో
దానిమీద పండేటి ఉయ్యాలో
జాణగౌరీదేవి ఉయ్యాలో
కొబ్బరి తిన్నారు ఉయ్యాలో
కొబ్బరికుడకులు తెచ్చి
కొట్టినాలేవదే ఉయ్యాలో
గులాప్పూలుతెచ్చి ఉయ్యాలో
గుద్దినా లేవదు ఉయ్యాలో
మల్లెపూలుతెచ్చి ఉయ్యాలో
చల్లినాలేవదే ఉయ్యాలో

తూగుటుయ్యాలలూ ఉయ్యాలో
బావితవ్వించిరీ ఉయ్యాలో
బంగారు బిందె ఉయ్యాలో
వీరన్న శావ ఉయ్యాలో
చామంతిపువ్వు ఉయ్యాలో
నాచిన్ని మంచమ్మ ఉయ్యాలో
జాణలెవరమ్మా ఉయ్యాలో
రాజు చందప్ప ఉయ్యాలో
మంచమెక్కి పన్నరూ ఉయ్యాలో
ఉయ్యాలో కొట్టి లేపుండమ్మ ఉయ్యాలో
కోమటోరిబాల ఉయ్యాలో
గుద్దిలేపుండమ్మ ఉయ్యాలో
గుణవంతుని బిడ్డ ఉయ్యాలో
మళ్ళి లేపుండమ్మ ఉయ్యాలో
సరస్వతీదేవి ఉయ్యాలో

కట్టమీద రెండు ఉయ్యాలో
గాలివానలొచ్చి ఉయ్యాలో
కొమ్మలకు ముత్యాలు ఉయ్యాలో
శేర్లకు మాతల్లి ఉయ్యాలో
మొక్కిన చేతులు ఉయ్యాలో
వంగిన నడుములు ఉయ్యాలో
సిరిజాదంగట్టి ఉయ్యాలో
టింగటి చెడగొట్టి ఉయ్యాలో
తోటకు పేటకు ఉయ్యాలో
కొనుక్కొచ్చిన కొడుక్కి ఉయ్యాలో
ఇంటాడిబిడ్డకు ఉయ్యాలో

కలివేపచెట్టు లుయ్యాలో
కొమ్మలు వేలాడి ఉయ్యాలో
శేర్లువేలాడే ఉయ్యాలో
చెయ్యెత్తి మొక్కె ఉయ్యాలో
మొగిలి రేకులు ఉయ్యాలో
టింగటీల బోలు ఉయ్యాలో
తోటకట్టించె ఉయ్యాలో
సిరిజాదమాడె ఉయ్యాలో
ఎంతదూరం ఉయ్యాలో
ఎంతకోపం ఉయ్యాలో
ఎంతిగురం తల్లి ఉయ్యాలో

పోకమోలుమీద ఉయ్యాలో పొందె రామచిలుక ఉయ్యాలో
రాయిమోసిన బిందె ఉయ్యాలో రట్టడి బిందె ఉయ్యాలో
దొడుదొడ్డు ముత్యాలు ఉయ్యాలో సల్లిన బిందె ఉయ్యాలో
సన్న సన్న ముత్యాలు ఉయ్యాలో సల్లిన బిందె ఉయ్యాలో
దోసెడు పువ్వులు ఉయ్యాలో దులిపిన బింద ఉయ్యాలో

నీరాటి సందున ఉయ్యాలో నిమ్మసెట్టుమొలిసింది ఉయ్యాలో
నిమ్మంటె మెలసింది ఉయ్యాలో నిలువని వానలు ఉయ్యాలో
ఆకంటు పెట్టింది ఉయ్యాలో అత్తరు వాసనలు ఉయ్యాలో
మొగ్గంటు పెట్టింది ఉయ్యాలో మొగలిపువు వాసనలు ఉయ్యాలో
పువ్వంటు పూసింది ఉయ్యాలో బుక్కపొడివాసనలు ఉయ్యాలో
పిందంటు పెట్టింది ఉయ్యాలో బిందే చెక్కనం ఉయ్యాలో
కాయంటు కాసింది ఉయ్యాలో కడువా చెక్కనం ఉయ్యాలో
పండంటు పండింది ఉయ్యాలో పన్నెండు రుచులు ఉయ్యాలో
ఆపండు తెప్పించి ఉయ్యాలో చిక్కములోపెట్టి ఉయ్యాలో
బోనగిరి అంగట్ల ఉయ్యాలో బొడ్డేవేయించి ఉయ్యాలో
సిద్ధిపేటంగట్ల ఉయ్యాలో సీలాలేయించే ఉయ్యాలో
ఇదిమా అక్కకు ఉయ్యాలో ఇచ్చిరండయ్య ఉయ్యాలో
ఇచ్చివస్తంగాని ఉయ్యాలో ఇల్లెరుగమమ్మ ఉయ్యాలో
పోయివస్తంగాని ఉయ్యాలో పొయ్యెరుగమమ్మ ఉయ్యాలో
పోంగ వారిల్లు ఉయ్యాలో పొన్నచెట్లున్నాయి ఉయ్యాలో
రాంగవారిల్లు ఉయ్యాలో లక్కమేడల్లు ఉయ్యాలో
దూరాన వారిల్లు ఉయ్యాలో చుట్టూ దూలాలుఉయ్యాలో
పందిట్ల మాబావ ఉయ్యాలో పద్యాలు చెప్పు ఉయ్యాలో
అరుగుమీద మాఅక్క ఉయ్యాలో అచ్చనాలాడు ఉయ్యాలో
తోడిమెలేనిపండిచ్చి ఉయ్యాలో తొడమీదవాలె ఉయ్యాలో

ఇంతచక్కటి పండు ఉయ్యాలో
ఎవరుపంపిరమ్మ ఉయ్యాలో
నాతోడపుట్టింది ఉయ్యాలో
నన్నేపోలింది ఉయ్యాలో

## ఉయ్యాలపాట

చిక్కుడు ఆకుల్ల ఉయ్యాలో
సద్దులు కట్టుకొని ఉయ్యాలో
(సిరిపురం)సీతేరు నేనుబోతి
ఉయ్యాలో చుట్టాలచూడ ఉయ్యాలో
అక్కడెవరున్నారె ఉయ్యాలో
అంభోయాతాక్షి ఉయ్యాలో
మా అన్నదమ్ములు ఉయ్యాలో
మాకును మావాళ్ళు ఉయ్యాలో
మముగన్నతండ్రికి ఉయ్యాలో
బావలు మరుదులు ఉయ్యాలో
బావమరుదులుకూడి ఉయ్యాలో
బావితోడించిరి ఉయ్యాలో
బావిలో ఉన్నాది ఉయ్యాలో
బంగారు బిందె ఉయ్యాలో
బిందెలో ఉన్నాది ఉయ్యాలో
వీరన్నశావ ఉయ్యాలో
శావలో ఉన్నాది ఉయ్యాలో
సన్నపుమంచము ఉయ్యాలో
దానిమీద పడుకున్నా ఉయ్యాలో
జాణపెద్దవదినె ఉయ్యాలో
కొబ్బరితిన్నాది ఉయ్యాలో
దబ్బున పన్నాది ఉయ్యాలో
కొబ్బరీ కుడకల్లా ఉయ్యాలో
కొట్టిలేపరయ్యా ఉయ్యాలో
కొట్టినలేవదే ఉయ్యాలో
కోమటోరిబిడ్డ ఉయ్యాలో
సన్నాసన్నా ముత్యాలు ఉయ్యాలో
చల్లిలేపుండ్రి ఉయ్యాలో
దొడ్డదొడ్డు ముత్యాలు ఉయ్యాలో
దొలిపిలేపుండ్రి ఉయ్యాలో

పచ్చిమిరపచెట్టు ఉయ్యాలో
వృక్షమైపుట్టి ఉయ్యాలో
వృక్షములో మాయన్న ఉయ్యాలో
రాజులై పుట్టె ఉయ్యాలో
రాజుల భార్యలు ఉయ్యాలో
రబ్బరిబొమ్మలు ఉయ్యాలో
చెక్కబొమ్మలు ఉయ్యాలో
పెద్దన్నయింటిని ఉయ్యాలో
ఇస్తానని పెద్దన్న ఉయ్యాలో
రచ్చలు దిగివచ్చె ఉయ్యాలో

ఇవ్వనని పెద్దవదినె ఉయ్యాలో
ఇస్తానని నడిపన్న ఉయ్యాలో
ఇస్తానని చిన్నన్న ఉయ్యాలో
పెద్దన్నవారిట్ల ఉయ్యాలో
ఇల్లిల్లా గొట్టే ఉయ్యాలో
రచ్చలుదిగివచ్చె ఉయ్యాలో
ఇవ్వనని చెప్పె వదినె ఉయ్యాలో
పెయ్యల అంగడి ఉయ్యాలో

తమ్ముళ్ళ వంతలో కోల్
నేనుపోత కిష్టమ్మ కోల్
బావినీళ్ళ కడవ కోల్
మంచినీళ్ళమునగాలె కోల్
వంచిన వంగదు కోల్
కడవపట్టుకొని కోల్
బుడుబుడుగున మునిగి కోల్
చెలియకు లేవాది కోల్
అటుచూసి ఇటుచూసి కోల్
కట్టపొంటి పొయ్యేటి కోల్
నేనొచ్చి ఝూమాయె కోల్
కడవ పేరు చెప్పంది కోల్
కడవపేరు కస్తూరి కోల్
ఇంటిపేరు చెప్పింది కోల్
ఇంటిపేరు ఇప్ప కోల్
మారు పేరు చెప్పింది కోల్
మారుపేరు ఎలుగుమార్ల కోల్
గోత్రం చెప్పంది కోల్
కోటలో ఉన్నట్టి కోల్
అన్నాలెంతమంది కోల్
నీతోటి నల్గురు కోల్
మగువరో నీవారు కోల్

తలవంచుకోని కోల్
బావినీళ్ళకు కోల్
బంగారు కడవ కోల్
ముత్యాల కడవ కోల్
వజ్రాల కడవ కోల్
నీళ్ళకెళ్ళినాది కోల్
మోకాలు వెంటి కోల్ (బంటి)
చెయ్యెత్తి కడవ కోల్
కట్టపొంటి చూసే కోల్
అన్నయ్య ఎవరు కోల్
కడవెత్తి పొమ్మా కోల్
నేనెత్త కడవ కోల్
నాపేరు గంగమ్మ కోల్
కడవెత్తలేను కోల్
అమ్మపేరు హంస కోల్
నేనెత్త కడవ కోల్
మేనకోడలును నేను కోల్
నేనెత్తకడవ కోల్
గొంతి కోడలును కోల్
వనితరోనీకు కోల్
నీలవర్ణుడా! కోల్
మంచివారేనా కోల్

ధర్మరాజువంటి కోల్
కడవెత్తిమాధవుడు కోల్
మాయింటికొస్తావా కోల్
మావాళ్ళులేనోళ్ళు కోల్
చీరె సారెలునాకు కోల్
పత్తి చేలు వేస్తే కోల్
అప్పుడు మీరంతా కోల్
ఆణ్ణుంచి ఆ చెల్లె కోల్
అన్నరో ఓయన్న కోల్
పత్తి చేలు వేస్తె కోల్
పత్తి చేలమీద కోల్
మొలచిందో మొలవలేదో కోల్
గోధుమ్మ మొలిచింది కోల్
పజ్జొన్న మొలిచింది కోల్
కొట్టెటోళ్ళు లేక కోల్
కోయించునాయన్నా కోల్
కట్టించునాయన్న కోల్
చెరిగిటోళ్ళు లేక కోల్
చెరిగించునాయన్న కోల్
మలిచెటోళ్ళు లేక కోల్
మలిపించు నాయన్న కోల్
కోడేటోళ్ళు లేక కోల్
కోడించు నాయన్నకోల్
కొలిచేటోళ్ళు లేకకోల్
కొలిపించునాయన్న కోల్
నాలుగుపుట్లు కొలువంగ కోల్
పదిపుట్లు కొలువంగా కోలల్
వెయిపుట్లుకొలువంగా కోల్

(భర్త) మగడుమావారు కోల్
కంటనీరుతీసె కోల్
చీరపెడ్తానీకు కోల్
వారికేమిలేదు కోల్
పెట్టలేదే అన్నా కోల్
పైకివస్తారు కోల్
కట్నాలు పెడుదురూ కోల్
ఇంటికొచ్చినాది కోల్
అన్నా పెద్దన్నా కోల్
పైకి వస్తారంట కోల్
చల్లిరాంఁడ్రన్నకోల్
చూసిరాంఁడ్రన్నా కోల్
గోడకొరికింది కోల్
సామమొలిచింది కోల్ (చామబియ్యం)
కొండలయ్యి పెరిగింది కోల్
కొడుకుల్లా చేతా కోల్
కడ్రెడ్ల బంతి కోల్
చెదలెక్కిపాయె కోల్
చెల్లెండ్ల చేత కోల్
మన్నాయి పాయె కోల్
మరదళ్ళచేత కోల్
కొండలాయె రాశి కోల్
కోడళ్ళచేత కోల్
కొండలాయెరాసి కోల్
కొడుకుల్లాచేతా కోల్
నడుము చెమటెక్కె కోల్
పక్కలు చెమటెక్కె కోల్
వెన్నుచెమటెక్కె కోల్

పదివేల పెట్టెల్లో కోల్
ధనము మీకున్నా కోల్
పసుపు కుంకుమ దాన్ని కోల్
అన్నయ్యనేను కోల్
లక్షవేయిపెట్టెల్లో కోల్
ధనము మీకున్నా కోల్
లక్కపిడతల దాన్ని కోల్
అన్నయ్య నేను కోల్
నలభై పెట్టెల్లో కోల్
ధనము మీకున్నా కోల్
నల్లపూసలదాన్ని కోల్
అన్నయ్యా నేను కోల్

అడ్డకొప్పుల వాళ్ళు ఉయ్యాలో
ఇద్దరేరాళ్ళు ఉయ్యాలో
అడ్డతో అడ్డేడు ఉయ్యాలో
జొన్నలిసురంగ ఉయ్యాలో
పాటల చప్పుడుకు ఉయ్యాలో
పాపన్నలేసె ఉయ్యాలో
అమ్మపాలిమ్మని ఉయ్యాలో
అరికాళ్ళుపట్టె ఉయ్యాలో
ముంత పాలిమ్మని ఉయ్యాలో
ముడికొంగు పట్టె ఉయ్యాలో
పాలిచ్చి ముద్దిచ్చి ఉయ్యాలో
బొబ్బాలు పెట్టి ఉయ్యాలో
ఆడుకోర పాపన్న ఉయ్యాలో
వాడవాడల్లోన ఉయ్యాలో

తల్లిగారింటి దనుకు ఉయ్యాలో
పోయిరావె చిలుక ఉయ్యాలో
అమ్మయేమన్నదె ఉయ్యాలో
ఒసేరామచిలుక ఉయ్యాలో
అమ్మతనపొత్తుల ఉయ్యాలో
తినిపొమ్మనెను ఉయ్యాలో
తండ్రి ఏమన్నాడు ఉయ్యాలో
అతిరామచిలుక ఉయ్యాలో
తండ్రి తానెవచ్చి ఉయ్యాలో
చూసి పోతానన్నడుయ్యాలో
అన్న ఏమన్నాడే ఉయ్యాలో
అతిరామచిలుక ఉయ్యాలో
అడిగిన వస్తువులు ఉయ్యాలో
తెచ్చిస్తనన్నడు ఉయ్యాలో
తమ్ముడేమన్నాడు ఉయ్యాలో
అతిరామచిలుక ఉయ్యాలో
తమ్ముడు తలెముంత ఉయ్యాలో
ఇస్తాపొమ్మనె ఉయ్యాలో
వదినెపమన్నదే ఉయ్యాలో
ఓరామచిలుక ఉయ్యాలో
వదినెవంటశాలకు వచ్చి ఉయ్యాలో
తినిపొమ్మన్నదే ఉయ్యాలో

| | |
|---|---|
| మరదలేమన్నదే ఉయ్యాలో | అతిరామచిలుక ఉయ్యాలో |
| మరదలు మంచిది ఉయ్యాలో | మళ్ళి రమ్మన్నాది ఉయ్యాలో |

బంతియపూసింది బంతియకాసింది బంతియకొసలన్నీ దళ్ళకొరిగినాయి
రక్కిసముక్కెరుపే గౌరమ్మారావి పండెరుపే గౌరమ్మ
రుద్రాక్ష పూసింది రుద్రాక్ష కాసింది
రుద్రాక్ష కొసలన్ని దళ్ళకిరిగినాయి రక్కీస ముక్కెరుపే రావిపండేరుపు గౌరమ్మ
గోరెంట పూసింది గోరెంటకాసింది
గోరెంట కొసలన్ని దళ్ళకోరిగినాయి రక్కీస " " గౌరమ్మ
గన్నెరు పూసింది గన్నెరు కాసింది
గన్నేరుకొసలన్ని దళ్ళకొరిగినాయి రక్కీస " " గౌరమ్మ

| | |
|---|---|
| తెల్లగాతెల్లారె వలలో | తెల్లకోడికూసెవలలో |
| దేవితనపురుషుణ్ణి వలలో | ఏమానిలేపే వలలో |
| విష్ణులింగము లెమ్మి వలలో | యీశ్వరుడలెమ్మి వలలో |
| ప్రాణలింగము లెమ్మి వలలో | పరమాత్మలెమ్మి వలలో |
| మొగిలిబావికి వలలో | నీళ్ళోచ్చినావి వలలో |
| ముఖము కడుగ వలలో | వేళాయెలెమ్మి వలలో |
| విశ్వేశ్వరులొచ్చి వలలో | విడిదిలో దిగిరి వలలో |
| విడమీయమీకు వలలో | వేళాయెలెమ్మి వలలో |
| సోమేశ్వరులొచ్చి వలలో | సందులో దిగిరి వలలో |
| సరసమాడ నీకు వలలో | వేళాయెలెమ్మి వలలో |
| సన్నబియ్యం తెచ్చి వలలో | సంచుల్లో నింపి వలలో |
| అన్నదానముచెయ్య వలలో | వేళాయెలెమ్మి వలలో |
| కాయకూరలు తెచ్చి వలలో | గంపలోనింపి వలలో |
| శాకదానము చేయ వలలో | వేళాయెలెమ్మి వలలో |

ఆవులేగను దెచ్చి వలలో స్తంభానికి కట్టి వలలో
గోదానముచేయ వలలో వేళాయెలెమ్మి వలలో
బంగారముతెచ్చి వలలో పళ్ళెములోపోసి వలలో
సువర్ణదానముచేయ వలలో వేళాయెలెమ్మి వలలో
చిన్నారిని తెచ్చి వలలో గంపలో నింపి వలలో
కన్యదానముచేయ వలలో వేళాయెలెమ్మి వలలో

---

హిమవంతునింట పుట్టి ఉయ్యాలో హిమవంతునింట పెరిగి ఉయ్యాలో
విదియ పోయి తదియనాడుయ్యాలో కాంతలందరు కూడి ఉయ్యాలో
గన్నేరు కొమ్మలు తెచ్చి ఉయ్యాలో గౌరమ్మకు పూజలు చేసి ఉయ్యాలో
వత్తిపొత్తులు పెట్టి ఉయ్యాలో ఒడిబియ్యము పోసి ఉయ్యాలో
ఒప్పైన సద్దులు కట్టి ఉయ్యాలో ఆ శంభుని కప్పగించి ఉయ్యాలో
మాయమ్మ లక్ష్మీదేవి ఉయ్యాలో పోయిరావమ్మ ఉయ్యాలో
గౌరమ్మ అత్తవాడలకు ఉయ్యాలో పోయిరావమ్మ ఉయ్యాలో
భిక్షమెత్తిన విభునితోను ఉయ్యాలో గౌరి యిష్టమై ఉండరాదు ఉయ్యాలో
అలాగే ఉంటేమనసు ఉయ్యాలో అత్త ఆడుబిడ్డలకు ఉయ్యాలో
ఇరుగుపొరుగు ఇల్లాళ్ళకు ఉయ్యాలో నీతోకూడిన చెలికత్తెలకు ఉయ్యాలో
చీరలు కొదువ సాయనమ్మ ఉయ్యాలో సారెలు కొదువ సాయనమ్మ ఉయ్యాలో
ఇగఆరునెలలున్నది సంక్రాంతి ఉయ్యాలో పండుగనాటికి తోలుకువస్తా ఉయ్యాలో
కూర్చుండ పీటవేస్తా ఉయ్యాలో కుదుర్ల దొంతులేస్తా ఉయ్యాలో
ఆడేటి బొమ్మలిస్తా ఉయ్యాలో అపరంజి మొంటెలిస్తా ఉయ్యాలో
గంధపు గిన్నెలిస్తా ఉయ్యాలో మల్లెమొగ్గలచీరలిస్తా ఉయ్యాలో
చంద్రకావి రవికెలిస్త ఉయ్యాలో నీకు తగ్గసొమ్ములిస్తా ఉయ్యాలో
నీలాలకమ్మలిస్తా ఉయ్యాలో నిలువుటద్దమిచ్చెదనమ్మ ఉయ్యాలో
సిలెవెర్లగొలుసులిచ్చెదనమ్మ ఉయ్యాలో ఏలేటి రాజ్యాలిస్తా ఉయ్యాలో
ఎక్కేటి అందలాలిస్తా ఉయ్యాలో పట్టపుటేనుగునిస్తా ఉయ్యాలో

పదినూర్ల రూకలిస్తా ఉయ్యాలో పంచకల్యాణినిస్తా ఉయ్యాలో
మాయమ్మలక్ష్మీదేవి ఉయ్యాలో పోయిరావమ్మ ఉయ్యాలో
గౌరమ్మ అత్తవాడలకు ఉయ్యాలో పోయిరావమ్మా ఉయ్యాలో
పోయిమీఅత్తింట్లో ఉయ్యాలో బుద్ధిగలిగి ఉండు ఉయ్యాలో
ఏవరేమన్నను ఉయ్యాలో ఎదురాడబోకమ్మ ఉయ్యాలో
వీధిని నిలుచుండి ఉయ్యాలో కురులు విడువబోకమ్మ ఉయ్యాలో
నలుగురిలో నవ్వబోకు ఉయ్యాలో పదుగురిలో పకపకమనకు ఉయ్యాలో
పన్నీరు బుడ్లంపిస్తా ఉయ్యాలో పాలబిందెలంపిస్తా ఉయ్యాలో
అటువెనుక ఐదుగురు ఉయ్యాలో బోయలను అంపిస్తా ఉయ్యాలో
నల్లపట్టుచీర ఉయ్యాలో నాతిగంధంబు ఉయ్యాలో
పచ్చపట్టురవిక ఉయ్యాలో పచ్చగంధంబు ఉయ్యాలో
కొబ్బరికాయలు ఉయ్యాలో కర్జూరపండ్లు ఉయ్యాలో
పసుపు కుంకుమలు పడతి ఉయ్యాలో నీ కర్పింతు ఉయ్యాలో
చెట్టుపెట్టి నీళ్ళు ఉయ్యాలో పోసి పెంచితినమ్మ ఉయ్యాలో
కదిలెనే వారిదండు ఉయ్యాలో కడు శీఘ్రముగముందు ఉయ్యాలో
ముందరకదిలెనే ఉయ్యాలో ఆవుల మంద ఉయ్యాలో
అటువెనుక కదిలెనే ఉయ్యాలో సారె కావళ్ళు ఉయ్యాలో
మాయమ్మ లక్ష్మీదేవి ఉయ్యాలో పోయిరావమ్మ ఉయ్యాలో
గౌరమ్మ అత్తవాడలకు ఉయ్యాలో పోయిరావమ్మ ఉయ్యాలో

నిగనిగవనములో జగతిపున్నమినాడు జగతిపున్నమినాడు
చంద్రున్ని ఓడించి చెప్పతరముకానిదే గౌరమ్మ చంద్రరేఖేపాటిదే గౌరమ్మ.
ముంగివన్నెల చీర చింగులల్లాడగా గానాల పోన్నాపువ్వే గౌరమ్మ
గజ్జెల్ల ఒడ్డాణమే గౌరమ్మ "నిగనిగ గౌరమ్మ"

## వేంకటేశ్వరుని పాట

ఆకాశపట్నాన ఉయ్యాలో
ఆకాశరాజుకు ఉయ్యాలో
ఆకాశరాజుకు ఉయ్యాలో
పిల్లలు లేరైరి ఉయ్యాలో
కోటలున్నాయి కాని ఉయ్యాలో
కొడుకులు లేరైరి ఉయ్యాలో
భాగ్యమున్నదికాని ఉయ్యాలో
బాలలులేరైరి ఉయ్యాలో
నున్నని కోటలు ఉయ్యాలో
చూచినట్లుండె ఉయ్యాలో
భోజనకోటలు ఉయ్యాలో
సవ్వడిగాంచె ఉయ్యాలో
మల్లెపువు స్థంభాలు ఉయ్యాలో
మాణిక్యదీపాలు ఉయ్యాలో
రేపుమాపు వెలుగు ఉయ్యాలో
దివ్యంగ దివిటీలు ఉయ్యాలో
పచ్చని పందిరికి ఉయ్యాలో
ముత్యాల తోరణాలు ఉయ్యాలో
ముత్యాలచీపురుతో ఉయ్యాలో
ముంగిలూడిపించి ఉయ్యాలో
కస్తూరికళ్ళాపి ఉయ్యాలో
చల్లించినాడు ఉయ్యాలో
ముత్యాలముగ్గులు ఉయ్యాలో
ముంగిట వేయించె ఉయ్యాలో
పగడాల ముగ్గులు ఉయ్యాలో
పందిట వేయించె ఉయ్యాలో
వూరూరి వైష్ణవుల ఉయ్యాలో
పిలిపించినాడు ఉయ్యాలో
తనవూరి వైష్ణవుల ఉయ్యాలో
పిలిపించెతాను ఉయ్యాలో
వెండికొప్పెర్లలో ఉయ్యాలో
వేడినీళ్ళు తెప్పించే ఉయ్యాలో
పైడికొప్పెర్లలో ఉయ్యాలో
చన్నీళ్ళు తెప్పించె ఉయ్యాలో
స్వాములందరు కూడి ఉయ్యాలో
స్నానమాడినారు ఉయ్యాలో
పట్టుబట్టలు తెచ్చి ఉయ్యాలో
యిప్పించె రాజు ఉయ్యాలో
ముత్యాలపీటలు ఉయ్యాలో
ముంగిట వేయించె ఉయ్యాలో
పగడాల పీటలు ఉయ్యాలో
పందిట వేయించె ఉయ్యాలో
గంధము కస్తూరి ఉయ్యాలో
తీర్చిదిద్దినారు ఉయ్యాలో
విష్ణుపూజలైన ఉయ్యాలో
యిష్టముతో చేసె ఉయ్యాలో
తులసిపూజలైన ఉయ్యాలో
తృప్తిగాచేసె ఉయ్యాలో
పంచపక్వాన్నములు ఉయ్యాలో
పళ్ళెరంబున ఉంచె ఉయ్యాలో
వెండిగిన్నెలతోను ఉయ్యాలో
నేతులు వడ్డించె ఉయ్యాలో

పైడిగిన్నెలతోను ఉయ్యాలో
పాలువడ్డించె ఉయ్యాలో
గంగజలము తోను ఉయ్యాలో
హస్తములు కడిగె ఉయ్యాలో
పచ్చకర్పూరము ఉయ్యాలో
తాంబూలమిచ్చెను ఉయ్యాలో
వూరూరు వైష్ణవులు ఉయ్యాలో
ఉంగరాలజుట్లు ఉయ్యాలో
తనవూరి వైష్ణవులు ఉయ్యాలో
దండనేతాయతులు ఉయ్యాలో
సాష్టాంగదండము ఉయ్యాలో
పెట్టి నాడురా ఉయ్యాలో
వర్ధిల్లు వర్ధిల్లు ఉయ్యాలో
మహారాజు వర్ధిల్లు ఉయ్యాలో
కోటలున్నాయికాని ఉయ్యాలో
కొడుకులు లేరైరి ఉయ్యాలో
భాగ్యమున్నదికాని ఉయ్యాలో
బాలలు లేరైరి ఉయ్యాలో
విష్ణుపూజనేను ఉయ్యాలో
ఇష్టముతో చేస్తి ఉయ్యాలో
తులసిపూజనేను ఉయ్యాలో
తృప్తితో చేస్తిని ఉయ్యాలో
శుక్రవారమునాడు ఉయ్యాలో
చక్కనిరోజు ఉయ్యాలో
జ్యోతిషుల పిలిపించి ఉయ్యాలో
జాతకంబుజూచి ఉయ్యాలో
పద్మిని ఘడియలో ఉయ్యాలో
పద్మిని దొరికింది ఉయ్యాలో
నీయిల్లు బంగారం ఉయ్యాలో
అయితది ఓరోజు ఉయ్యాలో
విష్ణుదేవుకైతె ఉయ్యాలో
యిల్లాలు అయితది ఉయ్యాలో
మనసంత సంతోషం ఉయ్యాలో
మరిపొందెరాజు ఉయ్యాలో
పదిపుట్లశక్కర ఉయ్యాలో
పంచినాడు రాజు ఉయ్యాలో
ఆవులను భూములను ఉయ్యాలో
దానమిచ్చినా ఉయ్యాలో
పురుడు పుణ్యమంత ఉయ్యాలో
బాగుగ చేయించి ఉయ్యాలో
మాటపెరిగె చాల ఉయ్యాలో
ఆటపెరిగినది ఉయ్యాలో
చెలికత్తెల తోను ఉయ్యాలో
పూలకెళ్ళినాది ఉయ్యాలో
ఒకపూవు కోసె ఉయ్యాలో
ఒక్కపాట పాడి ఉయ్యాలో
రెండు పూలు కోసె ఉయ్యాలో
ంండుపాటలు పాడె ఉయ్యాలో
మూడు పూలు కోసె ఉయ్యాలో
మూడుపాటలు పాడె ఉయ్యాలో
నాలుగు పూలు కోసె ఉయ్యాలో
నాలుగు పాటలు పాడె ఉయ్యాలో
ఐదు పూలు కోసె ఉయ్యాలో
ఐదు పాటలు పాడె ఉయ్యాలో

ఆరు పూలు కోసె ఉయ్యాలో
ఏడు పూలు కోసె ఉయ్యాలో
ఏడుకొండలస్వామి ఉయ్యాలో
నిక్కిచూసి స్వామి ఉయ్యాలో
మెరుపుతీగెవలె ఉయ్యాలో
ఈకొండనాకేల ఉయ్యాలో
దేవలోకమేల ఉయ్యాలో
నాగలోకమేల ఉయ్యాలో
ఆమెను పెండ్లాడేటి ఉయ్యాలో
చెప్పుకునే పువ్వంట ఉయ్యాలో
పొట్లాయిపువ్వవంటి ఉయ్యాలో
బంగారు పావుకోళ్ళు ఉయ్యాలో
ఒకపాటపాడి ఉయ్యాలో
రెండవ పాట పాడి ఉయ్యాలో
మూడవ పాట పాడి ఉయ్యాలో
నాలుగవపాట పాడి ఉయ్యాలో
ఐదవ పాట పాడి ఉయ్యాలో
ఆరవ పాట పాడి ఉయ్యాలో
ఏడవ పాట పాడి ఉయ్యాలో
మర్రి మాను కింద ఉయ్యాలో
తన చేతులున్నదే ఉయ్యాలో
దేవతామరపువ్వు ఉయ్యాలో
మరువక ఆపువ్వు ఉయ్యాలో
యిది ఏమి చిత్రమే ఉయ్యాలో
దేవతామరపువ్వు ఉయ్యాలో
మల్లెపూవుతోటలుయ్యాలో
ఉల్లిపూవు తోటలు ఉయ్యాలో

ఆరు పాటలు పాడె ఉయ్యాలో
ఏడు పాటలు పాడె ఉయ్యాలో
వెంకటేశ్వర్లు ఉయ్యాలో
ఫక్కున నవ్వె ఉయ్యాలో
మెరిసెనుస్వామి ఉయ్యాలో
ఈతీర్థమేల ఉయ్యాలో
దేవకన్యలది ఉయ్యాలో
నాగకన్యలది ఉయ్యాలో
ఆస్వామెంతధన్యుడో ఉయ్యాలో
చేడేను పెండ్లాట ఉయ్యాలో
ధోవతి కట్టుకొని ఉయ్యాలో
కాళ్ళకేసుకోని ఉయ్యాలో
ఒక మెట్టు దిగె ఉయ్యాలో
రెండు మెట్లు దిగె ఉయ్యాలో
మూడు మెట్లు దిగె ఉయ్యాలో
నాలుగు మొట్లు దిగె ఉయ్యాలో
ఐదు మెట్లు దిగె ఉయ్యాలో
ఆరు మెట్లు దిగె ఉయ్యాలో
ఏడు మెట్లు దిగె ఉయ్యాలో
స్వామి నిలుచున్నాడు ఉయ్యాలో
దేవతామరపువ్వు ఉయ్యాలో
విసిరి వేసినాడు ఉయ్యాలో
మగువమీదపడె ఉయ్యాలో
దేవతామరపువ్వు ఉయ్యాలో
మనతోట లెక్కడిదె ఉయ్యాలో
మరిలేచి చూచిరి ఉయ్యాలో
ఉరుకుతు చూచిరి ఉయ్యాలో

అల్లిపూవు తోటలు ఉయ్యాలో
మఱ్ఱిమాను క్రింద ఉయ్యాలో
గొప్ప కన్నుల స్వామి ఉయ్యాలో
సిగ్గుపడి తలవంచె ఉయ్యాలో
లజ్జపడి తలవంచె ఉయ్యాలో
వచ్చింది అప్పుడే ఉయ్యాలో
కోకిలకూతలు ఉయ్యాలో
చిలుకలపలుకులైన ఉయ్యాలో
అన్నము పెట్టుమని ఉయ్యాలో
భూతవైద్యులను ఉయ్యాలో
దిష్టితీసినారు ఉయ్యాలో
మ్రొక్కుముడుపులను ఉయ్యాలో
అప్పుడు ఆస్వామి ఉయ్యాలో
కోరిన రూపాన్ని ఉయ్యాలో
లక్ష సొమ్ములు పెట్టి ఉయ్యాలో
పచ్చలకిరీట మయ్యరో ఉయ్యాలో
పట్టుపీతాంబరము ఉయ్యాలో
జలతారు రవికెను ఉయ్యాలో
పచ్చల బెత్తము ఉయ్యాలో
కోమలివీపున ఉయ్యాలో
భూమిమీదచుట్ట ఉయ్యాలో
తనరంగు బంగారు ఉయ్యాలో
సూర్యచంద్రాదులు ఉయ్యాలో
భూమి ఆకాశంబు ఉయ్యాలో
ఆకాశపట్నంబు ఉయ్యాలో
వాడవాడలోన ఉయ్యాలో
దేవరో ఎరుకతను ఉయ్యాలో

ఆడుచు చూచిరి ఉయ్యాలో
స్వామినిలుచుండెను ఉయ్యాలో
ధిక్కరించి చూసె ఉయ్యాలో
ఆపద్మిని దేవి ఉయ్యాలో
ఆ పద్మావతిదేవి ఉయ్యాలో
ఇంటికి వచ్చింది ఉయ్యాలో
కూయదాయె చెలియ ఉయ్యాలో
పలుకదాయెనమ్మ ఉయ్యాలో
అడుగదాయెనమ్మ ఉయ్యాలో
పిలిపించినారు ఉయ్యాలో
బొట్టుపెట్టినారు ఉయ్యాలో
వారు పెట్టినారు ఉయ్యాలో
ఏమనుకుంటే ఉయ్యాలో
మనసున దలచిండు ఉయ్యాలో
రక్షకుడయ్యెను ఉయ్యాలో
బుట్టగా చేసెను ఉయ్యాలో
కట్టినాది ఆమె ఉయ్యాలో
తొడిగినాది ఆమె ఉయ్యాలో
బోలుని కాజెసె ఉయ్యాలో
కొడుకు నెత్తికోని ఉయ్యాలో
నెత్తిమీద పెట్టి ఉయ్యాలో
తనువు మెరియంగ ఉయ్యాలో
సురిటీలు విసరంగ ఉయ్యాలో
ధగధగ మెరిసెను ఉయ్యాలో
చేరవచ్చినది ఉయ్యాలో
వారి మేడలోన ఉయ్యాలో
ఎరుక చెప్పెదను ఉయ్యాలో

నా ఎరుక చొప్పున ఉయ్యాలో
నా ఎరుక చొప్పున ఉయ్యాలో
అమ్మా ఓయమ్మ ఉయ్యాలో
మనవాడమీదికి ఉయ్యాలో
దేవత ఎరుక తను ఉయ్యాలో
ఎరుకకు గద్దెపీట ఉయ్యాలో
చాటలో చాటెడు ఉయ్యాలో
అప్పుడు ఎరుకత ఉయ్యాలో
కోటి దేవతలను ఉయ్యాలో
దిష్టి ముష్టి కాదు ఉయ్యాలో
గాలిధూళి కాదు ఉయ్యాలో
శ్రీనివాసుని మీద ఉయ్యాలో
కంకణాలు కట్టి ఉయ్యాలో
కూర్చున్న ఎరుకత ఉయ్యాలో
యిదిఏమిచిత్రము ఉయ్యాలో
కుర్చీపీట తెచ్చి ఉయ్యాలో
వర్ధిల్లు వర్ధిల్లు ఉయ్యాలో
మనువుకుదురగానె ఉయ్యాలో
మూడులోకాలకు ఉయ్యాలో
సింహాలు వారయ్య ఉయ్యాలో
మీకు యిష్టమైతే ఉయ్యాలో
పెండ్లి సాయిత్యము ఉయ్యాలో
కలలాంబవచ్చి ఉయ్యాలో
కూర్చుంటెపనికాదు ఉయ్యాలో
నీకుతెలియనిదేమి ఉయ్యాలో
నాగలోకమేలేటి ఉయ్యాలో
శుక్రవారమునాడు ఉయ్యాలో

శివుడు పెండ్లాడిండు ఉయ్యాలో
బ్రహ్మ పెండ్లాడిండు ఉయ్యాలో
మయిరాసతల్లి ఉయ్యాలో
ఎరుకత వచ్చింది ఉయ్యాలో
ఎరుక చేప్తాదట ఉయ్యాలో
తనకు కుర్చీ పీట ఉయ్యాలో
ముత్యాలు పోసుకు ఉయ్యాలో
దేవతల తలచింది ఉయ్యాలో
కోరి తలచింది ఉయ్యాలో
రోగంబుకాదు ఉయ్యాలో
దయ్యంబుకాదు ఉయ్యాలో
చిత్తంబు ఉన్నాది ఉయ్యాలో
కాచిఉన్నాడు స్వామి ఉయ్యాలో
మాయమైనాది ఉయ్యాలో
ఎరుకతను లేదాయె ఉయ్యాలో
కూర్చుండబెట్టి ఉయ్యాలో
వర్ధిల్లు మహారాజు ఉయ్యాలో
మాటలాడలేదు ఉయ్యాలో
మూలకారకుడు స్వామి ఉయ్యాలో
చీమలము మేమయ్య ఉయ్యాలో
మాకుయిష్టమేను ఉయ్యాలో
చేయమని చెప్పె ఉయ్యాలో
సిరిచాపవేసె ఉయ్యాలో
వేగిరంబున్నది ఉయ్యాలో
నిఖిలేశ్వరుండ ఉయ్యాలో
నాగకన్యఆమె ఉయ్యాలో
చక్కని లగ్నంబు ఉయ్యాలో

లోకమర్యాదలు ఉయ్యాలో
సంపెంగ నూనెను ఉయ్యాలో
పట్టుబట్టలైన ఉయ్యాలో
పచ్చలపతకంబు ఉయ్యాలో
తెల్లటి ఏనుగుపై ఉయ్యాలో
ఆనందమైనట్టి ఉయ్యాలో
సంతోషమైనట్టి ఉయ్యాలో
రంభ ఊర్వశి మొదలు ఉయ్యాలో
భూలోకమంతయు ఉయ్యాలో
ముత్యాలతోరణాలు ఉయ్యాలో
రాగిచెంబులోన ఉయ్యాలో
కాళ్ళు కడిగిన నీళ్ళు ఉయ్యాలో
గుఱ్ఱములు ఏనుగులు ఉయ్యాలో
కంటి రెప్పల పగిది ఉయ్యాలో
అప్పుడు వారంత ఉయ్యాలో
నాగలోకమునుంచి ఉయ్యాలో
సాష్టాంగదండము ఉయ్యాలో
కోమలికి మనువు ఉయ్యాలో
గొప్పకనులవాడు ఉయ్యాలో
దేవతలుకారయ్య ఉయ్యాలో
ఉట్టికందనివాడు ఉయ్యాలో
శుక్రవారమునాడు ఉయ్యాలో
అనుచునారదుడు ఉయ్యాలో
కూర్చుండు నారదా ఉయ్యాలో
వేగిరంపుపని అయితే ఉయ్యాలో
భూలోకమేలేటి ఉయ్యాలో
మీకు ఇష్టమైతే ఉయ్యాలో

కావించుమని చెప్పె ఉయ్యాలో
శిరసున పెట్టిరి ఉయ్యాలో
కట్టించినాడు ఉయ్యాలో
మెడలోవేసినారు ఉయ్యాలో
ఎక్కించినారు ఉయ్యాలో
స్త్రీలు బయలుదేరినారు ఉయ్యాలో
పురుషులు బయల్దేరి ఉయ్యాలో
బయల్దేరినారు ఉయ్యాలో
గద్దెకావించిరీ ఉయ్యాలో
కట్టించినారు ఉయ్యాలో
నీళ్ళు పట్టుకోని ఉయ్యాలో
శిరసున చల్లుకోని ఉయ్యాలో
ఇప్పించినారు ఉయ్యాలో
కాపాడమనెను ఉయ్యాలో
కపిలపురము చేరిరుయ్యాలో
నారదముని వచ్చె ఉయ్యాలో
పెట్టినాడు రాజు ఉయ్యాలో
ఎక్కడ చూస్తివి ఉయ్యాలో
చక్కని స్వామి ఉయ్యాలో
నరులముమేమయ్య ఉయ్యాలో
స్వర్గానికందుదుర ఉయ్యాలో
చక్కని లగ్నంబు ఉయ్యాలో
కపిలపురిచేరె ఉయ్యాలో
కూర్చుండవయ్య ఉయ్యాలో
శ్రీఘ్రంగా చెప్పు ఉయ్యాలో
భూపతిబిడ్డ ఉయ్యాలో
మాకు యిష్టమేను ఉయ్యాలో

పెళ్ళిసాయిత్యము ఉయ్యాలో
చేయించమని చెప్పె ఉయ్యాలో
మేళాలు తాళాలు ఉయ్యాలో
తెప్పించినారు ఉయ్యాలో
మంగళ స్నానము ఉయ్యాలో
చేయించినారు ఉయ్యాలో
పచ్చలకిరీటము ఉయ్యాలో
శిరసున పెట్టిరి ఉయ్యాలో
పదిపుట్ల సాంబ్రాని ఉయ్యాలో
ధూపంబు వేసిరి ఉయ్యాలో
నాట్యమాడేటివారు ఉయ్యాలో
బయల్దేరినారు ఉయ్యాలో
ఆకాశపట్నంబు ఉయ్యాలో
చేరవచ్చినారు ఉయ్యాలో
ఆకాశమెత్తుగా ఉయ్యాలో
పందిరివేయించి ఉయ్యాలో
బంగారు పళ్ళెంబు ఉయ్యాలో
చేతపట్టుకోని ఉయ్యాలో
అప్పుడు స్వామికి ఉయ్యాలో
కాళ్ళు కడిగినారు ఉయ్యాలో
ఇల్లు పావనమాయె ఉయ్యాలో
మేము పావన మైతిముయ్యాలో
ఇచ్చేటి వస్తువులు ఉయ్యాలో
అన్నిఇచ్చినారు ఉయ్యాలో
భూమిలో ఈపాట ఉయ్యాలో
ఎవరుపాడినగాని ఉయ్యాలో
పోవును పాపములు ఉయ్యాలో
వచ్చును పుణ్యంబు ఉయ్యాలో
వ్రాసినవారికి ఉయ్యాలో
కైలాసము దొరుకు ఉయ్యాలో
చదివిన వారికి ఉయ్యాలో
స్వర్గంబు వచ్చు ఉయ్యాలో
విన్నవారికైన ఉయ్యాలో
వైకుంఠము దొరుకు ఉయ్యాలో

దిగువతిరుపతి కింద ఉయ్యాలో
దివిటీల వెలుగు ఉయ్యాలో
ఎగువ తిరుపతి వద్ద ఉయ్యాలో
ఎవరింటిపెండ్లి ఉయ్యాలో
అలువేలు మంగమ్మ ఉయ్యాలో
వేంకటేశుని పెళ్ళి ఉయ్యాలో
చాపల్లో పోసిరి ఉయ్యాలో
సన్నవరి బియ్యముయ్యాలో
అవి మామంగమ్మ ఉయ్యాలో
తలువాల బియ్యముయ్యాలో
బండమీద పోసిరి ఉయ్యాలో
బహుసన్న బియ్యము ఉయ్యాలో
అద్దాలు ముత్యాలు ఉయ్యాలో
అమ్మవచ్చినారు ఉయ్యాలో
కొంటనని మంగమ్మ ఉయ్యాలో
కొంగుజాపినాది ఉయ్యాలో

వద్దని వెంకన్న ఉయ్యాలో
అలిగిపోదు మంగమ్మ ఉయ్యాలో
రట్టడి చేయకు ఉయ్యాలో
కంఠెపెడ్తాగాని ఉయ్యాలో
నీ కంఠె మావాళ్ళ ఉయ్యాలో
గొలుసుపెడ్తాగాని ఉయ్యాలో
నీ గొలుసు మావాళ్ళ ఉయ్యాలో
తీగపెడ్తాగాని ఉయ్యాలో
నీతీగమావారి ఉయ్యాలో
చీరెపెడ్తాగాని ఉయ్యాలో
నీచీరమావారి ఉయ్యాలో
ముక్కుపోగుపెడ్తా ఉయ్యాలో
నీముక్కుపోగు ఉయ్యాలో
గాజులుపెడ్తాను ఉయ్యాలో
నీగాజులు మావాళ్ళ ఉయ్యాలో
వెంకటేశుని వయ్య ఉయ్యాలో
ఎట్లునేర్చితివయ్య ఉయ్యాలో
అద్దాలు ముత్యాలుయ్యాలో
మాట్లాడే మంగ ఉయ్యాలో

గద్దరించినాడు ఉయ్యాలో
అతని పరుపెక్కె ఉయ్యాలో
రాజులు వింటారు ఉయ్యాలో
మాట్లాడే మంగ ఉయ్యాలో
కుంటవెనుకబోను ఉయ్యాలో
మాట్లాడే మంగ ఉయ్యాలో
గోడల్లపోను ఉయ్యాలో
మాట్లాడేమంగ ఉయ్యాలో
తీగెల్లపోను ఉయ్యాలో
మాట్లాడేమంగ ఉయ్యాలో
చేలల్లపోను ఉయ్యాలో
మాట్లాడే మంగ ఉయ్యాలో
ముక్కలైపోను ఉయ్యాలో
మాట్లాడుమంగ ఉయ్యాలో
గవ్వల్లోపోను ఉయ్యాలో
వేసారితినయ్య ఉయ్యాలో
ఈ వెగచాట్లు ఉయ్యాలో
అవే కొంట మంగ ఉయ్యాలో
పోట్లాడబోకు ఉయ్యాలో

కుంబవర్షముపడె ఉయ్యాలో
సాంబవరిబియ్యము ఉయ్యాలో
సన్నవరి బియ్యము ఉయ్యాలో
కుంభవర్షముకురిసె ఉయ్యాలో
కుంభవర్షము కురిసె ఉయ్యాలో
ముత్యాల తలువాలు ఉయ్యాలో
అందందు మిరుప తోట ఉయ్యాలో

సాంబవరిపండె ఉయ్యాలో
స్వామినీతలువాలు ఉయ్యాలో
సామినీ తలువాలు ఉయ్యాలో
ముత్యాలు పండె ఉయ్యాలో
పగడాలు పండె ఉయ్యాలో
పగడాల తలువాలు ఉయ్యాలో
అంగనాలబావి ఉయ్యాలో

అంగనాల బావికి ఉయ్యాలో
మొగ్గలమోటకు ఉయ్యాలో
మొగిలిపువ్వు దండకు ఉయ్యాలో
గజ్జెలకానికి ఉయ్యాలో
వెంకటేశుడు మోటగట్టే ఉయ్యాలో
వెంకటేశుడు మోటకట్టే ఉయ్యాలో
ఆతోటపూవులు ఉయ్యాలో
వెంకటేశునికి ఉయ్యాలో
అప్పుడువారికి ఉయ్యాలో

మొగ్గల మోట ఉయ్యాలో
మొగిలిపూవులదండ ఉయ్యాలో
గజ్జెలకాని ఉయ్యాలో
గంగిరెద్దులు గట్టి ఉయ్యాలో
మంగమ్మ నీళ్ళు గట్టె ఉయ్యాలో
పద్మావతి నీళ్ళు కట్టి ఉయ్యాలో
పూజకొచ్చెనమ్మ ఉయ్యాలో
మంగమ్మకు పెట్టె ఉయ్యాలో
మనస్సు నిండినది ఉయ్యాలో

పందిట్లో ఉన్నాయి ఉయ్యాలో
పగడాలు మాయింట్లో ఉయ్యాలో
వాకిట్లో ఉన్నాయి ఉయ్యాలో
వజ్రాలు మాయింట్లో ఉయ్యాలో
అనుచు పాపయ్య ఉయ్యాలో
గంపలో వడ్లన్ని ఉయ్యాలో
అదికట్టిన చీర ఉయ్యాలో
అదితొడిగిన రవిక ఉయ్యాలో
ఏతల్లి కన్నదో ఉయ్యాలో

పగడాల రాసులు ఉయ్యాలో
పత్తిగింజల్లు ఉయ్యాలో
వజ్రాల రాసులు ఉయ్యాలో
వరిగింజలుబోలు ఉయ్యాలో
ఇంటికివచ్చె ఉయ్యాలో
బంగారు వడ్లాయె ఉయ్యాలో
పట్టుచీరాయె ఉయ్యాలో
పట్టురవికాయె ఉయ్యాలో
నిన్ను పాపయ్య ఉయ్యాలో

## స్త్రీధర్మాలు

శ్రీకరంబైనట్టి ఉయ్యాలో
చెప్పబూనితినమ్మ ఉయ్యాలో
నీతితప్పగరాదు ఉయ్యాలో
శాస్త్రధర్మంబులు ఉయ్యాలో
పెద్దలు చెప్పిన ఉయ్యాలో

స్త్రీ ధర్మములు కొన్ని ఉయ్యాలో
చిత్తగించుడి మీరు ఉయ్యాలో
నిందీవరాక్షులు ఉయ్యాలో
సడలింపగారాదు ఉయ్యాలో
బుద్ధితప్పగరాదు ఉయ్యాలో

కూడదన్నపనులు ఉయ్యాలో
కోరిసేయగరాదు ఉయ్యాలో
ఎట్టివారికైన ఉయ్యాలో
పెట్టి దెప్పరాదు ఉయ్యాలో
కొంచెపు గుణాలతో ఉయ్యాలో
కుడిచిలేదనరాదు ఉయ్యాలో
పరుల వంచన చేసి ఉయ్యాలో
పరిహసింపగరాదు ఉయ్యాలో
తోటివారలతోటి ఉయ్యాలో
కూడియుండవలెను ఉయ్యాలో
కాంతలు తమలోన ఉయ్యాలో
కలహించుకోరాదు ఉయ్యాలో
పతి ఆజ్ఞలన్నిటిని ఉయ్యాలో
భక్తితో చేయవలె ఉయ్యాలో
పతిని పూజించుటే ఉయ్యాలో
పతివ్రతధర్మంబు ఉయ్యాలో
భర్త నెల్లప్పుడు ఉయ్యాలో
పరమాత్ముడని యెంచి ఉయ్యాలో
పాదపూజలు చేయు ఉయ్యాలో
పరమపావనసాధ్వి ఉయ్యాలో
భర్త మేలును కోరు ఉయ్యాలో
భాగ్యవంతురాలు ఉయ్యాలో
భర్తప్రేమనుకోరు ఉయ్యాలో
భార్యపతివ్రతయు ఉయ్యాలో
పతిభక్తియునులేక ఉయ్యాలో
పాపభీతియు లేక ఉయ్యాలో
తన సౌఖ్యమునెకోరి ఉయ్యాలో
దారిద్ర్యమును జూసి ఉయ్యాలో
పట్టువలువలుకోరి ఉయ్యాలో
బంగారమునుకోరి ఉయ్యాలో
ఏవేళ భర్తను ఉయ్యాలో
వేలమాడగరాదు ఉయ్యాలో (హేళనచేయరాదు)
వింతమాటలతోడి ఉయ్యాలో
వేసటనొందించకు ఉయ్యాలో
నగలు చాలవనుచు ఉయ్యాలో
సిగలు విప్పగవలదు ఉయ్యాలో
పెట్టుసొమ్ములకొరకు ఉయ్యాలో
పీడింపగరాదు ఉయ్యాలో
భర్తతో పోరాడి ఉయ్యాలో
బాధింపగరాదు ఉయ్యాలో
పతులకు ఎల్లపుడుయ్యాలో
వెతలు పెట్టగరాదు ఉయ్యాలో
భర్తలదూషించి ఉయ్యాలో
పాపులుకారాదు ఉయ్యాలో
పరులభాగ్యముచూసి ఉయ్యాలో
భ్రమనొందగరాదు ఉయ్యాలో
ఇతరపురుషుల చూసి ఉయ్యాలో
పతిభక్తి మరచి ఉయ్యాలో
ఉన్నంతకాపురం ఉయ్యాలో
ఓపిచేయగవలె ఉయ్యాలో
చల్లనిమాటలు ఉయ్యాలో
సతిధర్మములు కొన్ని ఉయ్యాలో
చెప్పెను ఈరీతి ఉయ్యాలో
చెవులకు ఇంపుగా ఉయ్యాలో

నాతల్లి శాంతమ్మ ఉయ్యాలో
అత్తవారింటికి ఉయ్యాలో
అత్తమామలభక్తి ఉయ్యాలో
భర్తదైవంబని ఉయ్యాలో
వారినిసేవించిన ఉయ్యాలో
వారిపైనాప్రేమ ఉయ్యాలో
పేదరికమునకు ఉయ్యాలో
కలిగియున్నంతలో ఉయ్యాలో
ఇరుగుపొరుగిండ్లకు ఉయ్యాలో
అందువల్లనీకు ఉయ్యాలో
అపకీర్తికంటెను ఉయ్యాలో
పణతిచక్కదనము ఉయ్యాలో
తనచక్కదనమును ఉయ్యాలో
సాధుసత్పురుషులు ఉయ్యాలో
అన్న పానాదులతో ఉయ్యాలో
మాటమన్ననలేక ఉయ్యాలో
మాట జారిన వెనుక ఉయ్యాలో
అందుకే ముందుగ ఉయ్యాలో
ఏది చేసినగాని ఉయ్యాలో ఏది
వెనుక ముందునకు ఉయ్యాలో
చేసేటి పనులందు ఉయ్యాలో
ప్రాణాలుపోయిన ఉయ్యాలో
సత్యంబు చేతనే ఉయ్యాలో
మానినీలకు జూడ ఉయ్యాలో
మంచికీర్తి బ్రతుకు ఉయ్యాలో
అత్తవారింటికి ఉయ్యాలో
మంచిపేరుతెమ్ము ఉయ్యాలో

నాముద్దుల పట్టి ఉయ్యాలో
ఆనందముగాపొమ్ము ఉయ్యాలో
చిత్తంబులో నిల్పు ఉయ్యాలో
భావించిపూజించు ఉయ్యాలో
వైకుంఠము వచ్చు ఉయ్యాలో
వసుదేవునిపూజ ఉయ్యాలో
బెంగపెట్టుకొనకు ఉయ్యాలో
కనిపెట్టుక తిరుగాలె ఉయ్యాలో
తిరుగపోవద్దమ్మ ఉయ్యాలో
అపకీర్తివచ్చు ఉయ్యాలో
అతివచావుమేలు ఉయ్యాలో
బైటపెట్టరాదు ఉయ్యాలో
దాచుకొనితిరుగాలె ఉయ్యాలో
సమయానికే తెంచితే ఉయ్యాలో
ఆదరించుము తల్లి ఉయ్యాలో
మంచి పేరురాదు ఉయ్యాలో
మళ్ళితిరిగి రాదు ఉయ్యాలో
ఆలోచనుండాలె ఉయ్యాలో
పోసినగాని ఉయ్యాలో
వేగిరపడవద్దు ఉయ్యాలో
చింతించిఫలమేమి ఉయ్యాలో
పలుకబొంకరాదు ఉయ్యాలో
స్వర్గానికందేరు ఉయ్యాలో
మానమేప్రాణమే ఉయ్యాలో
కొంచెమైనచాలు ఉయ్యాలో
అమ్మగారింటికి ఉయ్యాలో
మాతల్లి శాంతమ్మ ఉయ్యాలో

పోయిరావేతల్లి ఉయ్యాలో
కోడలుబిడ్డలతో ఉయ్యాలో
నిండుముత్తైదువై ఉయ్యాలో
పోయిరాశాంతమ్మ ఉయ్యాలో
కోటిసంపదగల్గి ఉయ్యాలో
నీవుండుమాతల్లి ఉయ్యాలో

సఖియలారా మీరు ఉయ్యాలో
కలుగులోపంబులు ఉయ్యాలో
విద్యనేర్పితిమంచు ఉయ్యాలో
చక్కదనమున్నదని ఉయ్యాలో
మురికి తోలుకుయింత ఉయ్యాలో
కలవారమని యేటి ఉయ్యాలో
కలిమిలేములు రెండు ఉయ్యాలో
కనుక బంగారమైన ఉయ్యాలో
మురిసిపోరాదిది ఉయ్యాలో
మగవారికెదురుగా ఉయ్యాలో
దొంగచూపుల చేత ఉయ్యాలో
మగవారివలపించ ఉయ్యాలో
తగిన వరునిచేత ఉయ్యాలో
తుచ్ఛసుఖములపైన ఉయ్యాలో
పచ్చని కాపురము ఉయ్యాలో
దొరవారలైన ఉయ్యాలో
తుచ్ఛగుణములున్న ఉయ్యాలో
భాగ్యంబుచేతనే ఉయ్యాలో
గొప్పగుణముల చేత ఉయ్యాలో
అదను గలిగినవేళ ఉయ్యాలో
మంచి సాహవాసాన ఉయ్యాలో
దయ్యపు గుణములు ఉయ్యాలో
సాధారణంబుగా ఉయ్యాలో
సరిదిద్దుకోవలెను ఉయ్యాలో
విఱ్ఱవీగగరాదు ఉయ్యాలో
నిక్కితిరుగగరాదు ఉయ్యాలో
మురిపముండగరాదు ఉయ్యాలో
గర్వంబుతగదమ్మా ఉయ్యాలో
కలవంటివేనమ్మ ఉయ్యాలో
తనువునునమ్మరాదు ఉయ్యాలో
మురికి సంసారము ఉయ్యాలో
తెగతిరుగరాదమ్మ ఉయ్యాలో
తొంగిచూడరాదు ఉయ్యాలో
సొగసులెన్నాబెట్టి ఉయ్యాలో
ధర్మబుద్ధిని వినుడి ఉయ్యాలో
ఇచ్చనిల్పుకొని ఉయ్యాలో
పాడుచేయగరాదు ఉయ్యాలో
దొరబిడ్డలైన ఉయ్యాలో
మెచ్చరు పెద్దలు ఉయ్యాలో
యోగ్యత రాదమ్మ ఉయ్యాలో
దాచియుంచినగాని ఉయ్యాలో
అన్నిబైటపడును ఉయ్యాలో
మంచిగుణముకల్గు ఉయ్యాలో
గయ్యాళివారితో ఉయ్యాలో

కానిపోనిలేని ఉయ్యాలో
పనిలేకకూర్చుండి ఉయ్యాలో
చెప్పుకొనరాదమ్మ ఉయ్యాలో
ఎవరుచూడకున్న ఉయ్యాలో
తప్పులని దండించు ఉయ్యాలో
ఇతరులనిందించి ఉయ్యాలో
కొంచెగుణమందురు ఉయ్యాలో
తలవెంద్రుకలన్ని ఉయ్యాలో
నరులుతప్పులు వెదక ఉయ్యాలో
త్రాగుబోతుతనము ఉయ్యాలో
మగవారుత్రాగిన ఉయ్యాలో
మంచిమాటలచేత ఉయ్యాలో
త్రాగుడు మొదలైన ఉయ్యాలో
తగదని చెప్పియు ఉయ్యాలో
సతులందరికిని ఉయ్యాలో
నీతిప్రవర్తనతో ఉయ్యాలో
పరమాత్మకరుణతో ఉయ్యాలో
శ్రీదేవిలోకంబు ఉయ్యాలో

కయ్యాలు నేర్పుదురు ఉయ్యాలో
పరనిందముచ్చట్లు ఉయ్యాలో
చేటువాటిల్లును ఉయ్యాలో
ఎవరువినకున్న ఉయ్యాలో
దేవుడున్నాడమ్మ ఉయ్యాలో
ఎగతాళిచేయుట ఉయ్యాలో
గొప్పతనముకాదు ఉయ్యాలో
తమతప్పులుండగా ఉయ్యాలో
పాటిగా దెన్నటికి ఉయ్యాలో
తగదమ్మస్త్రీలకు ఉయ్యాలో
మానిపించవలెనమ్మ ఉయ్యాలో
మనసుకరిగించమ్మ ఉయ్యాలో
తప్పునడతలెల్ల ఉయ్యాలో
దిద్దుకొనవలెనమ్మ ఉయ్యాలో
పతివ్రతధర్మంబు ఉయ్యాలో
ఖ్యాతికలుగునమ్మ ఉయ్యాలో
సిరులుకల్గించును ఉయ్యాలో
శీఘ్రంగజేరుదువు ఉయ్యాలో

ఆకాశమునందు వలలో
మేఘముల నడుమ వలలో
అందుగౌరమ్మ వలలో
కన్నులకింపుగా వలలో
గౌరమ్మ వెనుకనూ వలలో
పులితోలుకట్టి వలలో
కొండజంగమయ్య వలలో
భక్తులపాలించా వలలో

అల్లమేఘములు వలలో
మేలైన కాంతి వలలో
ఆనందమొప్పు వలలో
కనిపించే బాగ వలలో
గౌరీశుడు కలడు వలలో
పూనికచేపట్టి వలలో
ఖండేందుమౌళి వలలో
వచ్చెను సతిగూడి వలలో

పురాణదంపతులు వలలో
సతులారా మీరు వలలో
పతిభక్తియు మీకు వలలో
భర్తసేవలు మీకు వలలో
నాధునిపై ప్రేమ వలలో
అత్తమామలసేవ వలలో
కష్టములోర్చితే వలలో
చుట్టాల ప్రీతియే వలలో
కులాభిమానంబు వలలో
దేశాభిమానంబు వలలో
ఈసొమ్ములు మీరు వలలో
ఈసొమ్ములు పాటి వలలో
చదువులు శాస్త్రాలు వలలో
చదువుచే మీకు వలలో
పిల్లలకు మీరు వలలో
విద్యలచేమీరు వలలో
ఇల్లు వాకిలి మీరు వలలో
పరిశుభ్రమైయున్న వలలో
ప్రతినిత్యము మీరు వలలో
ఈవిధులన్నిటినీ వలలో
పూనికతో చేయండి వలలో
భక్తితోడచేయి వలలో
అనియిట్లుచెప్పి వలలో
మాయమైన దిక్కు వలలో
మల్లెలు మొల్లలు వలలో
పూలన్నీ ఏరి వలలో
బతుకమ్మలు పేర్చి వలలో

బోధించిరి యిట్లు వలలో
సద్బోధవినుడు వలలో
పచ్చల పతకంబు వలలో
బంగారు గొలుసులు వలలో
నడుముకు ఒడ్డాణం వలలో
అందెలు గజ్జెలు వలలో
కంకణచేకట్లు వలలో
పట్టాగొలుసులు వలలో
వజ్రాలకమ్మలు వలలో
కాసులదండలు వలలో
యింపుగా దాల్చండి వలలో
ఏసొమ్ములు కావు వలలో
చక్కగ నేర్వండి వలలో
సద్గుణములు కల్గువలలో
విద్యలు నేర్పండి వలలో
వృద్ధిపొందండి వలలో
యింపుగా ఉంచండి వలలో
పరమాత్మునిల్లు వలలో
పరిశుభ్రముకొరకు వలలో
ఏమారకమీరు వలలో
పుత్రులు కలిగేరు వలలో
భాగ్యంబుకలుగు వలలో
అటుమాయమైరి వలలో
మల్లెలు కురిసెను వలలో
మంకెన పువ్వులూ వలలో
దోసిట్లో నింపి వలలో
బయటన పెట్టించి వలలో

సుందరాంగులెల్ల వలలో
చుట్టునిలుచుండి వలలో
పాటలు పాడిరి వలలో
ఆటలు ఆడిరి వలలో
ఆటపాటలు చూచి వలలో
ఆనందమొంది వలలో
గౌరమ్మవరమిచ్చె వలలో
కాంతలందరికి వలలో
వరములు కొనిపోయి వలలో
వల్లభునకు జూపి వలలో
మెప్పులు పొందిరి వలలో
ఒప్పుల కుప్పలు వలలో
జయజయగౌరమ్మ వలలో
జయతు గౌరమ్మ వలలో
జయ జయ శార్వాణి వలలో
జయము పంకజపాణి వలలో

శ్రీగురుని చరణములు ఉయ్యాలో
చిత్తంబులోనిల్పి ఉయ్యాలో
సౌఖ్యంబు గనవలె ఉయ్యాలో
చక్కని మనసుతో ఉయ్యాలో
ఆధార చక్రంబున ఉయ్యాలో
ఆదిగణపతి ఉండు ఉయ్యాలో
కింకిణీ నాదంబు ఉయ్యాలో
కుంకుమ వర్ణంబు ఉయ్యాలో
చతుర్దళములుండు ఉయ్యాలో
ఆరువందల పూజ ఉయ్యాలో
వానిదాటిపోతే ఉయ్యాలో
స్వాదీష్ఠ్యానముండును ఉయ్యాలో
బ్రహ్మయు అధిపతి ఉయ్యాలో
ఆరుదళములుండు ఉయ్యాలో
ఆరువేలపూజ ఉయ్యాలో
శ్వేతవర్ణమునుండు ఉయ్యాలో
జ్ఞానశక్తి వుండు ఉయ్యాలో
విష్ణుదేవుడు కలడు ఉయ్యాలో
శ్యామలవర్ణంబు ఉయ్యాలో
వేణునాదము కలదు ఉయ్యాలో
ఆరువేలజపము ఉయ్యాలో
ఆనందమయుమూ ఉయ్యాలో
అతనిదాటిపోతె ఉయ్యాలో
అనాఘతి ఒకటుండు ఉయ్యాలో
శంకనాదము కలదు ఉయ్యాలో
అధిపతి రుద్రుడు ఉయ్యాలో
ఆరువేల జపము ఉయ్యాలో
అతని దాటిపోతే ఉయ్యాలో
కంఠస్థానమున కలదు ఉయ్యాలో
షోడశదళములు ఉయ్యాలో
ధూమ్రవర్ణముకలదు ఉయ్యాలో
మేఘనాదంబున ఉయ్యాలో
వేయిజపములాయె ఉయ్యాలో
సదాశివుడమ్మా ఉయ్యాలో

అతనిదాటిపోతె ఉయ్యాలో ఆగ్నేయము ఉయ్యాలో
రెండుదళములు కలవు ఉయ్యాలో మాణిక్యముల కాంతి ఉయ్యాలో
సరస్వతీ దేవి అధిపతికలదమ్మ ఉయ్యాలో వేయిజపములమ్మ ఉయ్యాలో
ప్రణవనాదం మ్రోగి ఉయ్యాలో అదియుదాటిపోతె ఉయ్యాలో
ఫాలభాగము కలదు ఉయ్యాలో చిత్రవర్ణమునసుండు ఉయ్యాలో
ఝుంకారనాదంబు ఉయ్యాలో వేయిజపములాయె ఉయ్యాలో
సద్గురుడు కలడమ్మ ఉయ్యాలో హరిసేవలు చేసి ఉయ్యాలో
మాయదాటవలె ఉయ్యాలో మట్టి బొమ్మలవంటి ఉయ్యాలో
మాయశరీరాలు ఉయ్యాలో చిల్లులైపోతాయి ఉయ్యాలో
జ్ఞానము తెలియవలె ఉయ్యాలో జననమరణములేని ఉయ్యాలో
పరిపూర్ణమొకటమ్మ ఉయ్యాలో పలుకలేదునాడు ఉయ్యాలో
పరగరూపముకాదు ఉయ్యాలో పెద్దలంతతెలిసి ఉయ్యాలో
దాటిపోయినారమ్మ ఉయ్యాలో దాసోహమనెనమ్మ ఉయ్యాలో

కూరాడు సందున కూర్చుండవమ్మ - నీరాడు సందున నిల్చుండవమ్మ
ఆడబిడ్డలతోటి ఆడుకోవమ్మ - కోడండ్ల తోటికూడుండవమ్మా
ఎప్పటికి మాయింట్ల కూర్చుండవమ్మ - ఎప్పటికి పూజిస్తు నిన్ను గౌరమ్మ

శుక్రవారములక్ష్మి మా యింటికొస్తె - కుంకుమ భరిణతో నేనెదురుకొందు
శనివారం లక్ష్మి మా యింటికొస్తె - శనిగపువ్వుల రవికతో నేనెదురుకుందు
ఆదివారం లక్ష్మి మా యింటికొస్తె - అల్లీపూల దండతో నేనెదురుకుందు
సోమవారంలక్ష్మి మా యింటికొస్తె - సొమ్ములుపెట్టుకొని నేనెదురుకుందు
బుధవారం లక్ష్మి మా యింటికొస్తె - బుక్కాగులాలతో నేనెదురుకుందు
గురువారం లక్ష్మి మా యింటికొస్తె - గులాబీలతో నేనెదురుకుందు
శుక్రవారం లక్ష్మి మా యింటికొస్తె - మాతల్లి దండ్రితో నేనెదురుకుందు
శనివారం లక్ష్మి మా యింటికొస్తె - మా అత్తమామలతో నేనెదురుకుందు

ఆదివారం లక్ష్మి మా యింటికొస్తె - మా అన్నవదినెలతో నేనెదురుకుందు
సోమవారం లక్ష్మి మా యింటికొస్తె - మా అక్క బావలతో నేనెదురుకుందు
మంగళ వారం లక్ష్మి మాయింటికొస్తె - తమ్ముడు మరదలుతో నేనెదురుకుందు
బుధవారం లక్ష్మి మా యింటికొస్తె - బిడ్డలళ్ళులతో నేనెదురుకుందు
గురువారం లక్ష్మి మా యింటికొస్తె - మా చెల్లెమరిదితో నేనెదురుకుందు

శుక్రవారమునాడు ఉయ్యాలో లేచెనే గౌరమ్మ ఉయ్యాలో
చన్నీటి జలకాలు ఉయ్యాలో అడెనే గౌరమ్మ ఉయ్యాలో
ముత్యమంత పసుపు ఉయ్యాలో ముఖమంత పూసింది ఉయ్యాలో
పగడమంత పసుపు ఉయ్యాలో పాదమంత పూసింది ఉయ్యాలో
చింతాకుపట్టుచీర ఉయ్యాలో చింగులు మెరియంగ ఉయ్యాలో
మైదాకు పట్టుచీర ఉయ్యాలో మడిమల్లు మెరియంగ ఉయ్యాలో
పచ్చపట్టుచీర ఉయ్యాలో పక్కలు మెరియంగ ఉయ్యాలో
ఎర్రపట్టుచీర ఉయ్యాలో ఎముకలు మెరియంగ ఉయ్యాలో
కురసబొమ్మల నడుమ ఉయ్యాలో కుంకుమబొట్టు ఉయ్యాలో
భారీ బొమ్మల నడుమ ఉయ్యాలో బంగారు బొట్టు ఉయ్యాలో
గోరంట పువ్వుల ఉయ్యాలో కొడుకు నెత్తుకోని ఉయ్యాలో
బీరాయిపువ్వుల ఉయ్యాలో బిడ్డ నెత్తుకోని ఉయ్యాలో
రావెరావె గౌరమ్మ ఉయ్యాలో మా యింటి దనుక ఉయ్యాలో

ఒక్కేసి పువ్వేసి చందమామ రాశిపడబోసి చందమామ
రాశికలుపుదాం రావె చందమామ రత్నాలగౌరు చందమామ
నీరాశి కలుపుల్లు మేం కొలువమమ్మ తీగెతీగెల బిందె రాగితీగెల బిందె
నీనోము నీకిత్తునే గౌరమ్మ నానోమునాకీయవే గౌరమ్మ
అదిచూసిమాయన్న గౌరమ్మ ఏడుమేడలెక్కిరి గౌరమ్మ
ఏడుమేడలమీద పల్లెకోటలమీద పల్లెకోటలమీద పత్రీలు కోయంగ

దొంగలెవరో దోచిరీ గౌరమ్మ బంగారు గుండ్లపేరు గౌరమ్మ
దొంగతో దొరలందరూ గౌరమ్మ బండ్లతో బయలెల్దురూ గౌరమ్మ
రెండేసిపూలేసి రాశిపడబోసి గౌరమ్మ బండ్లతో బయలెల్దురూగౌరమ్మ
మూడేసిపూలేసి రాశిపడబోసి గౌరమ్మ బండ్లతో బయలెల్దురూ గౌరమ్మ
(నాలుగు ఐదు ఆరు ఏడేసి పూలేసి రాశిపడబోసి గౌరమ్మ బండ్లతో బయలెల్దురూ గౌరమ్మ)

బీరాయిపూవుల కాటుక తెచ్చిన ఏడికిపోయినవు గౌరమ్మ
నీతోడు నిమ్మల తోడు పందిట్లోనే పడుకున్నా
పోట్లపూవుల కాటుక తెచ్చిన ఏడికిపోయినవు గౌరమ్మ
నీతోడు నిమ్మలతోడు గౌరమ్మ పందిట్లోనే పడుకున్నా గౌరమ్మ
పోట్లాపూవుల కాటుక తెచ్చిన ఏడికిపోయినవు గౌరమ్మ
నీతోడు నిమ్మలతోడు గౌరమ్మ పందిట్లోనే పడుకున్నా గౌరమ్మ
రుద్రాక్షపూల కాటుక తెచ్చిన ఏడికిపోయినవు గౌరమ్మ
నీతోడు నిమ్మలతోడు గౌరమ్మ పందిట్లోనే పడుకున్నా గౌరమ్మ
గన్నేరుపూల కాటుక తెచ్చిన ఏడికిపోయినవు గౌరమ్మ
నీతోడు నిమ్మలతోడు పందిట్లోనే పడుకున్నా
బంతిపూవుల కాటుక తెచ్చిన ఏడికిపోయినవు గౌరమ్మ
నీతోడు నిమ్మలతోడు గౌరమ్మ పందిట్లోనే పడుకున్నా గౌరమ్మ

## సుభద్రసారె

అర్థరాత్రి ఝాము ఉయ్యాలో ఒకనిద్ర పోయినాక ఉయ్యాలో
ఆలికి మగనికి ఉయ్యాలో అలుక వేళాయె ఉయ్యాలో
అర్జునుడు సుభద్ర కుయ్యాలో అలుకవేళాయె ఉయ్యాలో
తవ్వతో తవ్వెడు ఉయ్యాలో ఇచ్చిరా మీవాళ్ళు ఉయ్యాలో
తాగచెంబుముంత ఉయ్యాలో ఇచ్చిరా మీవాళ్ళు ఉయ్యాలో
మానతో మానెడు ఉయ్యాలో మక్కలిచ్చినారె ఉయ్యాలో

మారు కట్టుచీరలుయ్యాలో
అడ్డతో అడ్డెడు ఉయ్యాలో
అరుణంపు ఆవులను ఉయ్యాలో
కుంచతో కుంచెడు ఉయ్యాలో
కుడువ కంచము గిన్నె ఉయ్యాలో
ఈరీతి అర్జునుడు ఉయ్యాలో
అప్పుడు సుభద్ర కుయ్యాలో
కలిగిన వారింట్లో ఉయ్యాలో
అప్పుడు అర్జునుడు ఉయ్యాలో
ఎడమకాల్దీసిండు ఉయ్యాలో
కట్టుకున్న పట్టుచీర ఉయ్యాలో
పెట్టుకున్న సొమ్ములు ఉయ్యాలో
కళ్ళకాటుక తీసి ఉయ్యాలో
అర్ధరాత్రిఝామున ఉయ్యాలో
బయలెల్ల సుభద్ర ఉయ్యాలో
మీచెల్లెవచ్చెను ఉయ్యాలో
అర్ధరాత్రి వేళ ఉయ్యాలో
ఏనుగులుండంగ ఉయ్యాలో
గుర్రాలుండగ ఉయ్యాలో
మేనాలుండగ ఉయ్యాలో
కాలినడకనరాను ఉయ్యాలో
తవ్వతో తవ్వెడు ఉయ్యాలో
మానెతో మానుడు ఉయ్యాలో
మారుకట్టుచీరెలు ఉయ్యాలో
అడ్డతో అడ్డెడు ఉయ్యాలో
అరుణంపు ఆవుల ఉయ్యాలో
కుంచెతో కుంచెడు ఉయ్యాలో

ఇచ్చిరా మీవాళ్ళు ఉయ్యాలో
ఇచ్చిరా మీవాళ్ళు ఉయ్యాలో
ఇచ్చిరామీవాళ్ళు ఉయ్యాలో
ఇచ్చిరా మీవాళ్ళు ఉయ్యాలో
ఇచ్చిరా మీవాళ్ళు ఉయ్యాలో
దెప్పుతూఅంటె ఉయ్యాలో
కోపంబువచ్చె ఉయ్యాలో
పెండ్లాడుమనే ఉయ్యాలో
కోపమ్ము తోటి ఉయ్యాలో
పెక్కున్న తన్నిండు ఉయ్యాలో
కాశనే పూసింది వుయ్యాలో (కొంగుబిగించింది)
పెట్టెలో పెట్టింది ఉయ్యాలో
కన్నీట పెట్టింది ఉయ్యాలో
ఒకనిద్రపోయినాక ఉయ్యాలో
తల్లున్న జాడలకు ఉయ్యాలో
మేలుకొనుముకృష్ణ ఉయ్యాలో
ఎందువస్తివెచెల్లె ఉయ్యాలో
బండ్లూ ఉండంగ ఉయ్యాలో
రధాలుండంగ ఉయ్యాలో
పలకీలుండంగ ఉయ్యాలో
కారణమేమే చెల్లె ఉయ్యాలో
ఇవ్వలేదటమీరు ఉయ్యాలో
ఇవ్వలేదటమీరు ఉయ్యాలో
ఇవ్వలేదటమీరు ఉయ్యాలో
ఇవ్వలేదటమీరు ఉయ్యాలో
ఇవ్వలేదటమీరు ఉయ్యాలో
ఇవ్వలేదటమీరు ఉయ్యాలో

కుడువకంచముగిన్నె ఉయ్యాలో
ఈరీతిమీబావ ఉయ్యాలో
కలిగిన వారింట్లో ఉయ్యాలో
అప్పుడు మీబావ ఉయ్యాలో
తూర్పున ఉన్నాయి ఉయ్యాలో
పడమర ఉన్నాయి ఉయ్యాలో
ఉత్తరమున ఉన్నాయి ఉయ్యాలో
దక్షిణాన ఉన్నాయి ఉయ్యాలో
మూడుపుట్ల బియ్యము ఉయ్యాలో
పల్లకీలు నిచ్చె ఉయ్యాలో
గుఱ్ఱాలనిచ్చె ఉయ్యాలో
ఏనుగులనిచ్చె ఉయ్యాలో
పెద్దింటి వదినె ఉయ్యాలో
నుదుట కుంకుమ పెట్టి ఉయ్యాలో
నడపింటి వదినె ఉయ్యాలో
నుదుట కుంకుమపెట్టె ఉయ్యాలో
జాంబవతివదినె ఉయ్యాలో
నుదుట కుంకుమ పెట్టి ఉయ్యాలో
సత్యభామవదినె ఉయ్యాలో
ఈటేటురావమ్మ ఉయ్యాలో
మూలవాసంపీకి ఉయ్యాలో
మమ్మ మాపిల్లలను ఉయ్యాలో
ఎసట్లో బియ్యము ఉయ్యాలో
అన్నవింటివిరన్న ఉయ్యాలో
కొనితెచ్చిన దానితో ఉయ్యాలో
బానిసైన దానితో ఉయ్యాలో
పోయిరాసుభద్ర ఉయ్యాలో

ఇవ్వలేదటమీరు ఉయ్యాలో
దెప్పుతూఉంటె ఉయ్యాలో
మనువాడమంటి ఉయ్యాలో
కాలితో తన్నిండు ఉయ్యాలో
తెల్లావులమంద ఉయ్యాలో
పాడావుల మంద ఉయ్యాలో
సూడిఆవులమంద లుయ్యాలో
దండిఆవుల మందలు ఉయ్యాలో
సారెలు పోయించె ఉయ్యాలో
బండ్లనెక్కించె ఉయ్యాలో
రథాలనిచ్చె ఉయ్యాలో
ఒంటెలనిచ్చె ఉయ్యాలో
పోయివస్తానమ్మ ఉయ్యాలో
తాంబూలమిచ్చె ఉయ్యాలో
పోయివచ్చెదనమ్మ ఉయ్యాలో
తాంబూలమిచ్చె ఉయ్యాలో
పోయివచ్చెదనమ్మ ఉయ్యాలో
తాంబూలమిచ్చె ఉయ్యాలో
పోయి వచ్చెదనమ్మ ఉయ్యాలో
ఇల్లుతుదముట్టితివి ఉయ్యాలో
మొండెద్దుచిక్కె ఉయ్యాలో
అమ్ముకపోవమ్మ ఉయ్యాలో
పోసుకపొమ్మి ఉయ్యాలో
నీ ఆలిమాటలు ఉయ్యాలో
కోపమేటికి చెల్లె ఉయ్యాలో
పంతమేటికి చెల్లె ఉయ్యాలో
పోయిరాచెల్లెలా ఉయ్యాలో

పోయినీఅత్తింట్లో ఉయ్యాలో
కొడుకులూ బిడ్డలూ ఉయ్యాలో
నిండుముత్తైదువై ఉయ్యాలో
బుద్ధికలిగుండుము ఉయ్యాలో
కొమరప్పకలుగనీ ఉయ్యాలో
ఉండవేనాతల్లి ఉయ్యాలో

## కొమురవెల్లి మల్లన్న

శ్రీగురుదేవుడా ఉయ్యాలో
గణపతి నిన్నెపుడు ఉయ్యాలో
వాణి నిన్నెప్పుడు ఉయ్యాలో
వాక్కులివ్వుమురాణి ఉయ్యాలో
కొల్లాపురి యను ఉయ్యాలో
రాజు ఆదిరెడ్డి ఉయ్యాలో
ధర్మమూర్తులువారు
ఇరువురికి పుత్రులు ఉయ్యాలో
చిన్నవాని మహిమ ఉయ్యాలో
శంకరుడు వరమిచ్చె ఉయ్యాలో
షోడశకళలునూ ఉయ్యాలో
రుద్రాక్షమాలలు ఉయ్యాలో
తెల్లని భస్మంబు ఉయ్యాలో
మహిలోన వెలిసెను ఉయ్యాలో
సంకటంబులు బాపు ఉయ్యాలో
కోరమీసమువాడు ఉయ్యాలో
గరళ కంఠము కలదు ఉయ్యాలో
సర్పములు వేయును ఉయ్యాలో
తెల్లగుర్రమునెక్కు ఉయ్యాలో
ధీరుడుమల్లన్న ఉయ్యాలో
పులిచర్మమునుకట్టు ఉయ్యాలో
స్థిరముగా పూజింతు ఉయ్యాలో
ఘనముగా పూజింతు ఉయ్యాలో
వరుసతో పూజింతు ఉయ్యాలో
వాంఛతో కొలిచెదను ఉయ్యాలో
పట్టణము కలదండి ఉయ్యాలో
రాణినీలమాంబ ఉయ్యాలో
ఉయ్యాలో దైవభక్తులండి ఉయ్యాలో
ఏవురు(5) కలరండి ఉయ్యాలో
ఏమని వర్ణింతు ఉయ్యాలో
పేరు మల్లన్న అని ఉయ్యాలో
చోద్యముగ ఉన్నవి ఉయ్యాలో
రూఢిగమెడనిండ ఉయ్యాలో
పెయినిండ బూసె ఉయ్యాలో
శంకరుడు మల్లన్న ఉయ్యాలో
స్వామిదయగలిగితె ఉయ్యాలో
చూడచక్కనివాడు ఉయ్యాలో
ఘన యిష్టలింగము ఉయ్యాలో
సాంబశివుడాతడు ఉయ్యాలో
ఎల్లలోకములేలు ఉయ్యాలో
వీరుడు మల్లన్నఉయ్యాలో
పుణ్యమూర్తులువారు ఉయ్యాలో

శూలమును పట్టును ఉయ్యాలో
ఇతనికి భార్యలు ఉయ్యాలో
వరపుత్రికలు వారు ఉయ్యాలో
గంగమ్మగౌరమ్మ ఉయ్యాలో
బలిజమేడలదేవి ఉయ్యాలో
గొల్లకేతమ్మయను ఉయ్యాలో
ఇరువురు భార్యలతో ఉయ్యాలో
వరపుత్రుడని ఒప్పు ఉయ్యాలో
ధర్మరాజ్యముయేలె ఉయ్యాలో
సుఖముతో ఒకనాడు ఉయ్యాలో
రాజ్యభోగము తేలి ఉయ్యాలో
మనముమువురము ఉయ్యాలో
పుణ్యభూములయందు ఉయ్యాలో
భక్తులను బ్రోవవలె ఉయ్యాలో
దివ్యదృష్టితోనె ఉయ్యాలో
వరంగల్ జిల్లాలో ఉయ్యాలో
తాలూక జనగామ ఉయ్యాలో
శ్రీ కొముర వెల్లిలో ఉయ్యాలో
గట్టునొక్కటి చూచి ఉయ్యాలో
గుండ్లలో నెరసెను ఉయ్యాలో
రమణీయమైనట్టి ఉయ్యాలో
సున్నము జాజును ఉయ్యాలో
పంచామృతముతోటి ఉయ్యాలో
దిష్టిబోనము పోసి ఉయ్యాలో
ఏడాదికొకసారి ఉయ్యాలో
సిట్టేడు వారాలు ఉయ్యాలో
జయజయధ్వనులతో ఉయ్యాలో

ధీరుడు మల్లన్న ఉయ్యాలో
ఇరువురుకలరండి ఉయ్యాలో
వరుసతో వినరమ్మ ఉయ్యాలో
అవతారములెత్తి ఉయ్యాలో
పేరుతోవెలిసెను ఉయ్యాలో
ఘనముగాంచె మహిలో ఉయ్యాలో
ఇంద్రవైభవమ్మగ ఉయ్యాలో
మల్లన్న స్వామియు ఉయ్యాలో
దయాగుణుడు మల్లన్న ఉయ్యాలో
శుభముహూర్తము చూచి ఉయ్యాలో
రమణులతో ఒకనాడు ఉయ్యాలో
మారురూపము దాల్చి ఉయ్యాలో
దైవరూపముదాల్చి ఉయ్యాలో
ముక్తుల నివ్వవలె ఉయ్యాలో
భూమినంతటచూచి ఉయ్యాలో
వరుసతో వెలసినా ఉయ్యాలో
తాహతుచెర్యాల ఉయ్యాలో
స్థిరముగా వున్నట్టి ఉయ్యాలో
గుట్టకును వెలిసెను ఉయ్యాలో
నిండుభక్తులు చూడ ఉయ్యాలో
రంగులూ వేసియూ ఉయ్యాలో
శుభ్రముగ వేసియు ఉయ్యాలో
పరమేశునకుశుద్ధి ఉయ్యాలో
నిష్ఠనిలుపుదురయ్య ఉయ్యాలో
యాత్రనేసాగించు ఉయ్యాలో
నిష్ఠనిలుపుదురయ్య ఉయ్యాలో
జనులంత వచ్చియు ఉయ్యాలో

కలియుగమందున ఉయ్యాలో కల్యాణముజరుగును ఉయ్యాలో
బండ్లుబోనంబులు ఉయ్యాలో బహుగదీయుదురయ్యా ఉయ్యాలో
స్వామికి సాయము ఉయ్యాలో సింగన్న యున్నాడు ఉయ్యాలో
సింగన్న దయవల్ల ఉయ్యాలో దొంగబాటలులేవు ఉయ్యాలో
ఒగ్గుజగ్గులవాడు ఉయ్యాలో ఓరకత్తియుగలదు ఉయ్యాలో
వీరభద్రుడు ఎపుడు ఉయ్యాలో వినయములు నిచ్చునూ ఉయ్యాలో
అంబా భద్రకాళి ఉయ్యాలో ఆనందముతో ఏలు ఉయ్యాలో
అన్ని కలుగున్నవి ఉయ్యాలో ఆత్మలింగం గురుడు ఉయ్యాలో
కన్నవారిని బ్రోచు ఉయ్యాలో ఎన్నరాని స్వామి ఉయ్యాలో
మునులు ఎల్లప్పుడూ ఉయ్యాలో ముందరాయుందురు ఉయ్యాలో
ఆత్మలింగమెపుడు ఉయ్యాలో అరచేతిలోవుండు ఉయ్యాలో
అర్ధరాత్రి వింటె ఉయ్యాలో మద్దెల మోతలు ఉయ్యాలో
తాళములు తాంబురలు ఉయ్యాలో ఘనముగా వినబడను ఉయ్యాలో
ఢక్కితాళంబులూ ఉయ్యాలో దండిగ వినబడును ఉయ్యాలో
మునులు చేయుదురుయ్యా ఉయ్యాలో ముక్తి దొరుకునని ఉయ్యాలో
భక్తులు భజనలు ఉయ్యాలో ఎప్పుడు చేయుదురు ఉయ్యాలో
విన్నవారివల్ల ఉయ్యాలో కన్నబిడ్డలబ్రోవు ఉయ్యాలో
కోట్ల కొలది జనుల ఉయ్యాలో కోర్కెలు తీరినవి ఉయ్యాలో
మయిసాక్షి (ఊదు) ధూపంబు ఉయ్యాలో మహిలోన యిత్తురు ఉయ్యాలో
నమ్మిన వారిని ఉయ్యాలో నిమ్మలముగా యుంచు ఉయ్యాలో
వగ్గుజగ్గులతోటి ఉయ్యాలో వరుసతో దీపాలు ఉయ్యాలో
పంచముగ్గులతోటి ఉయ్యాలో పట్నాలు వేతురు ఉయ్యాలో
మక్కువతో నీకును ఉయ్యాలో మొక్కులనుచేయుదురు ఉయ్యాలో
గండదీపము పెడితె ఉయ్యాలో మొండిరోగము పోవు ఉయ్యాలో
గుండమున దానాలు ఉయ్యాలో గుడిలోన దీపాలు ఉయ్యాలో
మల్లన్నపాదాలు ఉయ్యాలో మహిలోన వెలిసెను ఉయ్యాలో
రాతిగీరెల రథము ఉయ్యాలో రమ్యముగ యుండును ఉయ్యాలో

కొడుకులు కలిగితే ఉయ్యాలో
కోడెలు కడుదుమని ఉయ్యాలో

పుట్టువెంట్రుకలిస్తె ఉయ్యాలో
పుణ్యముకలదని ఉయ్యాలో

మల్లన్న స్వామికి ఉయ్యాలో
మహిలోన యిత్తురు ఉయ్యాలో

నారికేళంబులు ఉయ్యాలో
నయమైన ముడుపులు ఉయ్యాలో

రుద్రాభిషేకంబు ఉయ్యాలో
రూఢిగచేయుదురు ఉయ్యాలో

బిల్వార్చన మెపుడు ఉయ్యాలో
ప్రీతితో చేయుదురు ఉయ్యాలో

కుంకుమార్చన చేస్తే ఉయ్యాలో
అంబఫలమిచ్చును ఉయ్యాలో

ఆరగింపులు ఎప్పుడు ఉయ్యాలో
అర్పించు చుందురు ఉయ్యాలో

బాగైనవారెల్ల ఉయ్యాలో
భోగములు చేయుదురు ఉయ్యాలో

శావలు తీయుదురు ఉయ్యాలో
స్వామిమల్లన్నకు ఉయ్యాలో

కొబ్బరికాయలు ఉయ్యాలో
కోర్కెతో శివునకు ఉయ్యాలో

బిడ్డలు లేకుంటే ఉయ్యాలో
ముడుపులు కడుదురు ఉయ్యాలో

ద్రవ్యముకలిగితే ఉయ్యాలో
దానము చేయుదురు ఉయ్యాలో

గుమ్మడికాయలు ఉయ్యాలో
గురుడు మల్లన్నకు ఉయ్యాలో

పాలుపాయసంబు ఉయ్యాలో
పప్పుపానకాలు ఉయ్యాలో

పెరుగునెయ్యినీకు ఉయ్యాలో
ప్రేమతో యిత్తురూ ఉయ్యాలో

కర్జూరదానిమ్మ ఉయ్యాలో
కదలిద్రాక్షపండ్లు ఉయ్యాలో

ఆరగింపులుచేయ ఉయ్యాలో
అయ్యలు ఉన్నారూ ఉయ్యాలో

కర్పూరదీపము ఉయ్యాలో
ఘనముగ వెలుగును ఉయ్యాలో

వీరభద్రుని చూడ ఉయ్యాలో
రూఢిగా యున్నారు ఉయ్యాలో

అన్నిబాధలు బాప ఉయ్యాలో
ఆంజనేయుడుగలడు ఉయ్యాలో

ఎల్లలోకములేల ఉయ్యాలో
ఎల్లమ్మ తల్లియు ఉయ్యాలో

సురమానుగుండు ఉయ్యాలో
చుక్కల పర్వతము ఉయ్యాలో

చక్కనికోనేరు ఉయ్యాలో
సాధులుగలరండి ఉయ్యాలో

మునులునూ కలరండి ఉయ్యాలో
ముందుపూజలు చేయ ఉయ్యాలో

నేలబొయ్యారమున ఉయ్యాలో
నయముగమునులండి ఉయ్యాలో

మల్లన్నదయవల్ల ఉయ్యాలో
మనకు కనబడు ఉయ్యాలో

గంగరేగుచెట్టు ఉయ్యాలో
కొమరొప్పుఉన్నాది ఉయ్యాలో
గుట్టచుట్టు చూడు ఉయ్యాలో
మల్లన్నస్వామికి ఉయ్యాలో
గంటలూ కడుదురు ఉయ్యాలో
వల్లుబండకాడ ఉయ్యాలో
స్వామిదయగలిగితే ఉయ్యాలో
గజ్జెలు అందెలు ఉయ్యాలో
శూలములు పట్టుదురు ఉయ్యాలో
చిన్మయాదేవుడు ఉయ్యాలో
పెద్దపీఠమువేసి ఉయ్యాలో
చిన్నలుపెద్దలూ ఉయ్యాలో
ఏకాదశిరోజు ఉయ్యాలో
అయ్యలంతాకూడి ఉయ్యాలో
ఒక్కపొద్దులతోటి ఉయ్యాలో
తీర్థప్రసాదాలు ఉయ్యాలో
జాగురుకతతోటి ఉయ్యాలో
ఒగ్గులారాధన ఉయ్యాలో
అన్నసత్రంపెట్టె ఉయ్యాలో
ఆరగింపులు జరిపి ఉయ్యాలో
మల్లన్న మహిమను ఉయ్యాలో
అవతార పురుషుడు ఉయ్యాలో
బండారు మల్లన్న ఉయ్యాలో
నిత్యపూజలుగొన్న ఉయ్యాలో
చందమామగుండు ఉయ్యాలో
నల్లనీలేంద్రాలు ఉయ్యాలో
తమ్మళ్ళు పొన్నాయి లుయ్యాలో

ఘనమైన దీపాలు ఉయ్యాలో
కోడెలస్తంభము ఉయ్యాలో
అష్టభైరవులయ్య ఉయ్యాలో
మరిమొక్కులిత్తురు ఉయ్యాలో
ఘనముగా పూజించి ఉయ్యాలో
ఒళ్ళుమైమరిచియూ ఉయ్యాలో
సంతానమును యిచ్చు ఉయ్యాలో
గారడివేషములు ఉయ్యాలో
ధీరులై వెలయుదురు ఉయ్యాలో
శివరాత్రిరోజు ఉయ్యాలో
పెయిమరచిపోయి ఉయ్యాలో
శివము తూలుదురు ఉయ్యాలో
రుద్రాభిషేకంబు ఉయ్యాలో
ఆనందముతో చేతురు ఉయ్యాలో
ఒప్పుగా ఉందురు ఉయ్యాలో
తీసుకొనిపోదురు ఉయ్యాలో
జాగరణ చేతురూ ఉయ్యాలో
ఒప్పుగా జరుగును ఉయ్యాలో
ఉన్నపాపంపోవు ఉయ్యాలో
అయ్యలకు పెడుదురు ఉయ్యాలో
ఏమని వర్ణింతు ఉయ్యాలో
ఆదిరెడ్డి కొడుకు ఉయ్యాలో
భగవంతుడవునీవు ఉయ్యాలో
నీలమ్మకొడుకువు ఉయ్యాలో
చక్కని కోనేరు ఉయ్యాలో
గొల్లలుపెడుదురు ఉయ్యాలో
తప్పక ఉండును ఉయ్యాలో

మేదినీలోపల ఉయ్యాలో
స్వామిసన్నిధి చేర ఉయ్యాలో
పంచరంగులతోటి ఉయ్యాలో
కైలాసద్వారమని ఉయ్యాలో
స్వామిదారి చూప ఉయ్యాలో
దారిచేసినవాడు ఉయ్యాలో
ఇహమందు సుఖమును ఉయ్యాలో
మల్లన్న యిచ్చునూ ఉయ్యాలో
స్వామిభక్తులుండ ఉయ్యాలో
మంచినీరు ఎపుడు ఉయ్యాలో
చేర్లునూ బావులూ ఉయ్యాలో
కరెంటుదీపాలు ఉయ్యాలో
మోటారుబండ్లను ఉయ్యాలో
నవాబు పాలనలో ఉయ్యాలో
గొప్పబిరుదులు గొన్న ఉయ్యాలో
సిగములూగుదురు ఉయ్యాలో
వీరగొలులు బట్టి ఉయ్యాలో
జట్టిలాగులు తొడిగి ఉయ్యాలో
గుంపు గుంపుగ జనులు ఉయ్యాలో
స్వామిని దర్శించి ఉయ్యాలో
కలియుగమందు ఉయ్యాలో
కోటిమాయలవాడు ఉయ్యాలో
దండిభక్తులజూచి ఉయ్యాలో
ప్రభుత్వపాలనతో ఉయ్యాలో
పనులు చూపించినా ఉయ్యాలో
స్వామిదయవల్లను ఉయ్యాలో
ఎండోమెంటువారు ఉయ్యాలో

మేల్కొలుపులు ఉయ్యాలో
చక్కనీ దారులూ ఉయ్యాలో
పరమేశ్వరునిపేర ఉయ్యాలో
కలియుగమున కలదు ఉయ్యాలో
చక్కనికమాను ఉయ్యాలో
ధీరుడు సత్తయ్య ఉయ్యాలో
పరమందు మోక్షము ఉయ్యాలో
మహిలోన వీరికి ఉయ్యాలో
సత్రాలుగలవయ్యా ఉయ్యాలో
మహిమతో వుండునూ ఉయ్యాలో
చెట్లుగుట్టలు కలవు ఉయ్యాలో
కాంతితోవెలుగును ఉయ్యాలో
మోదముతో వచ్చు ఉయ్యాలో
న్యాయముగ బొందిన ఉయ్యాలో
గొల్లచౌదరికలడు ఉయ్యాలో
చిన్నలూ పెద్దలూ ఉయ్యాలో
ధీరులై వెలయుదురు ఉయ్యాలో
జుట్లుముడి విప్పియు ఉయ్యాలో
కోట్లకొలది వచ్చి ఉయ్యాలో
సాగిబోదురయ్య ఉయ్యాలో
కైలాసమునవచ్చు ఉయ్యాలో
కొమురెల్లిమల్లన్న ఉయ్యాలో
నిండుమోదముచెందె ఉయ్యాలో
పనులు జరుగుచుండు ఉయ్యాలో
పంచకమేటి ఉయ్యాలో
సత్యముగశోధించి ఉయ్యాలో
ఎప్పుడు వేయుదురు ఉయ్యాలో

వారిని మల్లన్న ఉయ్యాలో
ఒగ్గువారెప్పుడూ ఉయ్యాలో
కుక్కల కొట్లాట ఉయ్యాలో
జింకలచాలయ్య ఉయ్యాలో
పరమేశునకు ఎపుడు ఉయ్యాలో
తలబండారెప్పుడు ఉయ్యాలో
వారిదీవెన వలన ఉయ్యాలో
వసుధపై ఎప్పుడు ఉయ్యాలో
ఒగ్గులాదీవెనా ఉయ్యాలో
మల్లన్న కతలన్ని ఉయ్యాలో
గొల్లలంతా గూడి ఉయ్యాలో
డిల్లమూడిల్లమని ఉయ్యాలో
మాయలమల్లన్న ఉయ్యాలో
నవరాత్రులుజరిపి ఉయ్యాలో
భాద్రపదమాసమున ఉయ్యాలో
ఆశ్వీజమాసాన ఉయ్యాలో
గుండములో తానాలు ఉయ్యాలో
మొండిరోగము పోవు ఉయ్యాలో
మల్లన్నపాదాలు ఉయ్యాలో
గంటలూ మోగాయి ఉయ్యాలో
నిండు నిష్టతోటి ఉయ్యాలో
ప్రదక్షిణాలు చేసి ఉయ్యాలో
భూత బాధలుబోవు ఉయ్యాలో
వాత రోగంబులూ ఉయ్యాలో
దగ్గు దమ్మునైన ఉయ్యాలో
చిక్కిపోయినవార్ని ఉయ్యాలో
పిచ్చిరోగము పోవు ఉయ్యాలో

వైభవముగా ఉయ్యాలో
వందలుగ నుందురూ ఉయ్యాలో
కుర్మలు పెడుదురు ఉయ్యాలో
జీవతేశున కెపుడు ఉయ్యాలో
ప్రార్ధన చేయును ఉయ్యాలో
తప్పక యిత్తురు ఉయ్యాలో
వైభవముగా జనులు ఉయ్యాలో
వర్ధిల్లు చుందురూ ఉయ్యాలో
వరదలైపారునూ ఉయ్యాలో
మహినచెప్పుదురు ఉయ్యాలో
గొల్లసుద్దులు బెట్టు ఉయ్యాలో
దిగ్విజయముగ ఉయ్యాలో
మహిమలు వినరయ్య ఉయ్యాలో
ఘనమైన అయ్యలూ ఉయ్యాలో
గణపతికి పూజలు
అంబపూజలు జరుగు ఉయ్యాలో
గురుతుగా చేసితే ఉయ్యాలో
దండిభాగ్యము కల్గు ఉయ్యాలో
మరిమండపంబులూ ఉయ్యాలో
ఘనముగా మోయంగ ఉయ్యాలో
దండిభక్తితోటి ఉయ్యాలో
గిరిచుట్టు చేసితే ఉయ్యాలో
పాతకంబులు రావు ఉయ్యాలో
వరుసతో బోవునూ ఉయ్యాలో
ధరణిలో యుండవూ ఉయ్యాలో
చక్కగాపోషించు ఉయ్యాలో
మచ్చికతో వినరయ్య ఉయ్యాలో

శూలరోగముపోవు ఉయ్యాలో
స్వామిదయగలిగితే ఉయ్యాలో
భోగభాగ్యములు కల్గు ఉయ్యాలో
మల్లన్న మహిమను ఉయ్యాలో
వ్రాసిన వారినీ ఉయ్యాలో
విన్నవారిని ఏలు ఉయ్యాలో
చదివినా వారికి ఉయ్యాలో
సకలసంపదలిచ్చు ఉయ్యాలో
హారతి యిత్తుమూ ఉయ్యాలో
మల్లన్న స్వామికిగాను ఉయ్యాలో
దండము మల్లన్న ఉయ్యాలో
శంకరుడు పార్వతికి ఉయ్యాలో
గరళుడూ గౌరికి ఉయ్యాలో
రవిచంద్రులున్నట్టి ఉయ్యాలో
స్వామిదీవెనలిచ్చె ఉయ్యాలో
బతుకమ్మపాటను ఉయ్యాలో
మాతల్లి గౌరమ్మ ఉయ్యాలో
మహిలోనఈపాట ఉయ్యాలో

సూటిగానమ్మితే ఉయ్యాలో
సకల రోగములు పోవు ఉయ్యాలో
పోవు పాపములన్ని ఉయ్యాలో
ఎన్నవశముకాదు ఉయ్యాలో
వరుసతో పోషించు ఉయ్యాలో
వినయంబులిచ్చునూ ఉయ్యాలో
సంతోషములనిచ్చు ఉయ్యాలో
సంతోషమును కలుగు ఉయ్యాలో
ఆనందమూర్తికి ఉయ్యాలో
మంగళహారతి ఉయ్యాలో
దయతోమమ్మేలు ఉయ్యాలో
చెప్పెను ఈ పాట ఉయ్యాలో
చెప్పెను ఈపాట ఉయ్యాలో
రాజ్యములో వెలయునని ఉయ్యాలో
సరగునా మనలకూ ఉయ్యాలో
భువిలోన పాడుము ఉయ్యాలో
మరిమొక్కుచుందుము ఉయ్యాలో
మల్లన్న స్వామికి ఉయ్యాలో

## సమ్మక్క - సారక్క

శ్రీదేవి భూదేవి ఉయ్యాలో
కరుణించి మమ్మేలు ఉయ్యాలో
సతివి సమక్కవే ఉయ్యాలో
మ్యాడారం సమక్క ఉయ్యాలో
బైకం పేట పురం ఉయ్యాలో
వారింట పుట్టింది ఉయ్యాలో

ధరణిలో సమ్మక్క ఉయ్యాలో
కంకవనమూలోన ఉయ్యాలో
మమ్ము కాపాడవే ఉయ్యాలో
ముదితరో సమ్మక్క ఉయ్యాలో
ధర చందపాపయ్య ఉయ్యాలో
వనితరో సమ్మక్క ఉయ్యాలో

తెలంగాణా ప్రాంతాన ఉయ్యాలో
మాఘపున్నమినాడు ఉయ్యాలో
పుట్టింది సమ్మక్క ఉయ్యాలో
చిన్నతనం నుండి ఉయ్యాలో
చచ్చిపోయిన వాణ్ణి ఉయ్యాలో
వీరాధి వీరుడే ఉయ్యాలో
కొడుకు జపన్న ఉయ్యాలో
అతివ ఆడబిడ్డ ఉయ్యాలో
సంకల్పవల్లిరో ఉయ్యాలో
అందరికి అందరూ ఉయ్యాలో
ధర్మరక్షణకయ్య ఉయ్యాలో
కరువులొచ్చినపుడు ఉయ్యాలో
కప్పమేకట్టమని ఉయ్యాలో
కాకతీయరాజా ఉయ్యాలో
మంత్రి కాకతీయరాజు ఉయ్యాలో
వారినీ అడ్డుకొని ఉయ్యాలో
సమ్మక్క బలగము ఉయ్యాలో
ఇది తెలిసిన సమ్మక్క ఉయ్యాలో
కాశె బూసిందిరో ఉయ్యాలో
సైన్యాన్ని వెంటనే ఉయ్యాలో
నెత్తురు మడుగులో ఉయ్యాలో
తనశక్తి మేరకు ఉయ్యాలో
మగని జేరినాది ఉయ్యాలో
దొంగదెబ్బగ ఒకడు ఉయ్యాలో
దద్దరిల్లె ఆడవి ఉయ్యాలో
రక్తమదుముకొని ఉయ్యాలో
యుద్ధభూమిని విడిచి ఉయ్యాలో

కోయప్రాంతమందు ఉయ్యాలో
పుబ్బానక్షత్రాన ఉయ్యాలో
పుడమెల్లమెరియంగ ఉయ్యాలో
చిత్రవిచిత్రాలు చూపె ఉయ్యాలో
చిటికెలో లేపింది ఉయ్యాలో
మగడుపైడిరాజు ఉయ్యాలో
జగజట్టివాడు ఉయ్యాలో
కోడూరు లక్ష్మమ్మ ఉయ్యాలో
బిడ్డరో సారమ్మ ఉయ్యాలో
వీరులూ శూరులూ ఉయ్యాలో
త్యాగాల సిరులయ్య ఉయ్యాలో
కాపాడనీ ప్రభువుకు ఉయ్యాలో
మ్యాడారమే మాదనిరి ఉయ్యాలో
ప్రతాపరుద్రుడే ఉయ్యాలో
యుద్ధానికే పంపె ఉయ్యాలో
హోరాహోరిపోరాడె ఉయ్యాలో
వీరమరణము పొందె ఉయ్యాలో
రుద్రకాళిగ మారె ఉయ్యాలో
యుద్ధాన దూకింది ఉయ్యాలో
చీల్చి చెండాడింది ఉయ్యాలో
మగని జూసినాది ఉయ్యాలో
మగని లేపుకొనగ ఉయ్యాలో
మైకమే కమ్మింది ఉయ్యాలో
వెన్ను బల్లెము గుచ్చె ఉయ్యాలో
పులులు ఘీంకరించె ఉయ్యాలో
మగని ఎత్తుకోని ఉయ్యాలో
కొండచరియలు దాటె ఉయ్యాలో

బాటలేని చోట ఉయ్యాలో
తల్లికోసమయ్యె ఉయ్యాలో
చిలుకల గట్టుకాడ ఉయ్యాలో
పుట్టకాడ దొరికే ఉయ్యాలో
మ్యాడారంలోని ఉయ్యాలో
ఏడువిడిచిఏడు ఉయ్యాలో
తల్లిపేరు చెప్పి ఉయ్యాలో
ఆభరిణెను తెచ్చి ఉయ్యాలో
దేశమంతా వచ్చి ఉయ్యాలో
తల్లిని వేడుకొని ఉయ్యాలో
నిత్యకల్యాణము ఉయ్యాలో
జగతిలో జనులెల్ల ఉయ్యాలో
దయ్యాలమడుగులో ఉయ్యాల
అక్కడినుంచియే ఉయ్యాలో
తోవలో దేవుళ్ళ ఉయ్యాలో
జంపన్న వాగులో ఉయ్యాలో
నిలువెత్తు బెల్లము ఉయ్యాలో
బండారిపెట్టెన ఉయ్యాలో
కోరినకోరికలు ఉయ్యాలో
బుధగురువారాలు ఉయ్యాలో
శుక్రవారంనాడు ఉయ్యాలో
తరలివత్తురు జనం ఉయ్యాలో

తల్లి మాయమయ్యె ఉయ్యాలో
కోయరాజు వెతికె ఉయ్యాలో
నెమలినార చెట్టు ఉయ్యాలో
కుంకుమ భరిణిరో ఉయ్యాలో
కోయరాజులంత ఉయ్యాలో
మాఘపున్నమినాడు ఉయ్యాలో
జాతర జరిపేరు ఉయ్యాలో
పూజచేసిరి ఉయ్యాలో
చేతులెత్తి మొక్కి ఉయ్యాలో
దీవెనలు అందుకొని ఉయ్యాలో
పచ్చతోరణము ఉయ్యాలో
జాతరజరిపేరు ఉయ్యాల
స్నానాలు చేయాలే ఉయ్యాల
యాత్రమొదలయ్యేను ఉయ్యాల
దీవెనలు పొందాలె ఉయ్యాలో
చేయాలె స్నానాలు ఉయ్యాలో
పసుపు కుంకుమ బెట్టి ఉయ్యాలో
బంగారమెల్ల ఉయ్యాలో
కొంగుబంగారం ఉయ్యాలో
తల్లిబిడ్డల గొల్చి ఉయ్యాలో
తల్లిసెలవు పొంది ఉయ్యాలో
తీర్థాలు జరుపుకొని ఉయ్యాలో

## ముంగిస కథ

ముప్పయేళ్ళు దాటి ఉయ్యాలో
మూలల్ల ముంగిసను ఉయ్యాలో
ముంగిసను తెచ్చినంక ఉయ్యాలో
మూడవ నెలాయె ఉయ్యాలో

మునిగొడ్డురాలమ్మ ఉయ్యాలో
తెచ్చిపెంచినాది ఉయ్యాలో
ముట్నెలా తప్పింది ఉయ్యాలో
ఏడవనెలాయె ఉయ్యాలో

పదోనెల పడగానె ఉయ్యాలో
పాపడుపుట్టెను ఉయ్యాలో
పాపనికి తలకంటి ఉయ్యాలో
పడుకుండ బెట్టి ఉయ్యాలో
ముంగిసను పిల్చి ఉయ్యాలో
ఈతీరుగ చెప్పె ఉయ్యాలో
ఇల్లు సుమి భద్రమ్ము ఉయ్యాలో
పిల్లడున్నాడు ఉయ్యాలో
దొడ్డిలో దొరనాగు ఉయ్యాలో
పిల్లలున్నాయిరా ఉయ్యాలో
పెరట్లో పెదనాగు ఉయ్యాలో
పిల్లలున్నాయిరా ఉయ్యాలో
ఈ తీరు చెప్పి ఉయ్యాలో
వడ్లుదంచబాయె ఉయ్యాలో
తాదంచ పోయినంక ఉయ్యాలో
పామును వచ్చెను ఉయ్యాలో
దూలల పొంటచ్చు ఉయ్యాలో
దూరెను నాగన్న ఉయ్యాలో
పామురాకడలను ఉయ్యాలో
ముంగిస చూసెను ఉయ్యాలో
మూడుముక్కలు చేసి ఉయ్యాలో
ముంగిటతావేసె ఉయ్యాలో
పదివక్కలు చేసి ఉయ్యాలో
పందిట వేసెను ఉయ్యాలో
తల్లి వచ్చేవరకు ఉయ్యాలో
ఎదురుంగబోయెను ఉయ్యాలో
ముంగీసమూతికంత ఉయ్యాలో
నెత్తురూ ఉన్నాదని ఉయ్యాలో
కొడుకును చంపెనని ఉయ్యాలో
కోపముతో ఊగెను ఉయ్యాలో
తనచేతి రోకల్తో ఉయ్యాలో
పెట్టుపెట్టెనపుడు ఉయ్యాలో
విలవిల ముంగిస ఉయ్యాలో
ప్రాణాలు విడిచెను ఉయ్యాలో
అక్కణ్ణుంచి ఆతల్లి ఉయ్యాలో
ఇంటిలోపలి కొచ్చె ఉయ్యాలో
ముంగిట ఉన్నాయి ఉయ్యాలో
మూడు పాము వక్కలు ఉయ్యాలో
పందిట ఉన్నాయి ఉయ్యాలో
పది పాము వక్కలు ఉయ్యాలో
తొట్లెలో బాలుడు ఉయ్యాలో
ఆడుకొనుచున్నాడు ఉయ్యాలో
ముంగిసను చంపిన ఉయ్యాలో
పాపము పాయ ఉయ్యాలో
ఏడుగుళ్ళు కట్టి ఉయ్యాలో
ఏడుస్తు గడిపెను ఉయ్యాలో

## ఆవుపులి (సత్యనిష్ఠ)

కాశిలో కలదమ్మ ఉయ్యాలో
కలవారియిల్లు ఉయ్యాలో
కలవారియింటిలో ఉయ్యాలో
పదివేల ఆవులు ఉయ్యాలో
ఆవులు ఆకలైతే ఉయ్యాలో
అడవికి పోయె ఉయ్యాలో

ఆకు చెట్లు దాటి ఉయ్యాలో
పోకచెట్లుదాటి ఉయ్యాలో
కూసుండి కోసేటి ఉయ్యాలో
వంగికోసేటి ఉయ్యాలో
పోయెనే గంగావు ఉయ్యాలో
పులి గంగిగోవును ఉయ్యాలో
మింగుతునె గంగావు ఉయ్యాలో
మింగుతే మింగుతివి ఉయ్యాలో
గడువియ్యి ఒకపూట ఉయ్యాలో
నాకొడుకు తోడయ్య ఉయ్యాలో
అమ్మమీదతోడు ఉయ్యాలో
వాయుదేవునితోడు ఉయ్యాలో
మళ్ళి వస్తానయ్య ఉయ్యాలో
పోయిరా గంగావు ఉయ్యాలో
ముందువచ్చావుల్లార ఉయ్యాలో
నాబిడ్డను చూడరె ఉయ్యాలో
ఓ చిన్నలేగమ్మ ఉయ్యాలో
మీయమ్మ పులితోను ఉయ్యాలో
బాసచేసిన పాలు ఉయ్యాలో
నడుమవచ్చె అవుల్లారా ఉయ్యాలో
మాయమ్మచూతురే ఉయ్యాలో
మీఅమ్మపులితోను ఉయ్యాలో
బాసలాడిన పాలుఉయ్యాలో
ఇన్నిబాసలు చేసి ఉయ్యాలో
దొడ్డిచుట్టుతిరిగి ఉయ్యాలో
కొడుకురా బసవన్న ఉయ్యాలో
బాసలాడిన పాలు ఉయ్యాలో

తోటల్లు దాటి ఉయ్యాలో
పొన్నల్లు దాటి ఉయ్యాలో
కూరమళ్ళు దాటి ఉయ్యాలో
వరిమళ్ళు దాటి ఉయ్యాలో
పులివున్న దాపు ఉయ్యాలో
తానురిమిచూసె ఉయ్యాలో
మింగుతనె నిన్ను ఉయ్యాలో
పులిరాజుకాని ఉయ్యాలో
గడువియ్యవయ్య ఉయ్యాలో
మళ్ళి వస్తాను ఉయ్యాలో
అగ్గితోడయ్య ఉయ్యాలో
వర్షమ్ము తోడు ఉయ్యాలో
నామాటనమ్ము ఉయ్యాలో
పోయిరావమ్మా ఉయ్యాలో
ముని ఆవుల్లారా ఉయ్యాలో
ఓయమ్మలారా ఉయ్యాలో
ఓచిట్టి దూడ ఉయ్యాలో
బాసచేసింది ఉయ్యాలో
తాగకుర కొడుక ఉయ్యాలో
నల్లావులారా ఉయ్యాలో
మాయమ్మలారా ఉయ్యాలో
బాసచేసిందమ్మ ఉయ్యాలో
తాగకుర కొడుక ఉయ్యాలో
వచ్చెను గంగావు ఉయ్యాలో
దొడ్లోనే దూకె ఉయ్యాలో
పాలఇస్తారార ఉయ్యాలో
త్రాగనే ఓయమ్మ ఉయ్యాలో

కట్టచుట్టు గడ్డి ఉయ్యాలో
కట్టమైసమ్మ ఉయ్యాలో
పుట్టచుట్టు గడ్డి ఉయ్యాలో
పుట్టలో ఉన్నాది ఉయ్యాలో
బుద్ధికలిగివుండు ఉయ్యాలో
పోయిపోయి పొలిమేరు
ఆడినమాట తప్పక ఉయ్యాలో
అడిగిన వేళను ఉయ్యాలో
ఆవు నీతిని చూసి ఉయ్యాలో
మేయకుర కొడుక ఉయ్యాలో
పట్టేను కొడుక ఉయ్యాలో
మేయకుర కొడుక ఉయ్యాలో
బుస్సునాగన్న ఉయ్యాలో
పోయివస్త కొడుక ఉయ్యాలో
వైపుతాచూసె ఉయ్యాలో
అడవి తాజొచ్చె ఉయ్యాలో
తప్పక వచ్చె ఉయ్యాలో
ఆపులి మెచ్చి పంపె ఉయ్యాలో

## పండిత జవహర్‌లాల్ నెహ్రూ ( బతుకమ్మ పాట)

శ్రీసదా కులుకుచు ఉయ్యాలో
శృంగారములకెల్ల ఉయ్యాలో
కాశ్మీర్ దేశంబు ఉయ్యాలో
పూర్వమానగరాన ఉయ్యాలో
రాజకౌలు యనెడు ఉయ్యాలో
ఇతడు సంస్కృతమున ఉయ్యాలో
పారశీకమున ఉయ్యాలో
కాశ్మీరముననపుడు ఉయ్యాలో
రాజకౌలు అంత ఉయ్యాలో
చేరుకొనపాదుషా ఉయ్యాలో
ఆస్థానపండితునిగ ఉయ్యాలో
ఇంగ్లీషువారి కడ ఉయ్యాలో
పేరుగడించెను ఉయ్యాలో
గంగాధర నెహ్రూ ఉయ్యాలో
కలిగిరిరువురుసుతులు ఉయ్యాలో
చెలువారు నగరంబు ఉయ్యాలో
చెప్పకోదగినది ఉయ్యాలో
కనులకింపైనది ఉయ్యాలో
పాలుపారియుండెను ఉయ్యాలో
బ్రహ్మణోత్తముడొకడు ఉయ్యాలో
ఎనలేని పండితుడు ఉయ్యాలో
ప్రఖ్యాత పండితుడు ఉయ్యాలో
కల్లోలములు రేగ ఉయ్యాలో
రమ్యముగా ఢిల్లీ ఉయ్యాలో
కోరుకొనె నీతని ఉయ్యాలో
ఆమరించినాడమ్మ ఉయ్యాలో
ప్లీడరుగానుండి ఉయ్యాలో
ఘనుడీతని పుత్రడుయ్యాలో
గంగాధరునికిని ఉయ్యాలో
అందురెండవసుతుడు ఉయ్యాలో

అతిఘనుడైన ఉయ్యాలో
నీతివిశారదుడు ఉయ్యాలో
స్వరూపరాణి ఉయ్యాలో
జనియించెనోయమ్మ ఉయ్యాలో
అంతమోతిలాలు ఉయ్యాలో
పేరుకెక్కిన యట్టి ఉయ్యాలో
అంతులేని యట్టి ఉయ్యాలో
పుత్రోత్సాహంబు ఉయ్యాలో
అద్భుతంబుగజేసె ఉయ్యాలో
పెక్కు దానములిట్లు ఉయ్యాలో
మహాదానందమున ఉయ్యాలో
జవహరుపండితుడు ఉయ్యాలో
అల్లారుబిడ్డడై ఉయ్యాలో
ఆంగ్ల పద్ధతులతో ఉయ్యాలో
ఇంటియందునె చదువు ఉయ్యాలో
తండ్రియొక్క శక్తి ఉయ్యాలో
శాంతంబు మరియును ఉయ్యాలో
జవహరులాలుకే ఉయ్యాలో
ఈ విధంబుగా ఉయ్యాలో
గుర్రపుస్వారియు ఉయ్యాలో
ఈదులాడుట యందు ఉయ్యాలో
పసితనంబునుండి ఉయ్యాలో
బహుప్రీతికలిగియు ఉయ్యాలో
శ్రద్ధతోడుతనిట్లు ఉయ్యాలో
దేశభాగ్యానికై ఉయ్యాలో
తనపుత్రుగుణములూ ఉయ్యాలో
గమనించి హర్షించి ఉయ్యాలో

మోతిలాల్ నెహ్రూ ఉయ్యాలో
ఈతని అర్ధాంగి ఉయ్యాలో
అలహాబాదులోన అవనీశులు పొగడ ఉయ్యాలో
జవహరులాలమ్మ ఉయ్యాలో
అతిసంతసముతోడ ఉయ్యాలో
ప్లీడరగుటావల్ల ఉయ్యాలో
ఆస్తిపరుడగుటను ఉయ్యాలో
మోదంబుతోడ ఉయ్యాలో
అన్నదానములు ఉయ్యాలో
వేడ్కజేయగనట్లు ఉయ్యాలో
మహారాజుసుతువోలె ఉయ్యాలో
చాలగారాబాన ఉయ్యాలో
సల్లాపమున పెరిగె ఉయ్యాలో
అతడు వృద్ధొందెను ఉయ్యాలో
ఎంతేనినేర్చెను ఉయ్యాలో
ధైర్యసాహసములు ఉయ్యాలో
స్వాతంత్ర్య జీవితముయ్యాలో
చక్కగా నచ్చెను ఉయ్యాలో
వృద్ధినిగాంచుచు ఉయ్యాలో
గురు తరంబుగ నేర్చె ఉయ్యాలో
ఎంతోఘనుడయ్యెను ఉయ్యాలో
వార్తాపత్రికలన్ని ఉయ్యాలో
బాగచదివెడివారు ఉయ్యాలో
సర్వసంగతులెరిగి ఉయ్యాలో
దివ్యకలలుగాంచె ఉయ్యాలో
తండ్రిమోతిలాల్ ఉయ్యాలో
కడుగొప్పవానిగా ఉయ్యాలో

చేయనూహించియు ఉయ్యాలో
స్వయముగా గొంపోయి ఉయ్యాలో
కోరికతో చేరి ఉయ్యాలో
అలరారినాడమ్మ ఉయ్యాలో
తండ్రి ఆజ్ఞను పొంది ఉయ్యాలో
భావంబులో నెంచి ఉయ్యాలో
ఇన్నరుటెంపులలోన ఉయ్యాలో
వేడ్కెపాసయ్యియు ఉయ్యాలో
పడగికీర్తిని కనెను ఉయ్యాలో
తగున్యాయవాదిగా ఉయ్యాలో
ప్రఖ్యాతునిగనెను ఉయ్యాలో
తండ్రితోనదడిట్లు ఉయ్యాలో
న్యాయవాదిగనతడు ఉయ్యాలో
ఈ విధంబుగాను ఉయ్యాలో
కాంగ్రెస్సులో మిగుల ఉయ్యాలో
బంకీపూర్‌లోను ఉయ్యాలో
కాంగ్రెస్సు సభకడ ఉయ్యాలో
పెక్కువిషయంబులూ ఉయ్యాలో
తీర్మానాల నెల్ల ఉయ్యాలో
అట్టిసమయంలో ఉయ్యాలో
దక్షిణాఫ్రికానుండి ఉయ్యాలో
వచ్చిబాపూజియు ఉయ్యాలో
ధనసహాయముకొరకు ఉయ్యాలో
అంతజవహరులాలు ఉయ్యాలో
ఏభైవేల్రూపాయిలుయ్యాలో
దక్షిణాఫ్రికా ప్రజలకు ఉయ్యాలో
బాపూజీకిచ్చియు ఉయ్యాలో

సీమదేశానికి ఉయ్యాలో
చదివింపసాగెను ఉయ్యాలో
ఎంత బిరుదము నొందు ఉయ్యాలో
తదుపరి ఆతండు ఉయ్యాలో
బారిష్టరగుటకు ఉయ్యాలో
ఇంగ్లండు పురిలోన ఉయ్యాలో
విద్యార్థియైతాను ఉయ్యాలో
బారిష్టరూ పదవి ఉయ్యాలో
అట్లుప్యాసయ్యియు ఉయ్యాలో
ప్రాక్టీసును బెట్టి ఉయ్యాలో
త్రండితో నతడిట్లు ఉయ్యాలో
తగయెన్మిదేడులు
అమిత కీర్తిగడించె ఉయ్యాలో
ధీ విశాలుండగుచు ఉయ్యాలో
కాంక్షతో పనిచేస్తు ఉయ్యాలో
వైభవంబులో జరుగు ఉయ్యాలో
ఘనులెల్ల పొగడగా ఉయ్యాలో
వేడ్కతోచెప్పియూ ఉయ్యాలో
తేజరిల్లగజేసె ఉయ్యాలో
అమరబాపుజీయు ఉయ్యాలో
దయచేసినాడమ్మ ఉయ్యాలో
భారతీయులకును ఉయ్యాలో
తానువచ్చాననెను ఉయ్యాలో
అధికసంతసమున ఉయ్యాలో
ఎట్లోసమకూర్చియుయ్యాలో
తగసాయతన్ చేయ ఉయ్యాలో
బాగుగానంపెను ఉయ్యాలో

ఇట్లు మెలుగుచూ ఉయ్యాలో
భూస్వామి యగునొక్క ఉయ్యాలో
ఢిల్లీనగరవాసి ఉయ్యాలో
సౌశీల్యవతియు ఉయ్యాలో
కమలావతిదేవితో ఉయ్యాలో
భర్తకనుగుణ్యమగు ఉయ్యాలో
దేశ సేవలోనామె ఉయ్యాలో
పతికితగినటువంటి ఉయ్యాలో
ఈ దంపతులకును ఉయ్యాలో
జనియించెనోయమ్మ ఉయ్యాలో
క్రమముగ జవహరు ఉయ్యాలో
కాంగ్రేసు సంస్థకే ఉయ్యాలో
న్యాయవాదివృత్తి ఉయ్యాలో
'ఇండిపెండంటును' ఉయ్యాలో
నాల్గు వత్సరాలు ఉయ్యాలో
అందుజవహరులాలు ఉయ్యాలో
వ్యాసముల్ వ్రాయుచు ఉయ్యాలో
ఖండించు చుండగా ఉయ్యాలో
నెహ్రూలనిరువురా ఉయ్యాలో
నాటినుండియు గూడ ఉయ్యాలో
నెహ్రూకుటుంబము ఉయ్యాలో
సత్యాగ్రహమనియెడి ఉయ్యాలో
దూకిసేవను జేసె ఉయ్యాలో
అంతభారతమున ఉయ్యాలో
పిచ్చితలంపుతో ఉయ్యాలో
ప్రభుత్వమప్పుడు ఉయ్యాలో
యువరాజుగాజూచి ఉయ్యాలో

ఇరువదేడులు యేట ఉయ్యాలో
భూరిబ్రహ్మణపుత్రి ఉయ్యాలో
సల్లలిత సంపూత ఉయ్యాలో
సౌందర్యవతియైన ఉయ్యాలో
కల్యాణమయ్యెను ఉయ్యాలో
వర్తించుచును ఆమె ఉయ్యాలో
వాసియెంతయొగాంచి ఉయ్యాలో
సతియనగ కీర్తొందె ఉయ్యాలో
ఇందిరయనుబాల ఉయ్యాలో
క్రమముగ జవహరు ఉయ్యాలో
కన్నతండ్రితోడ ఉయ్యాలో
కడుసేవచేయుచు ఉయ్యాలో
నాటినుండియు మాని ఉయ్యాలో
ఇంగ్లీషుపత్రికను ఉయ్యాలో
నయముగా నడిపిరీ ఉయ్యాలో
ప్రీతకరంబుగ ఉయ్యాలో
ప్రభుత్వ పాలనను ఉయ్యాలో
కడుకోపమున నంత ఉయ్యాలో
నెట్టిరీచెరలోకి ఉయ్యాలో
పాటింపకుండగా ఉయ్యాలో
నెమ్మదిని ముదమాని ఉయ్యాలో
సమరాంగణంబున ఉయ్యాలో
చీకొకింతయు లేక ఉయ్యాలో
అతిఅల్లరులు జరుగ ఉయ్యాలో
ప్రిన్సాపు వేల్సుకు ఉయ్యాలో
పంపించినారమ్మ ఉయ్యాలో
యువకులౌమనవారు ఉయ్యాలో

హీనంబుగా జూచి ఉయ్యాలో
నల్లజండెలెత్తి ఉయ్యాలో
వెలవెలబోవంగ ఉయ్యాలో
వచ్చినదారినే ఉయ్యాలో
తదుపరి జవహారు ఉయ్యాలో
విడుదలైవచ్చియు ఉయ్యాలో
దహనకార్యమందు ఉయ్యాలో
మరల ప్రభుత్వంబు ఉయ్యాలో
పండితుని మరియును ఉయ్యాలో
పిదప సోదరి యైన ఉయ్యాలో
బంధించి చెరలోన ఉయ్యాలో
జైలులో రెండేడ్లు ఉయ్యాలో
చెరనిండివచ్చియూ ఉయ్యాలో
ప్రఖ్యాతితో చేరి ఉయ్యాలో
కార్పరేషనునందు ఉయ్యాలో
విజయంబుగాంచియు ఉయ్యాలో
చిత్తరంజనుదాసు ఉయ్యాలో
అహ్మదాబాదులో ఉయ్యాలో
బాబురాజేంద్రుడు ఉయ్యాలో
బొంబాయి నగరానికి ఉయ్యాలో
అంతజవహరులాలు ఉయ్యాలో
అధ్యక్షులైనిలచి ఉయ్యాలో
మితవాదనాయకుల ఉయ్యాలో
జవహారులాలంత ఉయ్యాలో
నగరానికెంతయు ఉయ్యాలో
లక్షముప్పైవేలు ఉయ్యాలో
మున్సిపలులోనిట్ల ఉయ్యాలో

హేళనజేసిరి ఉయ్యాలో
తెల్లవాని మొగము ఉయ్యాలో
సలుపుటయు యువరాజు ఉయ్యాలో
పరుగిడినాడమ్మ ఉయ్యాలో
పదిలముగ చెరనుండి ఉయ్యాలో
విదేశవస్త్రముల్ ఉయ్యాలో
దండిగా పనిచేయు ఉయ్యాలో
మరింతకోపముతో ఉయ్యాలో
భార్యకమలనుగూడ ఉయ్యాలో
విజయలక్ష్మినిగూడ ఉయ్యాలో
బడివైచినారమ్మ ఉయ్యాలో
జవహరుండియునిట్లు ఉయ్యాలో
తిరిగిరంగమునందు ఉయ్యాలో
పలుతావులందున ఉయ్యాలో
గడిగియెన్నికలదు ఉయ్యాలో
వేడ్కతోనప్పుడు ఉయ్యాలో
చెలువార కలుకత్తకు ఉయ్యాలో
ఆవల్లభాయియు ఉయ్యాలో
పాట్ననగరానికి ఉయ్యాలో
పూజ్యవిఠల్‌బాయి ఉయ్యాలో
అలహాబాదునకు ఉయ్యాలో
అతిస్థిరంబుగనున్న ఉయ్యాలో
మేలుగా ఓడించె ఉయ్యాలో
సరసంబుగ మెలిగి ఉయ్యాలో
నాజూకు తెచ్చె ఉయ్యాలో
లాభంబు చేకూర్చె ఉయ్యాలో
ముచ్చటగరెండేడ్లు ఉయ్యాలో

పదవిస్వీకరించి ఉయ్యాలో
అట్టితరుణమునందు ఉయ్యాలో
కమలావతిదేవికి ఉయ్యాలో
యూరప్పునకుపోయి ఉయ్యాలో
వేడ్కతోనా తండు ఉయ్యాలో
బాధిత ప్రజలకూ ఉయ్యాలో
బాగుగాజేసియు ఉయ్యాలో
ఇట్లతడు ఘనుడౌచు ఉయ్యాలో
లక్ష్మియౌ భార్యతో ఉయ్యాలో
తదుపరి యాతండు ఉయ్యాలో
జాతీయ కార్యాలకు ఉయ్యాలో
ఉత్తేజకరమున ఉయ్యాలో
పనిచేయజవహారు నుయ్యాలో
ఆరోగ్యముచెడి ఉయ్యాలో
చనిపోయినాడమ్మ ఉయ్యాలో
పురములన్నియుపాక ఉయ్యాలో
హేయంబు జూపుచు ఉయ్యాలో
పట్టిబంధించెను ఉయ్యాలో
అతిసుకుమారియౌ ఉయ్యాలో
కఠినవ్యాధికిజిక్కె ఉయ్యాలో
ప్రభుత్వమప్పుడు ఉయ్యాలో
పత్నివద్దకుబంపె ఉయ్యాలో
మాటాడెజవహారు ఉయ్యాలో
కనుగొనియె జవహారు ఉయ్యాలో
ఆమహాయిల్లాలు ఉయ్యాలో
పరమపదముచేరె ఉయ్యాలో
వంతనెంతయు గుండె ఉయ్యాలో

వదలివేసె పిదప కుయ్యాలో
అర్ధాంగియైనట్టి ఉయ్యాలో
కడుజబ్బుచేయంగ ఉయ్యాలో
ఒనరించె వైద్యంబు ఉయ్యాలో
బెల్జియమ్మునకుపోయి ఉయ్యాలో
పలుసేవలొనరించి ఉయ్యాలో
ప్రఖ్యాతిగాంచెను ఉయ్యాలో
ఇంపుగా మరలియు ఉయ్యాలో
లాహోరుచేరెను ఉయ్యాలో
మదరాసు జేరెను ఉయ్యాలో
చైతన్యమున్‌బోసె ఉయ్యాలో
ఉప్పుచేయుటలోను ఉయ్యాలో
పట్టిచెరలోనుంచె ఉయ్యాలో
జబ్బుచేయగనతడు ఉయ్యాలో
మరిల సత్యాగ్రహము ఉయ్యాలో
నాయకుల నందర ఉయ్యాలో
ప్రభుత్వమప్పుడు ఉయ్యాలో
అట్టి తరుణమునందు ఉయ్యాలో
కమలాపతినెహ్రూ ఉయ్యాలో
ప్రజలు ఒత్తిడితేగ ఉయ్యాలో
పండితుని విడిపుచ్చిఉయ్యాలో
మనసారభార్యతో ఉయ్యాలో
కనులార భార్యను ఉయ్యాలో
అంతమాత్రమె జరిగె ఉయ్యాలో
భర్తను విడనాడి ఉయ్యాలో
భార్యయిటుచనిపోగ ఉయ్యాలో
ఇట్టులా పండితుడు ఉయ్యాలో

ఎన్నెన్నో కష్టముల్ ఉయ్యాలో
శిష్యుడై చివరకు ఉయ్యాలో
సంతోషమునదేల ఉయ్యాలో
బాధింపనొకవంక ఉయ్యాలో
కదులాడునొక దిక్కు ఉయ్యాలో
ఘనమయ్యెనొక ప్రక్క ఉయ్యాలో
అల్లరులొకప్రక్క ఉయ్యాలో
బహుజాకరూకతతో ఉయ్యాలో
చక్కగా రాజ్యాన ఉయ్యాలో
క్రాంతితో మంత్రియై ఉయ్యాలో
మహనీయ గుణశాలి ఉయ్యాలో
జనులెల్లపొగడంగ ఉయ్యాలో
వరలుగాకను యంచు ఉయ్యాలో
చెందుచూగాంధీజీ ఉయ్యాలో
స్వాతంత్రమున్ బొంది ఉయ్యాలో
బాపూజిమరణంబు ఉయ్యాలో
కాశ్మీర్ యుద్ధంబు ఉయ్యాలో
జునగడ్ సమస్య ఉయ్యాలో
హైదరాబాదులో ఉయ్యాలో
బాధింపనన్నియు ఉయ్యాలో
సాధింపనున్నాయి ఉయ్యాలో
శాంతిని నెలకొల్పి ఉయ్యాలో
మనలబ్రోచెను ఉయ్యాలో
జవహరుపండితుడు ఉయ్యాలో
ధరనిల్చునందాక ఉయ్యాలో
పరమేశు బార్ధించి ఉయ్యాలో
విరమించుచుంటిని ఉయ్యాలో

---

శ్రీకరంబైనట్టి ఉయ్యాలో
పుట్టినాడే రైతు ఉయ్యాలో
పట్టినాడే వ్రతము ఉయ్యాలో
ఆపదలు వచ్చి నను ఉయ్యాలో
చేసేటికష్టాలు ఉయ్యాలో
తప్పులెన్నున్నను ఉయ్యాలో
ప్రొద్దు ప్రొద్దున లేచి ఉయ్యాలో
తనకర్రునాగలిని ఉయ్యాలో
ఎద్దులను తోలుకొని ఉయ్యాలో
అబ్బబ్బ ఆ కృషిని ఉయ్యాలో
కారుచెమటలు పోయ ఉయ్యాలో
భారతదేశాన ఉయ్యాలో
భూమినుద్ధరించ ఉయ్యాలో
ప్రజలకాపాడుటకు ఉయ్యాలో
అందరికి వశమౌన ఉయ్యాలో
చెప్పెదను వినరండి ఉయ్యాలో
ఒప్పులుగ ఎంచండి ఉయ్యాలో
పొరపాటు పడకుండ ఉయ్యాలో
తల ఎత్తకుండ ఉయ్యాలో
ఎగసమునకుపోవు ఉయ్యాలో
అందరికి చెప్పు ఉయ్యాలో
కదలించునాగలిని ఉయ్యాలో

పెకిలించి భూమిని ఉయ్యాలో రాళ్ళు రప్పలు లేక ఉయ్యాలో
ఆకటివేళకు ఉయ్యాలో ఆతని యిల్లాలు ఉయ్యాలో
అంబలి గంజిని ఉయ్యాలో అందించె నాతనికి ఉయ్యాలో
చాలిచాలకతాగి ఉయ్యాలో చకచకలేచుచు ఉయ్యాలో
కడుపులో పేగులు ఉయ్యాలో కారుమంటలు మండు ఉయ్యాలో
ఎండవేడిమిచేత ఉయ్యాలో వెన్నుమండుతుండే ఉయ్యాలో
దున్నెనే ఆరైతు ఉయ్యాలో ప్రొద్దుగూకె దాక ఉయ్యాలో
కాలుచేతులు కడిగి ఉయ్యాలో చుట్టుముట్టించెను ఉయ్యాలో
ఎంతచేసినకాని ఉయ్యాలో ఎనకటప్పెతీరు ఉయ్యాలో

పసుపులోపుట్టె గౌరమ్మ పసుపులోపెరిగే గౌరమ్మ
పసుపువసంతమాడంగ పొన్నంగిరిగి తాళ్ళు
పోలికలన్నీ వనాలు వనచిలుకలన్నీ గుప్పున ఎగిరే
వనమెంతో గౌరి ఉయ్యాలో నీవాడెంతో గౌరి ఉయ్యాలో
(కుంకుమ - గులాలు - ఇసుక లో పుట్టె)

## నిద్రపుచ్చేది - రోజు

నిద్రపోబతుకమ్మ నిదురపోవమ్మ నిద్రకు నూరేళ్ళు నీకు వేయేళ్ళు
నినుగన్నతల్లికి నిండానూరేళ్ళు అటువెనుక తల్లికి ఐదోతనము

పోతేపోతివిగాని గౌరమ్మ మళ్ళీ ఎప్పుడొస్తవు గౌరమ్మ
ఏడాదికొకసారి ఉయ్యాలో వస్తను పోతను ఉయ్యాలో